
ఈనాడు విజయనగరం

సోమవారం 21 ఆగస్టు 2017 | 16 పేజీలు


భూమంతర్!

గరివిడి, బృందం(న్యూస్‌టుడే)


జిల్లాలో నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు, తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. పంటల సాగును జీవనాధారంగా చేసుకుని బతుకుతున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు, టైటిల్ డీడ్, 1బి పత్రాలు ప్రధానమైనవి. యజమానికి సంబంధించిన భూమి భౌతిక పరిస్థితులు, హక్కులను ఇవి తెలియజేస్తాయి. బ్యాంకుల్లో పంట రుణం పొందాలన్నా, ప్రభుత్వం నుంచి పంట, విత్తన రాయితీలు దక్కించుకోవాలన్నా, ప్రకృతి వైపరీత్యాలు మూలంగా నష్టపోయిన పంటలకు పరిహారం దక్కాలన్నా పట్టాదారు పాసుపుస్తకాలే ఆధారం. ఇలాంటి కీలక పత్రాల్లో నకిలీల మకిలీలు చోటుచేసుకుంటున్నాయి. వ్యవసాయం చేయకున్నా, సాగు భూమి లేకపోయినా నకిలీ పాసుపుస్తకాలు, తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సృష్టించి (మిగతా 15వ పేజీలో)




ఈ చిత్రం చూశారా.. చీపురుపల్లి మండలం బీపీ వరకట్టు రెవెన్యూ పరిధిలో పట్టా నెంబరు 1268తో కలిశెట్టి అప్పలనారాయణ అనే మహిళ పేరిట ఉన్న పట్టాదారు పాసు పుస్తకం ఇది. దీని ఆధారంగా 1.7 హెక్టార్లలో బొప్పాయి పంటను సాగు చేసినట్టు చూపి ఉద్యాన శాఖ నుంచి హెక్టారుకు రూ.22వేలు చొప్పున రాయితీని పొందారు. అయితే ఈపుస్తకాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించగా నకిలీదని తేలింది. రాయితీ మొత్తం మాత్రం ఎంచక్కా అక్రమార్కుల జేబుల్లోకి వెళ్లిపోయింది.



చీపురుపల్లి మండలం బైరెడ్డిపేట గ్రామానికి చెందిన కలిశెట్టి పాపారావు అనే వ్యక్తి బీపీ వరకట్టు రెవెన్యూ పరిధిలో పట్టా నెంబరు 289 పేరిట 1.60 హెక్టార్లకు భూయాజమాన్య హక్కులు పొందినట్టుగా చూపిన పాసుపుస్తకం ఇది. దీన్నే ఉద్యాన శాఖ అధికారులు పరిగణలోకి తీసుకుని బొప్పాయి పంట రాయితీని చెల్లించారు. ఈ భూములపై అభ్యంతరాలు రావడంతో రెవెన్యూ అధికారుల పరిశీలనకు సదరు వ్యక్తి పేరిట ఉన్న పాసు పుస్తకాన్ని పంపగా నకిలీదని నిర్ధారించారు.



ఈ వి'చిత్రం'లో కనిపిస్తున్న రెండు పట్టాదారు పాసుపుస్తకాలను చూశారా..? ఒకే పట్టా నెంబరు 84తో గడి సూర్యనారాయణ పేరిట రెండు పాసుపుస్తకాలున్నాయి. కాని భూయజమాని ఫొటోలు చూడండి వేర్వేరుగా ఉన్నాయి. కోనూరు రెవెన్యూ గ్రామంలో ఒకే ఖాతా నెంబరులో ఒకే భూమికి ఇద్దరు యజమానులను సృష్టించారు. వీటితో బ్యాంకులో వ్యవసాయ రుణం పొందడానికి ప్రయత్నించగా బ్యాంకు అధికారులకు అనుమానం వచ్చి గరివిడి మండల రెవెన్యూ అధికారుల పరిశీలనకు పంపడంతో నకిలీ గుట్టురట్టయింది. ఇందులో మొదటిది(రెవెన్యూ డివిజనల్ అధికారి ముద్రలో బి ఉన్నది) అసలు పాసుపుస్తకమని అందులో ఉన్న వ్యక్తే భూమికి యజమానని, పక్కన వేరొక ఫొటోతో సృష్టించింది నకిలీ పాసుపుస్తకమని తేల్చారు.



వెలుగుచూసిన నకి'లీల'లెన్నో..

● మెరకముడిదాం మండలం గొల్లలవలస పంచాయతీ పరిధి సిరిదేవపురం గ్రామంలో సర్వేనెంబరు 69లో 1.99 ఎకరాల ప్రభుత్వ భూములున్నాయి. వీటిని కొందరు రైతులు అనధికారికంగా సాగుచేసుకుంటున్నా రెవెన్యూ అధికారులు ఎవరికీ డి.పట్టాలివ్వలేదు. ఈ భూములపై తమకు యాజమాన్య హక్కులు కల్పించినట్టు ఎన్.సింహాచలం అనే వ్యక్తి పట్టాదారు పాసుపుస్తకాలను చూపి ఆభూముల స్వాధీనానికి ప్రయత్నించారు. దీనిపై గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో సదరు వ్యక్తి చూపిన పాసుపుస్తకాలను పరిశీలించిన రెవెన్యూ అధికారులు అవి నకిలీవని నిర్ధారించారు. మెరకముడిదాంకు చెందిన కొందరు నకిలీ పాసుపుస్తకాలతో బొబ్బిలిలోని ఒక బ్యాంకులో భారీగా రుణాలు కొల్లగొట్టిన ఘటన గతంలో కలకలం రేపింది. దీనిపై కేసు నమోదు చేసి పలువురిని అరెస్టు చేశారు.

● కొత్తవలస మండలం వీరభద్రపురం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబరు 402లో 8 ఎకరాల ప్రభుత్వ డి.పట్టా భూమిని ఒక వ్యక్తి అనధికారికంగా కొనుగోలు చేసి పట్టాదారు పాసుపుస్తకం పొందారు. టైటిల్ డీడ్‌పై ఆర్డీవో సంతకం ఫోర్జరీ చేసినట్టు గుర్తించిన తహసీల్దారు ఆనందరావు ఆభూమిని ప్రభుత్వపరంగా స్వాధీనం చేసుకున్నారు.

● సీతానగరం మండలం గాదెలవలస పరిధిలో 1బి ఖాతానెంబర్లు 75, 76, 178లో రెవెన్యూ దస్త్రాల ప్రకారం సింహాద్రి సత్యనారాయణ, సింహాద్రి సూర్యనారాయణ, భోగి సాంబమూర్తి పేరున ఉన్నాయి. అయితే ఇవే ఖాతాల పేరిట బి.హేమలత, బి.పార్వతమ్మ, బి.శంకర్రావు పేరిట ఆన్‌లైన్‌లో తప్పుడు 1బి పత్రాలు సృష్టించి పలు బ్యాంకుల్లో రుణాలు పొందిన వ్యవహారం వెలుగులోకి రావడంతో ఇందుకు బాధ్యులుగా హెచ్‌డీటీ, ఎంఆర్ఐ, వీఆర్వోలను సస్పెండ్ చేశారు. తప్పుడు 1బి పత్రాలతో తీసుకున్న రూ.12 లక్షల రుణాలను రికవరీ చేయించారు.



ఆదివారం ఆడమంది.. పాడమంది



16 లో

సాలూరు పురపాలక సంఘంలో ఆనంద ఆదివారం సందడి సందడిగా సాగింది. రహదారే మైదానంగా మారిపోయింది. విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. చిన్నారులు నృత్యాలతో అలరించారు.

భయం వీడండి..సాయం చూడండి



పోలీసులంటే కాఠిన్యం... పోలీసులంటే ఓ భయం... చిన్నపిల్లలైతే వారిని చూస్తే అల్లంత దూరం పరుగెడతారు... ఆ దూరాన్ని తగ్గించాలని, చిన్నారుల్లో అటువంటి భావాలను చెరిపేయాలనే లక్ష్యంతో పోలీసు శాఖ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది... బడులను దత్తత తీసుకుని పిల్లల్లో ఉన్న అభద్రతా భావాన్ని తొలగించి వారికి అండగా నిలబడాలని నిర్ణయించింది... బడిలో సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటోంది... సాలూరు మండలం బొడ్డవలస సాంఘిక సంక్షేమ వసతిగృహానికి సున్నాలు వేయిస్తున్న సీఐ సంజీవరావును చిత్రంలో చూడొచ్చు.....**వివరాలు మధ్యపేజీల్లో**



పశుసంపదలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలపాలని కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు ఆకాంక్షించారు. 'ఏడాదికో దూడ' పథక ప్రారంభ సందర్భంగా ఆదివారం విజయనగరం మండలం రాకోడులో మంత్రి సుజయ్ కృష్ణ రంగారావుతో కలిసి పశువులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యమిది.

13 లో

ఆ ఐదుగురే



ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీలేక మూలనపడ్డ వ్యాయామశాల పరికరాలు

● 22 ప్రభుత్వ జూ.కళాశాలల్లో పీడీలున్నది ఐదు చోట్లే
● ఆడేవారున్నా... ఆడించేవారే లేరు
● ఏళ్లతరబడి భర్తీకాని పోస్టులు

క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తాం.. ప్రతి పాఠశాలలో సదుపాయాలు కల్పించి క్రీడాకారులను తయారు చేస్తామంటూ ప్రభుత్వం ఒకవైపు చెబుతుండగా వాస్తవం మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అయితే పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. పీడీ(వ్యాయామ సంచాలకులు) పోస్టుల కొరత తీవ్రంగా ఉంది. జిల్లాలో 22 ప్రభుత్వ జూనియర్ కళాశాలలుండగా అయిదింటిలో మాత్రమే ఈ పోస్టులున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆటలకు ఉన్న ప్రాధాన్యం ఏమిటో స్పష్టంగా వెల్లడవుతుంది.

శృంగవరపుకోట, న్యూస్‌టుడే

జిల్లాలో శృంగవరపుకోట, కొత్తవలస, వేపాడ, గంట్యాడ, గజపతినగరం, సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం, చినమేరంగి, కొమరాడ, సీతానగరం, డెంకాడ, నెల్లిమర్ల, గుర్ల, పూసపాటిరేగ, బాడంగి, బలిజిపేట, గుమ్మలక్ష్మీపురం, కురపాం, మక్కువ, పాచిపెంట, విజయనగరంలో జూనియర్ కళాశాలలున్నాయి. ఇందులో కొత్తవలస, నెల్లిమర్ల, పూసపాటిరేగ, కొమరాడ, చినమేరంగిలో మాత్రమే పీడీలున్నారు.

ఖాళీగా మైదానాలు: జూనియర్ కళాశాలల్లో పీడీలు లేక మైదానాలన్నీ ఖాళీగా కనిపిస్తున్నాయి. పీడీలు విద్యార్థులను క్రమశిక్షణతో ఉంచడం, ఉదయం పూట ప్రార్థన చేయించడం, శారీరక వ్యాయామాలు చేయించడం, యోగా, గేమ్స్, స్పోర్ట్సు నేర్పించడం, ఆడించడం చేయించాలి. కొన్నిచోట్ల జిమ్(వ్యాయామ శాల)లున్నాయి. ఇవికూడా వాడే నాథులు లేక వృథాగా మారాయి. ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.2 లక్షల విలువైన వ్యాయామ శాల పరికరాలు ఉన్నాయి. వీటిని మూలన పెట్టారు.

కేటాయింపు లేదు: జూనియర్ కళాశాలల్లో క్రీడలకు ఒక్కపైసా కూడా ప్రభుత్వం కేటాయించడం లేదు. గత (మిగతా 15వ పేజీలో)

కావాలి కదలిక.. ఏమిటీ మీ ప్రణాళిక

● పురపాలక సంఘాల్లో కీలక అంశాలపై కమిషనర్ల కార్యాచరణ ఎలా
● 'న్యూస్‌టుడే' ప్రశ్నలకు సమాధానాలు ఇలా..

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం, బొబ్బిలి, సాలూరు, బెలగాం

పురపాలక సంఘాలకు స్వచ్ఛసర్వేక్షణ పెద్ద పరీక్ష. వచ్చే ఏడాది జనవరి 4 నుంచి సర్వేలో దేశవ్యాప్తంగా పురపాలక సంఘాలు పోటీ పడాల్సి ఉంది. గతంలో జరిగిన సర్వేక్షణలో విజయనగరం పురపాలక సంఘం ఎంపిక కాగా 130వ స్థానంలో నిలిచింది. ఈ సారి జిల్లాలో నాలుగు పురపాలికలు కూడా ఎంపికయ్యాయి. స్వచ్ఛ సర్వేలో 12 అంశాలను పరగణనలోకి తీసుకోనున్నారు. ఈ పోటీలో నిలబడాలంటే పురపాలకసంఘాలు స్వచ్ఛబాట పట్టాలి. ముఖ్యంగా పారిశుద్ధ్యం, చెత్తశుద్ధి, స్వచ్ఛత, ఇంటింటా చెత్తసేకరణ వంటివి పక్కాగా జరగాలి. అన్ని విభాగాల భాగస్వామ్యం ఉండాలి. ప్రస్తుతం వీటి విషయంలో పురపాలకలు కొంత వెనుకబడి ఉన్నాయి. ఇప్పుడు ముందుకు అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో పురపాలక కమిషనర్ల ఆలోచనలు ఏమిటీ? ఏం చేయబోతున్నారు? వారి వద్ద ఉన్న ప్రణాళికలు ఏమిటి? వంటి విషయాలతో పాటు ఆదాయ వనరుల వృద్ధి, నిత్య ఇబ్బందుల పరిష్కారం వంటి అంశాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక ముఖాముఖి నిర్వహించింది. స్వచ్ఛత, ఇతర అంశాలపై వారి కార్యాచరణ గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించింది.

ముఖాముఖి ప్రశ్నలు

1. పురపాలక సంఘంలో స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమం విజయవంతానికి మీ ప్రణాళిక ఏమిటి?
2. పట్టణంలో ఓడీఎఫ్ లక్ష్యం చేరుకోకపోవడానికి కారణం ఏమిటి? ఏ విధంగా మెరుగుపరుస్తారు?
3. ఎక్కువగా ఆరోపణలు వస్తున్న పట్టణ ప్రణాళికా విభాగంలో అక్రమాలను ఎలా నియంత్రిస్తారు?
4. అదనపు ఆదాయ వనరుల సమీకరణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?
5. రోజురోజుకీ జటిలంగా మారుతూ పట్టణజీవిని ఇబ్బందిపెడుతున్న ట్రాఫిక్ నియంత్రణకు మీ వ్యూహం ఏమిటి?

విజయనగరం — మెరుగైన ర్యాంకు వచ్చేలా..

● కె.కనకమహాలక్ష్మి



1 పురపాలక సంఘంలో అన్ని వార్డుల నుంచి చెత్త సకాలంలో తరలించేలా ప్రణాళిక చేశాం. చెత్త రవాణా వాహనాలను జీపీఎస్ విధానం ద్వార పర్యవేక్షిస్తాం. పట్టణంలో 54 సామాజిక మరుగుదొడ్లలో పాడైన వాటిని బాగు చేయిస్తాం. అర్హులైనవారు దరఖాస్తు చేసకుంటే వ్యక్తిగత మరుగుదొడ్డి మంజూరు చేస్తాం. అలోహ సంచుల వినియోగం నివారిస్తాం. అభివృద్ధి చెందిన ప్రాంతాలు, వాణిజ్య సముదాయాల వద్ద ప్రభుత్వ ఆదేశాల మేరకు యూజర్ చార్జీలను అమలు చేస్తాం. స్వచ్ఛసర్వేక్షణలో మెరుగైన మంచి ర్యాంకు వచ్చేలా కృషిచేస్తాం.

2 ప్రస్తుతం ఓడీఎఫ్‌గా విజయనగరం పట్టణాన్ని ప్రకటించినప్పటికి కొన్ని చోట్ల సమస్యలు ఉన్నాయి. వాటిని అధిగమిస్తాం. శతశాతం మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు బహిరంగ మల, మూత్ర విసర్జన లేని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దుతాం.

3 ఇప్పుడు ఆన్‌లైన్‌లో భవన నిర్మాణ అనుమతులు ఇస్తున్నారు. అన్ని సక్రమంగా ఉంటే ఒక రోజు వ్యవధిలోనే ప్లాన్ మంజూరు చేస్తారు. ఆ తర్వాత పరిశీలనలో ఉల్లంఘనకు పాల్పడినట్లు తేలితే అపరాధ రుసుం వసూలు చేయడం, అక్రమ కట్టడాలు తొలగించడం చేస్తాం. .

4 ఖాళీగా ఉన్న దుకాణాల లీజుకు వేలం పాటలు నిర్వహిస్తున్నాం. ఆస్తిపన్ను డిమాండ్ రూ. 62.61 కోట్లకు రూ. 6.30 కోట్లు వసూలైంది ఏడు విలీన పంచాయతీల్లో అసెస్‌మెంట్లకు ఆస్తిపన్ను వేస్తాం. పట్టణంలో పన్ను పరిధిలోనికి రానివి గుర్తించి విధించి ఆదాయం పెంచుకుంటాం.

5 ఇటీవల కలెక్టరు అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. అన్ని శాఖలతో కలిసి రహదారుల్లో ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. కాలువల అక్రమ కట్టడాలు తొలగిస్తాం. రహదారుల విస్తరణ పనులు పూర్తయితే ట్రాఫిక్ చిక్కులు చాలావరకు తొలగుతాయి.

సాలూరు — కార్యాచరణతో ముందుకు

● ఎం.ఎం.నాయుడు



1 గత స్వచ్ఛ సర్వేక్షణలో విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లా కేంద్రాలు గుర్తింపు పొందాయి. ఆయానగరాల్లో అమలు చేసిన విధానాలు తెలుసుకొని, వాటి ఆధారంగా సాలూరులో ముందుకు సాగుతాం. కార్యచరణ ప్రణాళికాను సిద్ధం చేసుకుని సెప్టెంబరు నుంచి అమల్లో పెడతాం.

2 ఓడీఎఫ్ పురపాలికగా తీర్చిదిదేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం. పట్టణంలో 1100 వ్యక్తిగత, 24 సామూహిక మరుగుదొడ్లు ఉన్నాయి. వీటిని సక్రమంగా వినియోగించుకునేలా చేస్తాం. ఎక్కడ బహిరంగ మలవిసర్జనకు పాల్పడకుండా చర్యలు తీసుకుంటారు.

3 ప్రస్తుతం భవన నిర్మాణ ప్లాన్‌లకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు స్వీకరణ, మంజూరు ప్రక్రియ అమలవుతోంది. పూర్తిగా ఉన్నతాధికారుల పర్యావేక్షణ ఉంది. అనుమతించిన ప్లాన్ అతిక్రమించకుండా, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా పట్టణ ప్రణాళికా విభాగం పారదర్శకంగా పనిచేసేలా చూస్తాం.

4 అదనపు ఆదాయం సమీకరించేందుకు కార్యచరణతోనే ముందుకు వెళ్తున్నాం. ఇప్పటివరకు పన్నులు లేని నిర్మాణాలను గుర్తించి విధించడం, పన్నులో తేడాలను సరిచేయడం చేస్తున్నాం. పురపాలకసంఘ మార్కెట్‌పై కోర్టువివాదం తేలిపోడంతో దుకాణాల నుంచి ఆదాయం రాబడతాం.

5 ఇదివరకు సర్వేకాని పట్టణంగా ఉంది. ఆక్రమణలు లేకుండానే రహదారులు ఇరుకుగా ఉన్నాయి. మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారులు విస్తరణ జరపాలి. బైపాస్ మంజూరయింది. ఇది వస్తే ట్రాఫిక్ సమస్య తీరుతుంది. బైపాస్‌కు అనుసంధాన రహదారులు నిర్మించాల్సి ఉంటుంది.

పార్వతీపురం — స్వచ్ఛ పట్టణమే లక్ష్యం

● శ్రీనివాసరావు



1. ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేసి స్వచ్ఛ పార్వతీపురంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తాం

2 ప్రధానంగా పారిశుద్ధ్యం విషయంలో ప్రజాసహకారం అవసరం. పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ఊపందుకొనేలా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఓడీఎఫ్ పురపాలిక గురించి కేంద్ర బృందం రెండు పర్యాయాలు పర్యటించి సూచనలు చేసింది. వీటిని అమలు చేసి పరిశుభ్రమైన పట్టణంగా మార్చుతాం.

3 అక్రమ కట్టడాలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నాం. అప్పటికీ నిబంధనలు ఉల్లంఘిస్తే న్యాయ స్థానంలో కేసులు వేస్తున్నాం. అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా పట్టణ ప్రణాళిక విభాగాన్ని గాడిలో పెడతాం.

4 ఐడీఎస్ఎంటీ దుకాణాల పైభాగాన వాణిజ్య సముదాయం నిర్మించడానికి నిధులు ఉన్నాయి. వీటిని సద్వినియోగం చేసుకుని ఆదాయవనరును కల్పించుకుంటాం. శివారు కాలనీల్లో ఆస్తిపన్ను వర్తింపు, వినోదపు పన్ను, ట్రేడ్‌లైసెన్స్ రుసుముల ద్వారా ఆదాయాన్ని పెంచుకొనేలా చర్యలు తీసుకుంటాం.

5 పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ చాలా అవసరం. ఇందుకు రెవెన్యూ, పోలీసు శాఖలతో సమన్వయంతో పనిచేసి పరిస్థితి మెరుగుపర్చుతాం. రోడ్లపై ఆక్రమణలను తొలగింపు, పార్కింగు స్థలాల కేటాయింపు వంటి చర్యలు చేపడతాం.

బొబ్బిలి — ఆదాయం మెరుగుకు చర్యలు

● హనుమంతు శంకరరావు



1 స్వచ్ఛసర్వేక్షణలో కచ్చితంగా ముందుంటాం. బొబ్బిలి మళ్లీ జాతీయస్థాయిలో ఖ్యాతిని సాధించుకుంటుంది. గత పదేళ్లుగా ఇక్కడ చెత్తశుద్ధి సంస్కరణలు అమలవుతున్నాయి. ప్రజల్లోనూ అవగాహన ఉంది. శివారుప్రాంతాల్లో ఇంకా పారిశుద్ధ్యం, మురుగుపారుదల మెరుగుపడాలి. అందుకు ప్రణాళికలు రూపొందించాం.

2 పురపాలిక పరిధిలో 3,189 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచాం. పలు చోట్ల సామాజిక మరుగుదొడ్లు నిర్మించాం. చెరువుగట్లపై, ఆరుబయట మలవిసర్జన జరగకుండా కాపలాదారులను ఏర్పాటు చేశాం. శివారుప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నాయి. దరఖాస్తు చేసుకున్నవారందరికీ మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నాం.

3 పట్టణ ప్రణాళికావిభాగంలో గతంలో కంటె మార్పులు తీసుకొచ్చాం. ఆన్‌లైన్‌లో ప్లాన్లు మంజూరుతో అవినీతి అంతగా ఉండదు. అక్రమకట్టడాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా జరుగుతుంది. అనధికార లేఅవుట్లపై కూడా చర్యలు తీసుకుంటున్నాం.

4 ఆదాయ వనరులు పెంచేందుకు అన్ని రకాల చర్యలుచేపట్టాం. గత రెండేళ్లలో 2,159 ఇళ్లకు కొత్తగా పన్ను విధించాం. అనధికార లేఅవుట్లు, అక్రమ కట్టడాలను గుర్తించి నోటీసులు ఇస్తున్నాం. ఖాళీస్థలాల పన్ను ఆదాయం సుంచేందుకు సర్వే ప్రారంభించాం.

పన్నుల వసూళ్లలో పురపాలిక మందంజలోనే ఏటా నిలుస్తుంది

5 మార్కెట్ కూడలిలో ట్రాఫిక్ సమస్య ఉంది. రోడ్డుపై ఆక్రమణలు ఉన్నాయి. పోలీసుల సహకారంతో వీటిని తొలగించేందుకు కృషి చేస్తాం. బొబ్బిలి-బలిజిపేట రహదారి విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గాంధీబొమ్మ రోడ్డును విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. చినబజారు కూడలి, మరికొన్ని రహదారులు విస్తరిస్తే ట్రాఫిక్ సమస్య తీరుతుంది.



హామీలు నెరవేర్చలేదు

విజయనగరం గంటస్తంభం న్యూస్‌టుడే: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం విజయగనరంలో పార్టీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భాజపా, రాష్ట్రంలో ఉన్న తెదేపా ప్రజలను మోసగించాయని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కటి నేరవేర్చలేదని విమర్శించారు. దేశంలో రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి ఉన్న కనీసం పట్టించుకోవడం లేదని వాపోయారు. మహిళలు చట్టసభలో సమానత్వ సాధనకు రిజర్వేషన్లు అమలు చేస్తామని నేటికి మూడేళ్లయినా పట్టించుకోలేదన్నారు. పార్టీ ఆదేశాల మేరకు 30వ తేదీ వరకు జరిగే నిరసనలు కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రెడ్డి శంకరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తమ్మినేని సూర్యనారాయణ

పీటీసీలో ఉచిత వై-ఫై

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: విజయనగరం పోలీస్ శిక్షణ కళాశాల(పీటీసీ) సాంకేతిక దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో మరో సౌకర్యం దాని చెంతన చేరింది. పీటీసీకి వైఫై ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. సోమ, మంగళవారం తేదీల్లో దీనిని అధికారికంగా ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. దక్షిణభారతదేశంలో అత్యంత ఉత్తమైన పీటీసీల్లో ఒకటిగా నిలిచిన విజయనగరం కళాశాలలో ఇటీవల సుమారు 600 మందికిపైగా సివిల్ కానిస్టేబుల్ అభ్యర్థులు శిక్షణ నిమిత్తం వచ్చారు. వీరేగాకుండా, విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు, ఇతర శాఖల అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి పునశ్చరణ తరగతలు ఇక్కడ జరుగుతుంటాయి. వీరందరి సౌకర్యార్థం ఏపీ ఫైబర్ నెట్‌వర్కు ద్వారా పీటీసీకి వై-ఫై సౌకర్యం ఉచితంగా అందుబాటులోకి తీసుకొ చ్చినట్లు ప్రిన్సిపల్ రాజా శిఖామణి తెలిపారు.

ఆ రెండూ మనకు ఆదర్శం కావాలి

- పాఠశాలల్లో మెరుగైన స్వచ్ఛతకు శ్రమిద్దాం
- మరోసారి జాతీయ స్థాయిలో మెరుద్దాం

ఉపాధిహామీలో జాతీయ పురస్కారంతో అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్న జిల్లా మరోసారి 2016-17 గాను స్వచ్ఛ విద్యాలయ పురస్కారంతో జాతీయ దృష్టిని ఆకర్షించింది. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛత పేరుతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఈ పురస్కారం పేరు తెచ్చేదైనప్పటికీ మిగులు పాఠశాలలు సైతం పోటీపడి ముందుకు సాగితే వచ్చే ఏడాదికి స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు మరిన్ని అందుకోవడానికి వీలుంటుంది. ఇందుకు ఏం చేయాలి, ఎలా చేస్తే బాగుంటుందో ఒక్కసారి చూద్దాం.

– న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

వీటికి ప్రాధాన్యం

కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలకు ఐదు అంశాలకు ప్రాధాన్యం ఇచ్చింది. తాగునీరు, మరుగుదొడ్లు, పిల్లల చేతిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, భవన సదుపాయం.

ఏం చేయాలి?

స్వచ్ఛ విద్యాలయ పురస్కారం రావాలంటే ప్రతి పాఠశాల కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ సూచించిన ఐదు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధాన లోపాలను ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ ముందుకు సాగితే స్వచ్ఛ విద్యాలయ పురస్కారం రాకమానదు.

ఇదీ పరిస్థితి

2016-17 యూడైస్ సేకరించిన గణాంకాల మేరకు జిల్లాలో పాఠశాలలు స్వచ్ఛ విద్యాలయ పురస్కారం అందుకోవడానికి ప్రధానంగా ఉన్న కింది అటంకాలను తొలగించాల్సిన అవసరం ఉంది.

- ప్రభుత్వ పాఠశాలలు : 2739
- ప్రాథమిక : 2,137
- ప్రాథమికోన్నత : 235
- ఉన్నత : 335
- నీటి సదుపాయం లేని మరుగుదొడ్లు : 1,105
- రక్షణగోడ లేని పాఠశాలలు : 1,471
- అదనపు తరగతి గదుల కొరత : 1,419
- విద్యుత్తు సదుపాయం లేనివి : 260
- మరుగుదొడ్లు లేనివి : 100



☛ కొత్తవలస మండలం ముసిరాం ప్రాథమికోన్నత, డెంకాడ మండలం అక్కివరం ఆదర్శ పాఠశాలలను స్ఫూర్తిగా తీసుకుని మిగులు పాఠశాలలు కూడా స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు అందుకునేలా చూడాలని కలెక్టరు వివేక్‌యాదవ్ ఎస్ఎస్ఏ పీవో లక్ష్మణరావుకు సూచించారు.

స్వచ్ఛభారత్ దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చి గతేడాది అక్టోబరు రెండో తేదీతో రెండేళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ గ్రామీణ, పట్టణ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలకు 2016-17కు గాను గతేడాది దరఖాస్తులను ఆహ్వానించింది. జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయిలో పాఠశాలలను ఎంపిక చేసి పురస్కారాలను అందించడమే స్వచ్ఛ విద్యాలయ పురస్కార ధ్యేయం. కలెక్టరు ఛైర్మన్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమానికి 2016-17కు గాను మన జిల్లాలో కొత్తవలస మండలం ముసిరాం ప్రాథమికోన్నత పాఠశాల, డెంకాడ మండలం అక్కివరం ఏపీ ఆదర్శ పాఠశాలలు జాతీయస్థాయి పురస్కారాలకు ఎంపికయ్యాయి. ఈ రెండు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు వచ్చేనెల దేశ రాజధాని దిల్లీలో జరిగే కార్యక్రమంలో ప్రధానమంత్రి/ కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్‌జవేదకర్ చేతుల మీదుగా రూ.50 వేలు నగదు, జ్ఞాపిక అందుకోనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో మిగులు పాఠశాలలు సైతం వీటి స్ఫూర్తితో ముందుకు వెళ్తే స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు మరిన్ని వరిస్తాయి. దీనికి కావాల్సిందల్లా ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడం, పాఠశాలలో స్వచ్ఛతను సమర్థంగా జరిగేలా చూడడమే.

1 నీరు



స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి తొలి ప్రాధాన్య అంశం ఇది. ప్రతి పాఠశాలకు నీటి సదుపాయం ఉండి తీరాలి. చేతిబోర్లున్నా.. విద్యార్థులకు తాగేందుకు శుద్ధజలం అందుబాటులో ఉంచాలి. జిల్లాలో 70 శాతం పాఠశాలల్లో విద్యార్థులకు చేతిబోరు నీరే పెద్దదిక్కుగా ఉంది. అంతర్జాల గణాంకాల మేరకు జిల్లాలో 283 పాఠశాలల్లో తాగునీరు లేదు. 377 పాఠశాలల్లో సురక్షిత నీరు లేదని అధికారులు గుర్తించారు. అందుకనే కేంద్రమంత్రి అశోక్ తన ఎంపీ నిధులతో జిల్లాలో ఎంపిక చేసిన పంచాయతీలకు శుద్ధజలం అందుబాటులోకి తీసుకువచ్చారు.

ఏం చేద్దాం

చీపురుపల్లి మండలం కర్లాం, పెదనడిపల్లి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలు పంచాయతీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శుద్ధజలాన్ని విద్యార్థులకు వినియోగించుకునేలా ఇక్కడి అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకున్నారు. ఈ పంచాయతీల మాదిరిగానే జిల్లాలో శుద్ధజలం అందుబాటులో ఉన్న పంచాయతీలు విద్యార్థులకు ఈ జలం అందేలా చూడాలి. మిగులు పాఠశాలల్లో సైతం కనీసం శుద్ధజలం అందించకపోయినా పూర్తిస్థాయిలో తాగునీరు అందేలా చూడాలి.

2 మరుగుదొడ్లు

జిల్లావ్యాప్తంగా ఉన్న 2,739 పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించినా వీటి వినియోగానికి దూరంగా ఉన్నాయి. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన కొద్దిరోజులకే నిర్వహణ లేకపోవడంతో మూలకు చేరుతున్నాయి. ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండి తీరాలి. వీటిని విద్యార్థులు వినియోగించాలి. ఆరుబయట బహిరంగ మలవిసర్జన లేకుండా చేసే లక్ష్యంతో పాఠశాలల్లో తొలుత విద్యార్థులతో మరుగుదొడ్లు వినియోగిస్తే దాని ప్రభావం ఇంట్లోనూ పడి మరుగుదొడ్డి నిర్మాణానికి దారి తీస్తుందన్నది కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ ఆలోచన. 2016-17 యూ డైస్ గణాంకాల ప్రకారం జిల్లాలో 304 పాఠశాలల్లో విద్యార్థులు ఒకటే వ్యక్తిగత మరుగుదొడ్డిని వినియోగించాల్సిన పరిస్థితి ఉంది. ఇంకా వంద పాఠశాలలు మరుగుదొడ్లకు దూరంగా ఉన్నాయి. 29 పాఠశాలల్లో స్థల కొరత మూలంగా ఇక్కడి విద్యార్థులు ఒకటి, రెండుకు ఆరుబయటకు వెళ్లాల్సి వస్తుంది.

ఏం చేద్దాం

ప్రస్తుతం జిల్లాలో మరుగుదొడ్లు లేని పాఠశాలలు సంఖ్యను అనుసరించి జిల్లా అధికారులు ఆయా పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మాణాలకు చర్యలు చేపట్టాలి. స్థలం కొరత ఉంటే గ్రామపెద్దలు, అధికారులతో మాట్లాడి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. ఎవరైనా స్థలం ఇచ్చేందుకు ముందుకు వస్తే స్థలదాత పేరుతో నిర్మాణాలకు ముందుకు రావాలి. ప్రతి మరుగుదొడ్డి నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలి. ఎలాంటి దుర్వాసన ఉండకుండా చర్యలు తీసుకోవాలి.

3 చేతుల శుభ్రత

స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఇదో ప్రాధామ్యం. విద్యార్థులు భోజనం చేసే ముందు, అనంతరం, మరుగుదొడ్డి వినియోగించిన అనంతరం చేతుల శుభ్రత చేసుకునేలా చూడాలి. చాలావరకు పాఠశాలల్లో భోజనానికి ముందు, మరుగుదొడ్డి వినియోగించిన తర్వాత విద్యార్థులు చేతుల శుభ్రతను మరుస్తున్నారు. అదే చేత్తో భోజనాలు చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల విద్యార్థుల చేతులకు అంటిన మట్టి, చేతికున్న మలినాలు నోట్లోకి వెళ్తున్నాయి. ఇది రోగాలకు దారి తీస్తుంది. అందుకనే విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉన్నారా లేదా అన్నది పరిశీలన చేయడమే స్వచ్ఛ విద్యాలయ పురస్కారంలో అంతర్లీనంగా దాగిన అంశమిది.

ఏం చేద్దాం

ప్రతి పాఠశాలలో విద్యార్థులు భోజనం చేసే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రత చేసేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే. ఒక సబ్బు, బకెట్‌తో నీరు, తుడుచుకోవడానికి చిన్నపాటి తువ్వాలు అందుబాటులో ఉంచాలి. దీంతోపాటు మధ్యాహ్న భోజనానికి ముందు విద్యార్థులు తప్పనిసరిగా చేతులను శుభ్రమైన నీటితో కడుక్కునేలా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి. ఏదేమంతా పెద్దపని కాదు. దీనికోసం రోజుకో ఉపాధ్యాయుడు విడతల వారీగా బాధ్యతలు తీసుకుంటే సరిపోతుంది. కావాల్సిందల్లా పర్యవేక్షణ ఉండడమే.

4 మరుగుదొడ్ల నిర్వహణ

జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎస్ఏ నిధులతో విద్యార్థులు ఆరుబయటకు వెళ్లకుండా మరుగుదొడ్లు నిర్మించారు. ఇవి బాగానే ఉన్నప్పటికీ వీటి వినియోగం మాత్రం ఆమడ దూరంలో ఉంది. వీటిని వినియోగిస్తున్న వారంతా నిర్వహణను పట్టించుకోవడం లేదు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు, అటవీశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల్లో నిర్వహిస్తున్న మరుగుదొడ్ల పరిశుభ్రతను అప్పగించింది. వీటి నిర్వహణ దూరమైతే అంటురోగాలు రావడం ధ్యేయం.

ఏం చేద్దాం

పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ కష్టతరమైనప్పటికీ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా చేయాల్సిందే. ప్రస్తుతం నిర్వహణ అప్పగించిన వారికి సక్రమంగా జీతాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. వెలుగు ఆధ్వర్యంలో నిర్వహణ చేస్తున్న వారికి ప్రాథమిక స్థాయిలో రూ.2 వేలు, ప్రాథమికోన్నత స్థాయిలో రూ.2,500లు, ఉన్నత స్థాయిలో రూ.4 వేలు వంతున జీతాలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఎస్ఎస్ఏ నుంచి వీరికి చెల్లించే వేతనాలకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపు ఇంతవరకు జరగలేదు. దీనిపైన జిల్లా ఉన్నత అధికారులు దృష్టిసారిస్తే ఈ ఏడాది సైతం పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ జరిగే అవకాశం ఉంటుంది. ఇది జరిగితే స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి అధికారులు బాట వేసినట్లు అవుతుంది.

5 భవన సదుపాయం

2016-17 యూడైస్ లెక్కల ప్రకారం జిల్లాలో 2,739 పాఠశాలల్లో 1419 అదనపు భవనాలు కావాల్సిన అవసరం ఉందని చెబుతుంది. ఇప్పటికే నిర్మించిన అదనపు భవనాలు చాలావరకు అందుబాటులో ఉండగా మరికొన్ని నిర్మాణ దశల్లో ఉన్నాయి. 70 శాతం పాఠశాలలకు భవనాల సదుపాయాలున్నాయి. ఇది కాకుండా 71 పాఠశాలలకు భవనాల్లేవని విద్యాశాఖ యూడైస్ అంతర్జాలం లెక్కలు చెబుతున్నాయి. అందుకనే అన్ని పాఠశాలలకు పూర్తిస్థాయిలో భవన సదుపాయం ఉండేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే జిల్లాలో మిగులు పాఠశాలలు ముసిరాం యూపీ, అక్కివరం ఆదర్శ పాఠశాలల బాటలో నడిచేందుకు అవకాశం ఉంటుంది.



అందరూ ఉండి అనాథగా మృతి చెందిన వృద్ధురాలు

రాజానగరం, న్యూస్‌టుడే: ఊరు కాని ఊరిలో బంధువుల నిర్లక్ష్యానికి గురై అనాథగా మృతి చెందింది ఆ వృద్ధురాలు. కనుమరుగవుతున్న మానవీయ విలువలకు అద్దం పట్టే సంఘటన ఇది. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం కర్లం గ్రామానికి చెందిన కొమ్మూరి నాగమ్మను ఈ నెల రెండో తేదీన బంధువులు తూర్పుగోదావరి జిల్లా రాజానగరం సాయిబాబా ఆలయం వద్ద వదిలి వెళ్లారు. వయోభారంతో చిక్కిశల్యమై, నడవలేని స్థితిలో ఉన్న ఆ వృద్ధురాలిని వైకాపా నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి సహకారంతో, సాయిబాబా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఆదరించి రాజమహేంద్రవరం గౌతమీ జీవకారుణ్య సంఘంలో చేర్పించారు. 18 రోజుల అనంతరం ఆమె ఆదివారం మృతి చెందిందని, గౌతమీ జీవకారుణ్య సంఘం వారు సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. దాంతో కమిటీ సభ్యులు జీవకారుణ్య సంఘానికి బయలుదేరి వెళ్లారు. ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేసి, ఆమె ఖనన ఖర్చులకు కొంత నగదును అందజేసి బరువెక్కిన హృదయాలతో బయటకు వచ్చారు.

వివాహిత ఆత్మహత్య



పుష్ప మృతదేహం

గురుద్వారా, న్యూస్‌టుడే: విశాఖ నగరం కైలాసపురం ప్రాంతానికి చెందిన ఓ వివాహిత ఆదివారం ఆత్మహత్య చేసుకుంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కైలాసపురం లక్ష్మీనారాయణపురం-2 ప్రాంతానికి చెందిన సియాది పుష్ప(28)కు, విజయనగరానికి చెందిన దుర్గారావుతో 12ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. దుర్గారావు ప్రైవేటు షిప్పింగ్ సంస్థలో పనిచేస్తున్నాడు. పెద్ద కుమారుడికి మానసికంగా ఎదుగదల లేదు. భర్త కుమారుడి చదువు విషయంలో శ్రద్ధ తీసుకోవడం లేదని పుష్ప ఇటీవల మనస్థాపానికి గురైంది. ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో స్లాబ్ హుక్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు గమనించి నాల్గవ పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ సురేశ్ అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. తన కుమార్తె మరణంపై అనుమానం ఉందని తండ్రి నర్సింహమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 92; డ్రెస్‌డ్: 154; స్కిన్‌లెస్: 164; **వెన్‌కాబ్:** లైవ్: 93; డ్రెస్‌డ్: 130; స్కిన్‌లెస్: 153, **సుగుణ:** లైవ్ 90; డ్రెస్‌డ్: 131; స్కిన్‌లెస్: 151.

శృంగవరపుకోట

104 వైద్య సమాచారం

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సోమవారం 104 వైద్యసేవలు లభిస్తాయి. లక్కవరపుకోట, అలమండ, కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని కళ్లేపల్లి, రేగ, పాత భీమసింగి, తెలగపాలెం, దెందేరు, జీఎస్ పాలెం గ్రామాలలో వైద్యసిబ్బంది సేవలందిస్తారు.

పట్టణంలో సినిమాలు

● **ఎస్.కోటలో..** శ్రీనివాస: నేనే రాజు నేనే మంత్రి వెంకటేశ్వర: జయ జానకి నాయక ● **కొత్తవలసలో..** శ్రీజయా(ఏసీ డీటీఎస్): నేనే రాజు నేనే మంత్రి, శ్రీలక్ష్మీనరసింహ(ఏసీ డీటీఎస్): జయ జానకి నాయక, రాజా సినీమాక్స్(ఏసీ డీటీఎస్): ఆనందో బ్రహ్మ

ఎవరి వాదన వారిదే.. వీరి బాధలు పట్టవేం



ఆర్.సి.ఎం. పాఠశాల ఎదురుగా రోడ్డు



నానిగిరివీధి వద్ద రోడ్డుపై మోకాలిలోతు గోతులు



అలంకార్ థియేటర్ వద్ద రోడ్డుపై నిలిచిన నీరు

● గోతులమయంగా దేవీగుడి-అలంకార్ రోడ్డు దుస్థితి ● శాఖల మధ్య సమన్వయ లోపం.. ప్రజలకు శాపం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఈ మోకాలి లోతు గోతులు చూస్తే ఇదేదో గ్రామీణ రోడ్డు అనుకొనేరు. నియోజకవర్గ కేంద్రమైన శృంగవరపుకోట పట్టణంలో అతి ప్రధానమైన రహదారి ఇది. దేవీగుడి కూడలి నుంచి అలంకార్ థియేటర్ వరకు కిలో మీటరు దూరం అత్యంత అధ్వానంగా ఉంది. రోడ్డంతా గోతులు పడి తీవ్రంగా దెబ్బతింది. వర్షం పడితే నీటితో నిండిపోయి వాహన చోదకుల అవస్థలు అన్నీఇన్నీ కావు.

ఎవరి వాదనలు వారివే: ఈ రోడ్డు అభివృద్ధి విషయమై ఎవరి వాదనలు వారు వినిపిస్తున్నారు.

ఆర్అండ్‌బీ మాటిది: ఈ రోడ్డు అభివృద్ధికి రూ.1.8 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. ఈ రోడ్డు పక్కగా పట్టణానికి మంచినీటి



గాంధీబొమ్మ కూడలి వద్ద రోడ్డు పరిస్థితి



బాలికోన్నత పాఠశాల ఎదురుగా రోడ్డు దుస్థితి

పైపులైను ఉంది. ఈ పైపులైను లీకువల్ల తారురోడ్డు పాడవుతుంది. ఈ పైపులైను మారిస్తే గాని పనులు చేపట్టినా ఉపయోగం లేదు. రోడ్డు పక్కన 18 చోట్ల పైపులైను లీకులున్నాయి. వీటివల్ల రోడ్డు వేసినా నిలవదు.

రూ.రెండున్నర కోట్లతో ప్రతిపాదనలు: ఈ రోడ్డు పరిస్థితి దారుణంగా ఉంది. దీని అభివృద్ధికి రూ.2.50 కోట్లతో ప్రతిపాదనలు ఆర్.అండ్.బి. మంత్రి అయ్యన్నపాత్రుడికి ప్రతిపాదనలు అందజేశాను. ఉపఎన్నిక తరువాత నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న పాత పైపులైనుకు ప్రత్యామ్నాయంగా కొత్త పైపులైనుకు రూ.2 కోట్లతో ప్రతిపాదనలు మంత్రి లోకేష్‌కు అందజేశాను. రోడ్డు పరిస్థితి మెరుగుకు నిధులు మంజూరు చేయిస్తానన్నారు **ఎమ్మెల్యే లలితకుమారి.**

రక్షిత మంచినీటి విభాగం మాటిది

పైలెట్ ప్రాజెక్టు నీటిని ఎస్.కోట మంచి నీటి పథకాలకు వారం రోజుల్లో ఎక్కిస్తారు. పాత పైపులైను ఆపడంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. పైలెట్ ప్రాజెక్టు ఉన్నా పాత పైపులైను ప్రత్యామ్నాయంగా ఉంచడానికి ట్యాంకుల రోడ్డు మీదుగా కొత్త పైపులైను వేయడానికి అంచనాలు వేస్తున్నామన్నారు **ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కిశోర్.**

న్యూస్‌టుడే పరిశీలన

ఎప్పటినుంచో వింటున్నాం: ఎస్.కోట పట్టణ వాసులతో పాటు ఈ రోడ్డుమీదుగా ప్రయాణించే గ్రామాల ప్రజలు మాత్రం రోడ్డు దుస్థితిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత దారుణంగా తయారైతే కనీసం మరమ్మతుకు కూడా చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. ఈ రోడ్డులో ప్రయాణిస్తే గర్భిణులకు ప్రసవం అయిపోతుందని వ్యాఖ్యానిస్తున్నారు. దీనిపై నడపడానికి ఆటోడ్రైవర్లు సైతం వెనుకంజ వేస్తున్నారు. ప్రతిరోజూ ఈ రోడ్డుపై ద్విచక్ర వాహనంపై వెళ్తుంటానని, నడుంనొప్పి వస్తుందని వాహనదారుడు అప్పలనాయుడు వ్యాఖ్యానించారు.

"రోడ్డు మీద వాహనాలు వెళ్లడానికి కూడా ఇబ్బందిగా ఉంది. ఆటోడ్రైవర్లు, ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులు చూడలేకపోతున్నాం. ఆర్.అండ్.బి. అధికారులు అనుమతి ఇస్తే సొంత ఖర్చుతో మరమ్మతు చేయిస్తాం. ఎంతోమంది ఈ రోడ్డు మరమ్మతుకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నారు."

– కూనిరెడ్డి ఉమామహేశ్వరి, సర్పంచి, పోతనాపల్లి

కూరగాయల ధరలు

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్.కోట బజారులో ఆదివారం నాటి కూరగాయల ధరలిలా ఉన్నాయి. (కిలో రూ. లలో) టమాటా(సంకర): 70, టమాటా(దేశవాళి): 70, క్యారెట్: 30, అరటి(3): 20, కాకర: 25, బెండ: 30, వంగ(తెలుపు): 35, వంగ(నలుపు): 35, క్యాబేజీ: 30, దొండ: 30, బంగాళదుంప: 20, ఉల్లి(చిన్నవి): 30, పచ్చిమిర్చి: 40.

విద్యుత్తు బిల్లుల వసూలు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస విద్యుత్తు ఉపకేంద్రంలో సోమవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు బిల్లులు తీసుకుంటారని ఈపీడీసీఎల్ కొత్తవలస సహాయ ఇంజినీరు బి.రవి చెప్పారు. మండలంలోని మసివానిపాలెంలో విద్యుత్తు బిల్లులు తీసుకుంటామని జూనియర్ సహాయకులు సతీష్ తెలిపారు.

మూలబొడ్డవర(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని మూలబొడ్డవర గ్రామంలో సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గృహ వినియోగానికి సంబంధించి విద్యుత్తు బిల్లులు తీసుకుంటారు. అనంతరం ఎస్.కోట విద్యుత్తు కార్యాలయం వద్ద మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు వ్యాపార, పరిశ్రమలకు సంబంధించి బిల్లులు స్వీకరిస్తామని జూనియర్ సహాయకులు సీహెచ్ రామునాయుడు తెలిపారు.

గనివాడ(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: మండలంలోని గనివాడ గ్రామంలో సోమవారం విద్యుత్తు బిల్లులు స్వీకరిస్తామని బిల్లు కలెక్టరు జి.రామకృష్ణ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం వరకు వినియోగదారులకు అందుబాటులో ఉంటానని చెప్పారు. అనంతరం ఎల్.కోట విద్యుత్తు ఉపకేంద్ర కార్యాలయంలో వినియోగదారులకు అందుబాటులో ఉంటానని చెప్పారు.

నేడు సహస్ర ఘటాభిషేకం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: వర్షాభావ పరిస్థితులు నెలకుని వరి ఉభాలు ఇప్పటికీ కానరాకపోవడంతో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, సీనియరు తెదేపా నాయకులు శ్రీనాదు పెదబాబు సూచనలతో లక్కవరపుకోట వీరభద్రస్వామి ఆలయం ఆవరణలో సోమవారం సహస్ర ఘటాభిషేకం నిర్వహిస్తున్నట్లు వేదపండితులు అక్కాజోస్యుల శ్రీహరిశర్మ తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభం అవుతాయన్నారు. 1296 కలశాలతో శివునికి అభిషేకం చేస్తారని వెల్లడించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

అక్షరాస్యత పెంపునకు ప్రాధాన్యం

వీకేపల్లి, ఎస్‌జీపేట, పోతనాపల్లి(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: జిల్లాలో అక్షరాస్యతా సాధనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వయోజన విద్యా జిల్లా ఉప సంచాలకులు కె.కృష్ణమోహన్ అన్నారు. మండలంలో ఆదివారం ఎన్ఐవోఎస్ ద్వారా నిర్వహించిన అక్షరాస్యత పరీక్షా కేంద్రాలను ఆయన రాష్ట్ర పరిశీలకురాలు బి.పావనితో కలిసి పరిశీలించారు. వినాయకపల్లి, సంతగైరమ్మపేట, పోతనాపల్లి కేంద్రాలు పరిశీలించిన అనంతరం వారు విలేకరులతో



వినాయకపల్లిలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న పావని, కృష్ణమోహన్

మాట్లాడారు. డీడీ మాట్లాడుతూ దేశం మొత్తం మీద ఏడాదికి రెండు పర్యాయాలు ఈ పరీక్షలు ఉంటాయన్నారు. మార్చి నెలలో నిర్వహించిన పరీక్షలో సి-గ్రేడు వచ్చిన 8,291, పరీక్షకు హాజరు కాని 9,085 మంది ఈసారి హాజరైనట్లు పేర్కొన్నారు. పరిశీలకురాలు మాట్లాడుతూ వర్షాలు పడుతున్నప్పటికీ హాజరు సంఖ్య బాగానే ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్రాలు విధిగా తెరిచేలా చూడాలని మండల సమన్వయకర్త టి.వీర్రాజును ఆదేశించారు. వినాయకపల్లి సర్పంచి వి.దేముడమ్మ, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

సాక్షరభారత్ పరీక్షలు ప్రశాంతం

వల్లంపూడి(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని 28 పంచాయతీలలో సాక్షరభారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్.ఐ.ఒ.ఎస్. పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. మండలానికి చెందిన 150 మంది సి-గ్రేడు నూతన అక్షరాస్యులకు ఈ పరీక్షలు పెట్టినట్లు మండల సమన్వయకర్త గొర్లె రాంబాబు తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామాలలోని పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. శతశాతం నూతన అక్షరాస్యులు హాజరైనట్లు పేర్కొన్నారు.



బీమా మంజూరు ప్రతులను అందజేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

సాహసోపేతమైన పథకం చంద్రన్నబీమా

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: దేశంలో ఎక్కడా లేని సాహసోపేతమైన పథకం చంద్రన్నబీమా అని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ఆదివారం లక్కవరపుకోటలో వేపాడ, ఎల్.కోట, ఎస్.కోట, జామి, కొత్తవలస మండలాలకు చెందిన బాధిత కుటుంబీకులతో వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి బీమా మంజూరు ప్రతులను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. 21 మందికి వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలు ప్రవేశ పెడతారన్నారు. చంద్రన్నబీమా పథకం గురించి ప్రతిఒక్కరూ అవగాహనతో మెలగాలన్నారు. ఎల్.కోట ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, ఐదు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వెలుగు ఏపీఎంలు, సీసీలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట

పేకాటరాయుళ్ల అరెస్టు

మల్లివీడు(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: మండలంలోని మల్లివీడు గ్రామానికి సమీపంలో ఉన్న నూకాలమ్మ ఆలయం దగ్గరలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్.ఐ. ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది దాడిచేశారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. రూ.3,300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

పనులు పూర్తయ్యేదెప్పుడు?



క్రీడా ప్రాంగణాన్ని తవ్వి ఇలా వదిలేశారు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద వాలీబాల్ కోర్టును తీర్చిదిద్దడానికి చేపట్టిన పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. ఈ పనుల కోసం బాగా ఉన్న కోర్టును తవ్వి వదిలేశారు. దీనివల్ల క్రీడాకారులు ఇబ్బంది పడుతున్నారు. గత ఏడాది ఈ క్రీడా ప్రాంగణాన్ని ఎత్తుచేసి చదును చేయడం కోసం ఉపాధిహామీ పథకం కింద పనులు మొదలుపెట్టి కొంతమేర మట్టివేసి నిలిపివేశారు. దీనివల్ల ప్రాంగణం ఉనికిని కోల్పోయింది. కొత్తవలస మండల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ కల్పించుకుని మరలా వాలీబాల్ కోర్టును తీర్చిదిద్ది వేసవిలో విద్యార్థులకు వాలీబాల్‌లో శిక్షణ ఇచ్చింది. తర్వాత ఉపాధిహామీ నిధులతో క్రీడా ప్రాంగణాలు అభివృద్ధి చేసే ఉద్దేశంతో వాలీబాల్ కోర్టును తయారు చేయడానికి ఉన్న కోర్టును తవ్వేశారు. ఈ పనులు పూర్తిచేయక కోర్టులోకి ఎవరూ అడుగు పెట్టలేకపోతున్నారు. అండర్-16 రాష్ట్ర జట్ల ఎంపికను కొత్తవలసలో సెప్టెంబరులో చేపట్టాలని వాలీబాల్ అసోసియేషన్ తలపెట్టింది. ఈలోగా కోర్టును తీర్చిదిద్దకపోతే ఈ అవకాశాన్ని కోల్పోనున్నట్లు వాలీబాల్ అసోసియేషన్ భావిస్తోంది. ఇక్కడ ఎంపికలు నిర్వహిస్తే బాలురు/ బాలికల జట్టుకు ఇక్కడ ప్రత్యేక శిక్షణ నిర్వహించాలని అసోసియేషన్ ఆలోచిస్తోంది. జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల్లో వాలీబాల్ పట్ల ఆసక్తి ఉన్నవారు సైతం కోర్టును వినియోగించుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. ఈ సమస్యను ఉపాధిహామీ పీవో/ ఎంపీడీవో పి.నారాయణరావు, ఏపీఓ రత్నమాల, ఇంజినీరింగ్ సలహాదారు/ సాంకేతిక సహాయకులు జగన్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకువెళ్లగా వర్షాల కారణంగా పనులు ఆగాయని, ఈ వారంలోగా పూర్తిచేస్తామని చెప్పారు.

డీసీఎల్ జోక్యం చేసుకోవాలి

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలసలో ఈ నెల 16వ తేదీ నుంచి ముఠా కార్మికులు చేస్తున్న సమ్మెను పరిష్కరించడానికి డీసీఎల్ జోక్యం చేసుకోవాలని సీఐటీయూకీ అనుబంధంగా ఉన్న ఈ సంఘం విజ్ఞప్తి చేసింది. 2014 మే ఒకటిన వర్తక సంఘంతో కుదుర్చుకున్న ఒప్పందం 2016 ఏప్రిల్‌తో ముగిసిందని పేర్కొన్నారు. పాత ఒప్పంద కాలపరిమితి ముగిసి 15 నెలలు అవుతున్నా వర్తక సంఘం పట్టించుకోలేదని విచారం వెలిబుచ్చారు. పలు దఫాలు చర్చించినా ఫలితం లేక ఆగస్టు ఒకటిన సమ్మె నోటీసు ఇస్తే 14వ తేదీన వర్తక సంఘం కౌంటర్ డిమాండ్‌లతో ప్రతి నోటీసు ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. డీసీఎల్ కల్పించుకుని ఇరుపక్షాలను సమావేశపరిచి సమస్యను పరిష్కరించాలని ఈ సంఘానికి నాయకత్వం వహిస్తున్న డేగల అప్పలరాజు, గొర్లె కృష్ణ, సూరెడ్డి శ్రీనివాసరావు, జక్కాన సత్యనారాయణ, చిన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాడి అప్పారావు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న పీసు ధరను 90 శాతం పెంచాలని, పెంచిన ధరలు 2016 మే నుంచి అమలు చేయాలని, కార్మికులు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఏడాదికి రెండు జతల దుస్తులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలియజేశారు.

నేటి నుంచి ముత్యాలమ్మ జాతర

జామి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన జామిలో ముత్యాలమ్మ జాతర సోమ, మంగళవారాల్లో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ పూర్తిచేసింది. మంగళవీధి, మరికొన్ని వీధుల వారి ఆధ్వర్యంలో ఈ జాతర నిర్వహిస్తారు. సోమవారం తొలేళ్ల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మంగళవారం అనుపోత్సవం ఉంటుంది. గ్రామంలో ప్రతి సంవత్సరం ఈ జాతర నిర్వహించిన తరువాతే మిగిలిన అమ్మవారుల జాతరలు నిర్వహించడం ఆనవాయితీ అని స్థానికులు తెలిపారు.

డీఈఈ ఆకస్మిక మృతికి సంతాపం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: జలవనరుల శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజినీరు(డీఈఈ) సీహెచ్ అప్పలనాయుడు ఆకస్మిక మృతి పట్ల ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త కేబీఏ రామ్‌ప్రసాద్, పలువురు తెదేపా నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం లక్కవరపుకోటలో వారు విలేకరులతో మాట్లాడుతూ పదహారేళ్ల పాటు ఎస్.కోట నియోజకవర్గ పరిధిలో అప్పలనాయుడు పనిచేశారన్నారు. సెలవుపై అమెరికా వెళ్లి ఆకస్మికంగా మృతి చెందారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కలెక్టరు వివేక్‌యాదవ్‌కి ఆయన మృతి గురించి తెలియజేసి మృతదేహాన్ని విశాఖ తీసుకురావడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆదివారం విశాఖ వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించామన్నారు.

కొండచిలువ హతం

దత్తి(కొత్తవలస), న్యూస్‌టుడే: అప్పన్నపాలెం పంచాయతీ శివారు దత్తిలో గల హోయినా ఆశ్రమంలోకి శనివారం కొండచిలువ ప్రవేశించింది. కొండలపైనుంచి ఈ ఆశ్రమం గెడ్డకాలువలోకి వచ్చిన దీనిని అక్కడ తుప్పలు కొడుతున్న కాపలాదారు రాజుబాబు చూసి చంపేశాడు. ఇంత భారీ కొండచిలువ లోపలకు ప్రవేశించడం ఇదే ప్రథమమని ఆశ్రమం జీఎం ఆనంద్ చెప్పారు.



ఆర్టీసీ పథకాలపై ప్రచారం

కొట్యాడ, తలారి(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి ఆర్టీసీని లాభాల బాటలో నడిపించడానికి అందరూ బాధ్యతగా మెలగాలని ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్-3 కె.సన్నిబాబు, ఏన్ఎంయూ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.రాజయ్య, ఆతవ శ్రీనివాసరావు, ఈయూ సంయుక్త కార్యదర్శి జీఎస్‌రాజు, సభ్యులు ఎన్.యుగంధర్ అన్నారు. ఆదివారం కొట్యాడ, తలారి, ఖాసాపేట, లక్కవరపుకోట తదితర గ్రామాలు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రత లేని ప్రయివేటు వాహనాలలో ప్రయాణాలు చేయవద్దని చెప్పారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని చెప్పారు. తెల్లరేషన్ కార్డుదారులకు ప్రయోజనం చేకూర్చడానికి ఆర్టీసీ వనితా కుటుంబ కార్డుని ప్రవేశపెట్టిందని వివరించారు. రూ.లక్ష చొప్పున బీమా సౌకర్యం లభిస్తుందన్నారు.



తలారి గ్రామస్థునికి వనితాకార్డు అందజేస్తున్న ఆర్టీసీ ప్రతినిధులు

ఎమ్మెల్యే క్షమాపణకు డిమాండు

కొత్తవలస, న్యూస్‌టుడే: రెల్లి రెవెన్యూ అప్పన్నదొరపాలెం పంచాయతీలో గిరిజన విశ్వవిద్యాలయం భూముల చుట్టూ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంలో గిరిజన ప్రజాప్రతినిధులను, నాయకులను విస్మరించినందుకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి క్షమాపణ చెప్పాలని గిరిజన నాయకులు గిరిబాబు, నర్సింగరావు డిమాండ్ చేశారు. గిరిజనుల రాష్ట్ర నాయకులు శంకుస్థాపన స్థలానికి వచ్చినా వేదికపై ఆహ్వానించకపోవడంపై విచారం వెలిబుచ్చారు. ముందుగా ఎటువంటి సమాచారం లేకుండా రాత్రికిరాత్రి నిర్ణయం తీసుకుని మరుసటి రోజు సాయంత్రం మంత్రి రంగారావుతో శంకుస్థాపన చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దీనివల్ల గిరిజనుల్లో సందేహాలు వ్యక్తం అవుతున్నాయని ఆదివారం విలేకరులకు వీరు వివరించారు. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ భూమి ఇవ్వకుండా, ఇళ్లస్థలాలు, ఇళ్లు కేటాయించకుండా ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అన్యాయమని వ్యాఖ్యానించారు. గిరిజనులకు తగిన న్యాయం చేసి అప్పుడు పనులు మొదలు పెడితే సహకరించడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. శంకుస్థాపన సందర్భంలో తమ సమస్యలను మంత్రి రంగరావుకు విన్నవించుకోవడానికి సైతం పోలీసులు అనుమతించకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు.

అధ్వానంగా రహదారి

జామి, న్యూస్‌టుడే: జామి నుంచి జడ్డేటివలస మీదుగా రామభద్రపురం వరకు రహదారి అధ్వానంగా ఉంది. జామి నుంచి రామభద్రపురం వరకు గోతులతో పాదచారులు సైతం నడవలేని స్థితిలో ఉంది. వాహనచోదకుల పాట్లు వర్ణనాతీతం. జామి నుంచి ఈ రహదారి మీదుగా నిత్యం జడ్డేటివలస, రామభద్రపురం ఎల్.కోట మండలం ప్రజలే గాక గొడుకొమ్ము, అలమండ సంత, లొట్లపల్లి గ్రామాల వారు వెళుతూ ఉంటారు. ఇప్పటికైనా ఈ ప్రాంత నాయకులు, అధికారులు స్పందించి ఈ రహదాని బాగుజేయాలని ప్రజలు కోరుతున్నారు.



నేడు 'పాకా' విగ్రహావిష్కరణ

జామి, న్యూస్‌టుడే: జిల్లా భాజపా దళిత నాయకుడు దివంగత పాకా రాజారావు విగ్రహావిష్కరణ సోమవారం ఉదయం 9 గంటలకు విజయనగరం రింగ్ రోడ్డులో గల వెంకటేశ్వర ఆలయ సమీపంలో నిర్వహించనున్నట్లు జిల్లా భాజపా కార్యవర్గ సభ్యుడు కరక వెంకటరమణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర భాజపా నేతలు మాజీ ఎమ్మెల్సీ పి.వి.చలపతిరావు తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలో గల పార్టీ కార్యకర్తలు, రాజారావు అభిమానులు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వ్యాధులపై ప్రజలకు అవగాహన

కొట్టాం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రిస్క్ గ్రామాలు గుర్తించి వైద్యసిబ్బందిని అప్రమత్తం చేసినట్లు సామాజిక ఆరోగ్య అధికారి కె.వేణుగోపాలరావు తెలిపారు. ఆదివారం సిబ్బంది గురిలోవ గ్రామం సందర్శించినట్లు తెలిపారు. ఊటబావి నీరు వాడుతున్నందున వారికి కుండలతో తెచ్చుకున్న నీటిలో క్లోరిన్ మాత్రలు కలుపుకోడానికి పంపిణీ చేసినట్లు తెలిపారు. తలారీ గ్రామంలో నిల్వ నీటిని ఏఎన్ఎంలు పారబోసి, గ్రామస్థులకు అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పీహెచ్‌సీ ఉపకేంద్రాల పరిధిలో గురిలోవ, రేగపుణ్యగిరి, తెన్నుబొడ్డవర, దారపర్తి, పొర్లు, గూనపాడు, చిట్టంపాడు, కురిడి, బొడ్డపాడు గిరిజన గ్రామాలను రిస్క్ గ్రామాలుగా గుర్తించామన్నారు. పై గ్రామాలలో మలేరియా కేసులు నమోదు కాకుండా సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు చెప్పారు. కురిడి, పల్లపుదుంగాడ గ్రామాలలో ఒక్కొక్క మలేరియా కేసు నమోదు కావడంతో పూర్తిస్థాయిలో మందులు వాడించినట్లు తెలిపారు. రెండో విడత దోమల నివారణ మందు గిరిజన గ్రామాలలో పిచికారీ చేయించినట్లు చెప్పారు.

అంతా న్యాయమే జరుగుతుంది!

అప్పన్నదొరపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే: కొత్తవలస మండలం రెల్లి రెవెన్యూ అప్పన్నదొరపాలెం పంచాయతీలో ఏర్పాటు చేస్తున్న గిరిజన విశ్వవిద్యాలయం వల్ల గిరిజనులు ఎవరికీ ఎటువంటి అన్యాయం జరగడం లేదని, గతంలోకన్నా ఇప్పుడే సరైన న్యాయం జరుగుతుందని పంచాయతీ సర్పంచి ఉగ్గిన అమ్మతల్లి, మాజీ సర్పంచి సుంకర చందరరావు స్పష్టం చేశారు. శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మొదటి నుంచి గిరిజనులకు అన్ని రకాలుగా న్యాయం చేసేవిధంగానే స్థానిక గిరిజన నాయకులతో ఎప్పటికప్పుడు చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆదివారం విలేకరులకు వివరించారు. భూములు చుట్టూ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ఏపీ గిరిజన సమాఖ్య నాయకుల పట్ల ఎమ్మెల్యే తీరు అభ్యంతరకరంగా ఉందంటూ కొందరు గిరిజన నాయకులు చేసిన ఆరోపణలను వీరు ఖండించారు. తామూ గిరిజనులమేనని, మా గిరిజనులకు అన్నివిధాలా న్యాయం చేయడానికి మావంతు కృషి చేస్తున్నామని అన్నారు. విశ్వవిద్యాలయానికి తీసుకున్న 526 ఎకరాలు ప్రభుత్వ భూమేనని చెప్పారు. ఇందులో 179 ఎకరాల వరకు గిరిజనుల సాగులో ఉన్నా సాగుదారులు అందరికీ దీనిపై ఎటువంటి హక్కుపత్రాలు లేవని గుర్తుచేశారు. అయినా వీరందరికీ ప్రత్యామ్నాయ భూమి చూపించడమే కాకుండా ఈ భూమిని అభివృద్ధి చేసుకోవడానికి ఉపాధిహామీలో నిధులు కేటాయించారని చెప్పారు. దీనివల్ల గ్రామానికి చెందిన గిరిజనులు ఉపాధి పొందుతున్నారన్నారు. అర్హులైన గిరిజనులు అందరికీ ఇళ్లస్థలాలు, ఇళ్లు మంజూరుకి ఏర్పాట్లు చేస్తున్నారని ఇంతకన్నా న్యాయం ఎవరు చేస్తారని ప్రశ్నించారు. ప్రత్యామ్నాయ భూమిని 'డి'పట్టాలతో పూర్తిహక్కులతో ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నారని వివరించారు. గిరిజన నాయకులమని చెప్పుకుంటున్నవారు వాస్తవ పరిస్థితిని గుర్తించి మాట్లాడాలని కోరారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు చిత్తశుద్ధితో గిరిజనులకు న్యాయం చేయడానికి తోడ్పాటు అందిస్తున్నారని, ఈ విషయంలో ఏ ఒక్కరినీ తప్పు పట్టడానికి అవకాశమే లేదన్నారు.

సైనికుల త్యాగాలు మరువలేనివి



మాట్లాడుతున్న సన్యాసిరాజు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: మాజీ సైనికుల త్యాగాలు మరువలేనివని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పాకలపాటి సన్యాసిరాజు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జిల్లా మాజీ సైనికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సన్యాసిరాజు మాట్లాడుతూ దేశానికి సేవ చేసి ఈ రోజు పార్టీలో సేవ చేసేందుకు ముందుకు రావటం ముదావహం అన్నారు. మాజీ సైనిక నాయకుడు దేవర ఈశ్వర్రావు సేవలు విలువైనవన్నారు. సైనికులంటే మోదీకి ఇష్టమని జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు అన్నారు. భాజపా నాయకులు కుసుమంచి సుబ్బారావు మాజీ సైనికుల పెద్దలను, వీరమాతలకు శాలువాలు, చీరలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సైనికుల అధ్యక్షులు దేవర ఈశ్వర్రావు, వెంకటరావు, గోపాలరావు, వివేక్, నర్సింగరావు, వైకుంఠరావు పాల్గొన్నారు.

CLASSIFIEDS

REAL ESTATE

FLAT FOR SALE

VZM, బాలాజీనగర్ న్యూసెంట్రల్ స్కూల్ దగ్గర్లో గ్రూప్ హౌస్ నందు (G+2) 2 BHK Flats (825 Sft) అమ్మకమునకు కలవు. Con: 8008899285.

TO-LET

COMMERCIAL

VZM కొత్తపేట నీళ్ళ ట్యాంక్ జం॥ వద్ద మెయిన్ రోడ్డు పక్కన 200 చ॥గజాలు. గొడౌన్+ ఆఫీస్ అద్దెకు కలదు. ట్రాన్స్‌పోర్ట్, మెడికల్ ఏజన్సీ, కమర్షియల్‌కు. 7702248696.

JOBS

సరైన ఉద్యోగం కోసం సమయం మరియు డబ్బు వృధా చేస్తూ అలసిపోయారా? కేవలం మూడు నెలల్లో ప్రముఖ కంపెనీలలో ఉద్యోగం పొందేందుకు Grow శిక్షణలో జాయిన్ అవ్వండి. Missed Call ఇవ్వండి. Cell No: 9849048296. లేదా www.grow.org.inలో మీ పేరు నమోదు చేసుకోండి.

నర్సస్, A.N.M. మరియు G.N.M. వెంటనే కావలెను. సంప్రదించండి: M.S. హాస్పిటల్, ఆంధ్రా బ్యాంకు ప్రిమిసెస్, అయ్యకోనేరు గట్టు దరి, దాసన్నపేట, మెయిన్‌రోడ్, విజయనగరం. 9440193433, 08922-233300

MBBS డాక్టర్ కావలెను. శ్రీకాకుళం జిల్లాలో మిషనరీ హాస్పిటల్‌లో పని చేయుటకు డాక్టర్ అర్జెంటుగా కావలెను. సం॥ 9440370558.

రియల్ ఎస్టేట్ ఆఫీసులో వర్క్/మార్కెటింగ్ చేయుటకు ఆఫీస్ బాయ్ M/F, రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, Govt ఎంప్లాయిస్, రిటైర్డ్ పర్సన్స్, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, P/F వర్క్ చేయుటకు కావలెను. 8520987106, 9010158158.

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ. మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 95818 49878, 95818 55164.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉండి ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారయ్యేవి కొంటాం, అగ్రిమెంట్. నవదీప్ ఎంటర్‌ప్రైజెస్. ✆ 97039 43094.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, వైజాగ్. ✆ 77940 62711.

ప్లాస్టిక్ పరిశ్రమ: మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. బాలాజీ ఎం॥ప్రై॥, ✆ 90526 01493.

BUILDING & CONSTRUCTION

SEPTIC TANK CLEANING

శ్రీ శ్రీనివాస సెప్టిక్లీన్ మీ సెప్టిక్ ట్యాంకు క్లీనింగ్ కొరకు అతి తక్కువ ధరలలో తక్కువ సమయంలో హైటెక్ లోడర్‌తో క్లీన్ చేయబడును. Ph: 9348255859, 9705112247.

EDUCATION

B.Sc నర్సింగ్/ GNM నర్సింగ్ కోర్సుల అడ్మిషన్ కొరకు సంప్రదించగలరు. Ph: 8464046424/ 8309603562.

HOME NEEDS

WATER PURIFIER

మినరల్ వాటర్ ప్లాంట్స్ & వాటర్ ప్యూరిఫైర్స్, సేల్స్, స్పేర్స్ & సర్వీసింగ్ అతి తక్కువ ధరలో అందించబడును. సం॥ 7799248795.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

పాండురంగ జ్యోతిష్యులు, యమ్.తుకారాం శాస్త్రిగారు. స్త్రీ, పురుష గుప్త సమస్యలు, దాంపత్య, ఉద్యోగ, వివాహ, ఎటువంటి సమస్యకైనా ఫోన్ ద్వారా పరిష్కారం. ముంబై. 08828348324.

REAL ESTATE

LAND FOR SALE

శ్రీకాకుళంనకు అతిసమీపంలో శ్రీకూర్మంకు 1 KM దరి తారురోడ్డు దగ్గర 3 1/2 ఎకరాల మామిడి, జీడి మామిడి & రేకు చెట్లు గల కమర్షియల్ మెట్టు భూమి అమ్మకమునకు కలదు. సం॥ సెల్: 9490132341.

PLOT FOR SALE

100% డెవలప్‌మెంట్స్ పూర్తైన VUDA హౌసింగ్ లేఅవుట్, విజయనగరం 'Y' జం॥ రామనారాయణకు దగ్గర్లో & ఐనాడ జం॥ NH-5 ఫేసింగ్‌తో VUDA ప్లాట్స్, విల్లాస్, డూప్లెక్స్ విల్లాస్, స్పాట్ రిజి/ బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 9394077999.

విజయనగరం, తోటపాలెం, నాయుడుతోట నందు 60x22 1/2 అడుగులు 150 చ॥గ॥ అప్రూవ్డ్ లేఅవుట్ (LIC బిల్డింగ్ వెనుక) ఇంటి స్థలం అమ్మకమునకు కలదు. 9492736410.

వసుంధర ఎస్టేట్ VZM గొట్లాంలో ప్రపోజ్డ్ సెంచూరియన్ యూనివర్శిటీకి ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 100 గజాలు ఇంటిస్థలం 2.5Lకే EMI సదు॥ ✆ 9494518797.

విజయనగరం గంటస్థంభంకు 3 కి॥మీ॥ సమీపంలో ఉడా అప్రూవ్డ్ Plots అతి తక్కువ ధరలకే అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకు లోన్ కలదు. సంప్రదించండి: 09666622012.

విజయనగరంలో ఉడా గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండివిద్యువల్ మరియు డూప్లెక్స్ ఇల్లు అమ్మకంనకు కలదు. 2 BHK Starts From 18.99 Lakh 90, 167, 200 ఖాళీస్థలం కలవు. Cont: 9704106467, 9542653111.

SHOP FOR SALE

పాలకొండ RTC కాంప్లెక్స్ దరి పడమర రోడ్డునకు ఆనుకొని నూతనముగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము Shops for sale. ✆ 9848034900, 7981561299.

TO-LET

విజయనగరం, కంటోన్మెంట్, సెయింట్ జోసెఫ్ స్కూల్ వెనుక 2 BHK ఇండివిద్యువల్ హౌస్, గ్రౌండ్ ఫ్లోర్, మునిసిపల్ కొళాయి, కార్ పార్కింగ్‌తో సహా అద్దెకు కలదు. అద్దె: 7000/- Con: 9492520459.

JOBS

Wanted Roomboys & Housekeeping Boys Food & Accommodation at Hotel in Gajuwaka Visakhapatnam. Contact: 99851 90996.

Wanted Bus Driver's. For AGL College near RTC Complex, VZM. Salary 6000 to 12000 . Cell: 8919377992.

Hydలో 5 Star Hotelsలో ఫిలిం యాక్టర్స్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వ॥ 18-30 సం॥ రూం + మీల్స్ ఫ్రీ. జీ॥ 12000-14500/- ✆ 9553973019.

ప్రధాన ఆగ్రో ఇండస్ట్రీస్ (ఎస్కార్ట్స్ ట్రాక్టర్ షోరూమ్)లో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు, గజపతినగరం. టూ వీలర్ తప్పనిసరి. Cont: 9440031092.

ఉద్యోగ అవకాశాలు Spot Joining ప్రముఖ సంస్థ నందు Job చేయుటకు యువకులకు ఉచిత శిక్షణ స్టైఫండ్ 7 వేలు + ఫ్రీరూమ్ Job పర్మినెంట్ చేసి 20 వేలు + బైక్ సదుపాయం. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ P/F 9177824459.

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్, కం॥ఆపరేటర్స్, సె॥గార్డ్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ కావలెను. జీ: 13,300 + OT రూం+మీల్స్ ఫ్రీ. ✆ 9550193895

ఉద్యోగ మేళ VZM, SKLM లో ఉద్యోగాలు. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు- 8 వేలు. తరువాత 20 వేలు- 25 వేలు+ బైక్. 9010420209.

మీజిల్లాలోని కంపెనీలలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. జీతం: 13 నుండి 16 వేలు+ బోనస్ 2 వేలు & రూము+ భోజనం ఫ్రీ. సెల్: 8886418433.

SKLM, VZM జిల్లాలలో ఉద్యోగ అవకాశములు. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు- 8 వేలు. తరువాత 20 వేలు- 25 వేలు+ బైక్. Cont: 8978046473.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

అపర్ణ టైర్స్ కార్ వీల్ ఎలైన్‌మెంట్ నేర్పించి స్టైఫండ్ ఇవ్వబడును. కారు టైర్లు విప్పటంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. వయస్సు 18-26 Y, 10th పాస్/ఫెయిల్. 8121666740, 8008868971.

ప్లైవుడ్ & హార్డ్‌వేర్ షోరూమ్‌లో వర్క్ చేయుటకు Staff కావలెను. సంప్రదించండి. వైభవ్ ప్లైవుడ్ & హార్డ్‌వేర్, M.G. రోడ్, విజయనగరం. సెల్: 9908288088.

హైదరాబాద్ 5 స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు హెల్పర్స్, క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీతం: 12000-14000. రూం+ భోజనం ఫ్రీ. ✆ 9885311366

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్‌చేయుటకు సూ॥వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీంలీడర్స్, ఇంచార్జెస్, రిసెప్షనిస్టు కావలెను. జీ: 13,000 + OT + రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9949781897

ఫైనాన్స్ కంపెనీలలో పనిచేయుటకు సీనియర్, జూ॥ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th - any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7097123016, 7097723016.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్ టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 8523087027.

Regd. D.Pharmacy Certificate కావలెను. S. కోటలో మెడికల్ షాప్ కొరకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెంబర్‌కు కాల్ చేయండి. 9849279848, 7382960962.

SECURITY GUARDS

వైజాగ్‌సిటీ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కంపెనీలు & షాపింగ్‌మాల్స్ నందు పనికొరకు "సెక్యూరిటిగార్డ్సు" 10th పాస్. జీతం: 12000, 20000 రూము భోజనం కలదు. Ph: 7095309700.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదిభట్లకు ఘన ఆరాధనలు

ఘనంగా 153వ జయంత్యుత్సవాలు ప్రారంభం



ఊరేగింపులో పాల్గొన్న హరికథకులు, ఆరాధనోత్సవ సంఘం ప్రతినిధులు

విజయనగరం కంటోన్మెంట్/సాంస్కృతికం, న్యూస్‌టుడే: విజయగనరం లయన్స్ కమ్యూనిటీహాల్‌లో ఆదివారం హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు 153వ జయంతోత్సవాలు సంఘ ఆధ్వర్యంలో ఆదవారం ఆరంభమయ్యాయి. హరికథా భాగవతారులు, సాహితీవేత్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు అఖండ ఆరాధనలు అర్పించారు. ఉదయం 8 గంటలకు ఆ మహనీయుని చిత్రపటంతో ఊరేగింపు గాంధీపార్కులోని ఆదిభట్ల విగ్రహానికి నివాళులర్పించి తిరిగి లయన్స్‌కమ్యూనిటీ హాల్‌కు చేరింది. ఊరేగింపులో కమిటీ అధ్యక్షులు పి.వి.నర్సింహరాజు, ప్రధాన కార్యదర్శి ఎ.గోపాలరావు, సంగీత కళాశాల ప్రిన్సిపల్ అనురాధా పరుశరామ్, కాళ్ల నిర్మల, బి.హెచ్.సూర్యలక్ష్మి, ఆదిభట్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. దారిపొడువునా దాసు సంకీర్తనలను భాగవతారులు ఆలపించారు. లయన్స్ కమ్యూనిటీహాల్‌లోని వేదికపై ఏర్పాటు చేసిన ఆదిభట్ల చిత్రపటానికి నివాళులర్పించారు. తొలుత హరికథా చూడామణి, సినీనటి పడాల కల్యాణి భాగవతారిణి ఆలపించిన 'సీతాకల్యాణం' హరికథా గానం అలరించింది. ఈ సందర్భంగా సినీనటి పడాల కల్యాణి మాట్లాడుతూ గత నెలలో ఆదిభట్ల విగ్రహం ధ్వంసం చేయటంతో యావత్ హరికథా లోకం తీవ్ర దిగ్భ్రాంతికి గురైందని, ఆయన జయంతోత్సవానికి తిరిగి నూతన విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమానికి సినీనటుడు శివారెడ్డి, యాంకర్ శిల్పాచక్రవర్తి హాజరయ్యారు. ఆరాధనోత్సవ సంఘం శివారెడ్డి, సినీనటి కల్యాణిని సత్కరించింది. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు బవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు బిరుదు ప్రదానం

ఆదిభట్ల ఆరాధనోత్సవాలు సందర్భంగా సోమవారం రాత్రి జరిగే సభా కార్యక్రమంలో సాయి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోలగట్ల వీరభద్రస్వామి తిరుపతి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారిణి జయంతి సావిత్రికి హరికథ చూడామణి బిరుదు ప్రదానం చేయనున్నారు. ఉదయం 10 గంటల నుంచి భాగవతారుల హరికథా గానాలు ఉంటాయి.



సినీనటి కల్యాణిని సత్కరిస్తున్న శివారెడ్డి, గోపాలరావు తదితరులు

చిత్రీకరణ ప్రారంభం



కీర్తనవర్మపై క్లాప్ కొడుతున్న దర్శకులు ఆదిత్య

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరం నారాయణమ్మ మెమోరియల్ ఫిల్మ్ అండ్ టీవీ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో డి.పుష్ప నిర్మాణంలో పి.సి.ఆదిత్య దర్శకత్వంలో యువ సందేశాత్మక చిత్రం చిత్రీకరణ ఆదివారం విజయనగరంలో ప్రారంభమైంది. నెల్లిమర్ల మాజీ ఎంపీపీ చిక్కాల సాంబశివరావు, తెదేపా నాయకులు మానపురం వెంకటరమణ, ఇన్‌స్టిట్యూట్ ఎండీ డి.సూర్యప్రకాష్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవుని పటాలపై దర్శకులు ఆదిత్య తొలి క్లాఫ్ ఇచ్చి షూటింగ్ ప్రారంభించారు. డ్రగ్స్, సోషల్ మీడియా వలలో చిక్కుకున్న యువత ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటుంది, ఎలా బయటపడింది అన్న కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నారు. రెండు నెలలో చిత్ర పూర్తి చేయనున్నామని దర్శకులు ఆదిత్య స్పష్టం చేశారు. ముఖ్యపాత్రల్లో చిక్కాల సాంబశివరావు, కీర్తనవర్మ, ఉషారాణి, మహేష్, అన్నమయ్య, శివ, హరీష్, నటరాజ్ తదితరులుపై కొన్ని సన్నివేశాలు చిత్రీకరించారు.

ఏకీకృత సర్వీసు నిబంధనలు అమలు చేయాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఏకీకృత సర్వీసులు అమలు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర గౌరవాధ్యక్షులు యు.ఎ.నర్సింహం డిమాండ్ చేశారు. ఆదివారం దాసన్నపేట ఉపాధ్యాయ భవనంలో నిర్వహించిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబరు అయిదోతేదీలోగా పదోన్నతులు కల్పించాలన్నారు. నెలవారీ పదోన్నతులు సెప్టెంబరు నుంచి జరిగేటట్లు చూడాలన్నారు. తద్వారా బదిలీ కోరుకుని రిలీవ్‌కాని వారిని ప్రయోజనం కలుగుతుందన్నారు. సీపీఎస్ రద్దుకు తలపెట్టిన మిలీనియం మార్చ్‌కు తమ మద్దతుంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బి.ఎ.జగన్నాథరావు, అధ్యక్షులు జాగాన రామునాయుడు, ప్రధాన కార్యదర్శి వి.ఎస్.వి.ఎస్.శాంతమూర్తి, శ్రీరంగాచార్యులు, కె.మధుసూదనరావు, కొణిశ హరి, ఎస్.రమణ పాల్గొన్నారు.

కోడి రామ్మూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి



మాట్లాడుతున్న రాజా శిఖామణి

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన శరీర సౌష్ఠవదారులు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన కలియుగ భీముడు కోడి రామ్మూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతిభను మెరుగుపర్చుకోవాలని విజయనగరం పోలీస్ శిక్షణ కళాశాల(పీటీసీ) ప్రిన్సిపల్ రాజా శిఖామణి పిలుపునిచ్చారు. విజయనగరం ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం శరీర సౌష్ఠవదారుల సంఘం జిల్లా శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన శరీర సౌష్ఠవదారులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యాయామంతో పాటు ఇతర క్రీడల్లో రాణించేలా ముందుకు వెళితే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. మంచి ఆహారం, క్రమశిక్షణ, నడవడిక ఉంటే కార్పోరేట్ రంగాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని, బౌన్సర్లుగా ఉపయోగపడతారని తెలిపారు. సమావేశంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి శంకరరావు, కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు, ప్రతినిధులు తోట రమేష్, అజయ్, ఆనంద్ పాల్గొన్నారు.



చందాదారుల చెంతకే సేవలు..

- అమల్లోకి ఈఎస్ఐ ప్రయోజనకర పథకాలు
- అవగాహన నిమిత్తం పలు చోట్ల కార్యశాలలు
- విజయనగరం కార్మిక రాజ్య బీమా సంస్థ ప్రబంధకులు శ్రీనివాస్

ఉద్యోగికి ఈఎస్ఐ(కార్మిక రాజ్య బీమా) ముఖ్యం. ఇది ప్రతిఒక్క కార్మిక ఉద్యోగి ప్రాథమిక హక్కు. ఒకప్పుడు ఈఎస్ఐలో ఉన్నా వాటి ప్రయోజనాలు చాలా మందికి తెలియవు. కాని నేడు ఈఎస్ఐ వల్ల ఉపయోగాలు, వాటిని అందిపుచ్చుకోవాల్సిన అవసరం తదితర విషయాలపై అందిరికీ తెలిసేలా కార్మిక రాజ్య బీమా సంస్థ చొరవ తీసుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈఎస్ఐ సేవల గురించి మారుమూల గ్రామాల్లోని ఉన్న వారికి సైతం తెలియజేయాలని సూచించడంతో కార్యశాలలు(వర్కుషాపులు) ఏర్పాటు చేసే ఆలోచనలో నిర్వాహకులు ఉన్నారు. ఈ నేపథ్యంలో విజయనగరం బ్రాంచ్ ఇన్‌ఛార్జి ప్రబంధకులు పెద్దింటి శ్రీనివాసరావుతో న్యూస్‌టుడేతో ముఖాముఖి నిర్వహించింది. సమాధానాలు ఆయన మాటల్లోనే...

–న్యూస్‌టుడే, విజయనగరం రింగురోడ్డు

కొన్ని రంగాల కార్మికులకు ఈఎస్ఐ సేవల గురించి తెలియని పరిస్థితి ఉంది?

వాస్తవానికి ఏ రంగంలో ఉన్న సంస్థ కావొచ్చు. అందులో పనిచేసే ప్రతి ఉద్యోగికి ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాల్సిన బాధ్యత ఉంది. ఈఎస్ఐలో చేరే ప్రతి ఒక్క చందాదారునికి దాని ప్రయోజనాలు తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నాం.

సేవలు పొందాలంటే వ్యయప్రయాసలేనని భావిస్తున్నారు?

ఒకప్పుడు ఈ సమస్య ఉండేదేమో. ఇప్పుడలా లేదు. కేవలం నెలలో ఒక పావుగంట కేటాయిస్తే చాలు అతని ఖాతాకు సంబంధించిన ప్రతి వివరాలు నమోదవుతున్నాయి. 2010 నుంచి ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కార్మికుడు, యాజమాన్యం గాని ఈఎస్ఐ కార్యాలయం చుట్టూ తిరగకుండానే ఖాతాదారులుగా చేరేందుకు అతి తక్కువ సమయంలోనే జరుగుతుంది. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉంటే పని మరింత సులభతరమవుతుంది.

చందాదారుని వాటా లేకుండా సేవలు పొందేందుకు అవకాశం ఉందా..?

రూ.100 నుంచి రూ.137 రోజు కూలి తెచ్చుకునే వేతనదారులకు ఈ అవకాశం కల్పించారు. అతడు తన వాటా చెల్లించాల్సిన అవసరం లేదు. కేవలం ఈఎస్ఐ గుర్తింపు ఉంటే సరిపోతుంది. అయితే యాజమాన్యం మాత్రం అతని చందా చెల్లించాల్సి ఉంది. ఈ పథకం అతి తక్కువ వేతనాలతో జీవించే కార్మిక ఉద్యోగులకు చాలా ప్రయోజనం.

రాజీవ్ గాంధీ శ్రామిక కళ్యాణ్ యోజన్ కార్యక్రమం ఉద్దేశం?

అనివార్య కారణాల వల్ల కంపెనీ మూతపడితే ఈఎస్ఐ చందాదారులుగా ఉన్న ఉద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. మొదటి 12 నెలలు జీతంలో 50శాతం వేతనం నిరుద్యోగ భృతిగా, రెండో ఏడాది మిగిలిన 12 నెలలు 25 శాతం నిరుద్యోగ భృతిగా ఇస్తారు. ఒకప్పుడు అయిదేళ్లు సర్వీసులో ఉండాలన్న నిబంధన ఉండేది. ఇప్పుడు మూడేళ్లకు కుదించారు. ఈ పథకం ఈ ఏడాది నుంచే అమల్లోకి వచ్చింది.

చందాదారుడిగా ఉండాలంటే వేతనం పరిమితి పెంచారు?

ఈ ఏడాది జనవరి నుంచి ఈ వేతన పరిమిత పెంపు అమల్లోకి వచ్చింది. రూ.15 వేలు నుంచి రూ.21వేల వరకు అవకాశం కల్పించారు.

చాలా సంస్థలు గుర్తింపును తీసుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి?

అందుకే ఈ ఏడాది ప్రభుత్వం కొత్త విధానం అమల్లోకి తీసుకొచ్చింది. గతేడాది డిసెంబర్ 20 నుంచి ఈ కార్యక్రమం తీసుకొచ్చారు. ఏ కంపెనీ అయినా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనుకుంటే ఎలాంటి షరతులు లేకుండా ముందుకు రావచ్చునని తెలియజేయడంతో దేశవ్యాప్తంగా 62,464 అన్ని తరహాలకు చెందిన కంపెనీలు ముందుకొచ్చాయి. 70,77, 776 మంది ఈఎస్ఐలో చందాదారులుగా గుర్తింపు పొందారు.

ప్రసూతి సెలవులు పెంచారు, అమలు ఎప్పటి నుంచి?

గతంలో ప్రసూతి సెలవులు 84 రోజులు ఉండేవి. ఇప్పుడు 26 వారాలకు పెంచారు. పూర్తి వేతనం చందాదారునికి అందజేయడం జరుగుతుంది. ఈ ఏడాది జనవరి 20 నుంచి అమల్లోకి ఈ నిబంధన వచ్చింది.



శ్రీనివాసరావు

కార్మికుడు విధుల్లో ఉంటుండగా మృతిచెందిదే కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం పథకం ఉందా?

ఈ పథకం ఈ ఏడాది నుంచే అమల్లోకి వచ్చింది. కార్మికుడు విధుల్లో ఉంటుండగా చనిపోతే కేవలం ఆయన భార్యకు జీవతకాలం వైద్య సదుపాయం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. నెలకు రూ.10 అతితక్కువ ప్రీమియంతో ఈఎస్ఐ ద్వారా వైద్య సేవలు పొందొచ్చు.

జిల్లాలో డిస్పెన్సరీలు ఎక్కడెక్కడ ఉన్నాయి..?

కార్మికులకు వైద్య సేవలందించేందుకు జిల్లాలో గరివిడి, నెల్లిమర్ల, విజయనగరం, బొబ్బిలి, కొత్తవలస, పైడి భీమవరంలో డిస్పెన్సరీలు ఉన్నాయి. ఇవి ప్రభుత్వ ఆధీనంలో నడుస్తాయి.

ప్యానల్ క్లినిక్కుల ఉద్దేశం?

డిస్పెన్సరీలు లేని చోట్ల ప్యానల్ క్లినిక్కుల సేవలు అందుబాటులోకి తీసుకు రావడం జరిగింది. అంటే మారుమూల ప్రాంతాల్లో ఉన్న చందాదారులైనా సేవలు పొందవచ్చు. ప్రభుత్వంతో స్థానికంగా ఉన్న వైద్యులు ఒప్పందం చేసుకొని వైద్య సేవలందించడం ఈ కార్యక్రమం ఉద్దేశం.

జిల్లాలో ఈఎస్ఐ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు ప్రతిపాదన ఎంత వరకు వచ్చింది..?

ఇప్పటికే ఆసుపత్రి పనులు ప్రారంభం కావాలి. అనివార్య కారణాల వల్ల స్థలం అప్పగించలేదు. ప్రస్తుతం ఏయు క్యాంపస్ కొండపై అయిదెకరాలు కేటాయించారు. అంగీకార పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈఎస్ఐ కార్పొరేషన్‌కు అధికారికంగా అప్పగించాల్సి ఉంది. సుమారు రూ.100 కోట్లతో వంద పడకల ఆసుపత్రిని నిర్మించే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉంది.

ఈఎస్ఐ సేవలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేస్తున్నారా?

ఈఎస్ఐ కార్పొరేషన్ ఈ విషయంలో స్పష్టంగా ఉంది. ఈఎస్ఐలో చాలా ఉపయోగాలు ఉన్నాయి..? వాటిపై అవగాహన కలిగి ఉండాల్సిన బాధ్యత చందాదారులకు ఉంది. వర్కుషాపులు విరివిగా నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికల సిద్ధం చేస్తున్నాం. ఈనెల 23న విజయనగరం కార్యాలయంలో యాజమాన్యాలకు, కార్మికులకు అవగాహన కార్యక్రమం ఉంది.

గి.వి. బిల్లుపై కేంద్రమంత్రికి వినతి

కొత్తవలస/ శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జిల్లాకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కార్యరూపం దాల్చడానికి వీలుగా తగిన కృషిచేయాలని కేంద్ర మంత్రి పి.అశోక్‌గజపతిరాజుకు ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి విన్నవించారు. విజయనగరంలోని మంత్రి బంగ్లాలో ఆదివారం కలిసి కొత్తవలస మండలం రెల్లి రెవెన్యూ అప్పన్నదొరపాలెం పంచాయతీలో ఏర్పాటు చేస్తున్న ఈ విద్యాలయానికి సంబంధించిన సమగ్ర నివేదికను అందజేశారు. కేంద్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకుని పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బిల్లు ఆమోదం పొందేవిధంగా బాధ్యత తీసుకోవాలని కోరినట్లు ఎమ్మెల్యే విలేకరులకు చెప్పారు. ఉపాధిహామీ, ఐటీడీఏ నుంచి నిధుల కోసం చేసిన ప్రతిపాదనలకు త్వరితగతిన ఆమోదం లభించేలా చూడమని కోరానని చెప్పారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారని వివరించారు. మంత్రిని కలిసినప్పుడు జడ్పీ ఛైర్మన్ శోభా స్వాతిరాణి, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శోభా హైమావతి, తెదేపా ఎస్.కోట నియోజకవర్గ సమన్వయకర్త కేబీఏ రాంప్రసాద్, విశాఖ డెయిరీ డైరెక్టరు కోళ్ల కాటమయ్య, లక్కవరపుకోట మండల తెదేపా అధ్యక్షులు పెదబాబు ఉన్నారని తెలిపారు.



గి.వి. దస్త్రాన్ని అశోక్‌గజపతిరాజుకి అందజేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి, పక్కన జడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి, ఎమ్మెల్సీ జగదీశ్ తదితరులు

రామతీర్థాన్ని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

రామతీర్థం(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: రామతీర్థం రామాలయాన్ని హైకోర్టు న్యాయమూర్తి టి.రజిని ఆదివారం సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆమెకు దేవాలయం అర్చకులు ప్రత్యేకంగా పూర్ణకుంభంతో ఆహ్వానించారు. దేవాలయం చుట్టూ ప్రదక్షణలు, స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి విశిష్టతను ఆమెకు వివరించారు. అనంతరం దేవాలయ సిబ్బంది ఆమెకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు ఎ.గిరిధర్, శేషమ్మ, మన్నార్ రాజ్‌గోపాల్ దేవాలయం ఈవో రమణ తదితరులు పాల్గొన్నారు.



హైకోర్టు న్యాయమూర్తి రజిని, జిల్లా న్యాయమూర్తి గిరిధర్‌లకు పూర్ణకుంభ స్వాగతం పలుకుతున్న అర్చకులు

ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణ

నరపాం(కొత్తవలస), న్యూస్‌టుడే: కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సోమ, మంగళవారాలు సాఫ్ట్ స్కిల్స్‌పై ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్(ఏపీఐటీఏ) శిక్షణ ఇస్తున్నట్లు ' కళాశాల శిక్షణ-ఉపాధి కల్పన అధికారి డా॥శ్రీనివాస్ అడపా ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ డా॥వి.ఆర్.కె.నరసింహ రాజు సూచించారన్నారు. ఏపీఐటీఏ శిక్షకులు కెన్నిడిబాబు(హైదరాబాద్), సంస్థ ప్రతినిధి కె.శ్వేత, కళాశాల సిబ్బంది సుబ్బలక్ష్మి, నమ్రత కలిసి శిక్షణ ఇస్తారని వివరించారు.

మానవ సేవే మాధవ సేవ

మంగళపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే: మంగళపాలెంలో శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని మచిలీపట్నం వినియోగదారుల ఫోరమ్ ప్రెసిడెంట్ పి.మోహనరావు ఆదివారం సందర్శించారు. కృత్రిమ అవయవాలు తయారు చేస్తున్న విధానం తెలుసుకున్నారు. 13 సంవత్సరాల నుంచి నిరంతరాయంగా ట్రస్ట్ చేస్తున్న సేవలను ఛైర్మన్ రాపర్తి జగదీష్‌కుమార్ ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మోహనరావు మాట్లాడారు. మానవ సేవే మాధవ సేవగా ఎంచుకుని జగదీష్‌కుమార్ దివ్యాంగులకు, వృద్ధులకు చేస్తున్న సేవలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పది మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు, అంధులకు పింఛన్లు, 50 మంది వృద్ధులకు బియ్యం పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడుతున్న మోహనరావు

17,376 మందికి సాక్షరభారత్ పరీక్షలు

జామి, న్యూస్‌టుడే: జిల్లాలో 17,376 మంది నిరక్షరాస్యులు 15వ దశ సాక్షరభారత్ పరీక్షలు రాస్తున్నట్లు జిల్లా వయోజనవిద్య ఉప సంచాలకులు కె.కృష్ణమోహన్ తెలిపారు. ఆదివారం జామి మండలం తానవరం గ్రామంలో నిర్వహిస్తున్న సాక్షరభారత్ పరీక్షల నిర్వహణ తీరును రాష్ట్ర పరిశీలకురాలు బి.పావనితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ దశలో పరీక్షలకు హాజరుకాని వారు, కొత్తగా నమోదైన అభ్యాసకులు కలిపి ఈ దఫా పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. కలెక్టరు ఆదేశాల మేరకు వీటి నిర్వహణ బాధ్యత తమతో పాటు జిల్లా విద్యాశాఖాధికారిణి, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎం.ఇ.ఒ.లు, పంచాయతీ కార్యదర్శులు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీరంతా మండలాల్లో తిరిగి పరీక్షల నిర్వహణ తీరు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. జామి మండలంలో 180 మంది అభ్యాసకులు ఈ పరీక్ష రాస్తున్నట్లు తెలిపారు. ఈయన వెంట మండల సాక్షరభారత్ సమన్వయకర్త వై.వి.సూర్యనారాయణ ఉన్నారు.



తానవరంలో సాక్షరభారత్ పరీక్షలను పరిశీలిస్తున్న కృష్ణమోహన్



ప్రతిభతోనే ఎదుగుదల..: ఈ రంగంలో ఎక్కువమంది ఉన్నారన్న భావన ఉంది. పత్రిభను బట్టే ఎదుగుదల ఉంటుంది. ఇప్పటికీ ఫొటోగ్రఫీలో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నేనీ స్థాయికి రావడానికి తల్లి సరోజ, రచయిత గంటి మురళీ సహకారమే.

- శ్రీనివాసరావు

- అంకితభావంతో పనిచేస్తే ప్రతిభ చూపొచ్చు
- విద్యల నగరి నుంచి చిత్రసీమ వెళ్లిన సహాయ ఛాయాచిత్ర గ్రాహకుడు శ్రీనివాసరావు

వృత్తిని ప్రేమిస్తేనే

సంతృప్తి...

న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

వృత్తిని ప్రేమించాలి. అంకితభావంతో పనిచేస్తే అందులో ఉన్న సంతృప్తి వేరు. మన ప్రతిభను బట్టే ప్రగతి ఉంటుందని శ్రీనివాసరావు నమ్మకం. తన నమ్మకమే ఆయనను ఉన్నత స్థాయికి తీసుకెళ్లింది. సామాన్య కుటుంబంలో పుట్టిన ఆయన చదివింది ఇంటరు. ఉద్యోగాన్వేషణలో విఫలమైనా ఆయన నిరాశ చెందలేదు. చదువుతున్నప్పుడు నేర్చుకున్న ఫొటోగ్రఫీని స్వయం ఉపాధిగా ఎంచుకున్నారు. వృత్తిలో అంచెలంచెలుగా ఎదిగి, సినీ రంగంలో సహాయ కెమెరామెన్ స్థాయికి వెళ్లారు. విజయనగరం చిక్కాల వీధికి చెందిన బుర్రా శ్రీనివాసరావు. ఆయన స్వయంకృషితో ఎదిగిన తీరు ఆదర్శప్రాయం. ఎదిగిన తీరు, ఈ రంగంలో ఉన్న అవకాశాల గురించి ఆయన మాటల్లోనే...

నా నేపథ్యం... : మా తల్లిదండ్రుల పేరు రామారావు, సరోజ. మేం ముగ్గురు అన్నదమ్ములం. నేను రెండో వాడిని. నా భార్య వెంకలక్ష్మి గృహిణి. నా ఇద్దరు కుమారులు యుగేష్, వెంకటేష్ ఫొటోగ్రఫీ వృత్తిలోనే స్థిరపడ్డారు. నాది వీడియోగ్రఫీలో 28 సంవత్సరాల అనుభవం. తొలుత కొత్తపేటలో మూర్తి ఫొటోగ్రాఫర్‌గా చేరి మెలకులు నేర్చుకున్నాను. సుదీర్ఘ అనుభవంతో అవకాశాలు దక్కించుకున్నా.

ఇలా వెళ్లా... : నేను తొలుత 2009లో సంతోషం టీవీ సీరియల్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టారు. 2014లో 33 ప్రేమకథల సినిమా ద్వారా సినీరంగ ప్రవేశం చేశాను. 80 పైగా సాంఘిక నాటకాలు, 38 లఘుచిత్రాలు, మూడు డాక్యుమెంటరీ చిత్రాలు తీశాను. ప్రముఖ సీరియల్ ఛాయాగ్రాహకులు కన్నా వద్ద సినిమాలకు సహాయ కెమెరామెన్‌గా పనిచేశాను. సినిమా కెమెరామెన్ రఘు వద్ద పనిచేసిన అనుభం పొందారు. బాల మురళీకృష్ణ, కె.విశ్వనాథ్, వాణీ జయరాం మణిశర్మ, రాజన్ నాగేంద్ర, వాసూరావు, వేటూరి, పి.వి.శ్రీనివాస్ ప్రముఖుల వద్ద ఫొటోగ్రఫీ చేశారు. ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.మూర్తి, సినీ నటి రమాప్రభలతో సత్కారాలు అందుకున్నాను. జిల్లా స్థాయిలో 2008లో ఉత్తమ ఫొటోగ్రాఫర్ పురస్కారం అందుకున్నారు.



సినీనటి రమాప్రభ చేతులమీదుగా సన్మానం



విద్యార్థుల సమస్యలపై మాట్లాడుతున్న విజయనగరం రెండో పట్టణ సీఐ నర్సింహమూర్తి

రేపటి తరాన్ని

సేవా మార్గంలో నడపాలని..

- అశాంతి అసలు ఉండ కూడదని
- అందుకు సేవకు శ్రీకారం
- విద్యాలయాల దత్తతతో పోలీసుల వినూత్న కార్యక్రమం

పోలీసు అంటే తప్పు చేసేసిన తర్వాత చర్యలు తీసుకోవడం కాదు. ఆ తప్పు జరగకుండా అవసరమైన చర్యలు కూడా తీసుకున్నప్పుడే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయి. అందుకు వారేం చేయాలి...? సమాజంలో భాగం కావాలి. సమస్య ఉన్నచోట పరిష్కారం చూపాలి. అప్పుడే సమాజం ప్రశాంతంగా ఉంటుంది. ఆ దిశగా పోలీసు శాఖ ఇప్పుడిప్పుడే అడుగులు వేయడం ప్రారంభించింది. ఇందులో భాగంగానే దత్తత పేరుతో పాఠశాలలను, వసతి గృహాలను తీసుకొని విద్యార్థులకు దగ్గరవుతున్నారు. క్రమశిక్షణ అంటే ఏమిటి..?, ఏది తప్పు..ఒప్పో విద్యార్థులకు చిన్న వయసు నుంచే తెలియజేస్తే భావి పౌరులయ్యేసరికి వారిలో ఒక అవగాహన ఏర్పడుతుందని పోలీసు శాఖ అభిప్రాయం. విద్య నేర్పే దేవాలయాల్లో సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టి పోలీసుల దత్తత కార్యక్రమంపై ప్రత్యేక కథనం..

న్యూస్‌టుడే, విజయనగరం నేరవార్తా విభాగం

ఉద్దేశం వెనుక..: నేటి బాలలే రేపటి పౌరులు. ప్రతిఒక్కరూ తరగతి గదిలో నుంచే ఎదుగుతారు. తరగతి గదిలో నేర్పించే మానవతా విలువలు, మంచి చెడు, పెద్దల పట్ల గౌరవం, తనకంటే చిన్న పిల్లల పట్ల ప్రేమం, సమాజంపై బాధ్యత, జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు అవసరమైన లక్షణాలు, లక్ష్యాలు, ప్రణాళికలు ఇలా ప్రతీది చిన్న వయసులో నుంచి మొదలైతే..ఆ వ్యక్తి ఉన్నత వ్యక్తిత్వం గల పౌరుడిగా ఎదిగి సమాజానికి ఒక శక్తిగా పరిచయమవుతాడు. మరి పాఠశాలలోనే అశాంతి కలిగేలా పరిస్థితులుంటే రేపటి పౌరుల లోకం ఎలా ఉంటుందో ఊహించవచ్చు. అటువంటి పరిస్థితి నుంచి బయటపడేందుకు తమవంతు ప్రయత్నంగా పోలీసు శాఖ చేపట్టిన దత్తత కార్యక్రమం విజయవంతమైతే రానున్న రోజుల్లో పోలీసులపై ఉన్న అభద్రతా భావం పోయి.. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగమవ్వాలన్న ఆలోచన వస్తుందన్న ఉద్దేశంతో దత్తత కార్యక్రమానికి తెరలేపారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎస్.కోట సీఐ లలిత




నైతిక బాధ్యత గల వ్యవస్థ కోసం : సమాజంపై గౌరవం కలిగిన రేపటి పౌరులను సమాజానికి అందించేది విద్యా వ్యవస్థ. అటువంటి విద్యా వ్యవస్థ హుందాగా, ఉన్నతంగా ఉండాలి. ఉత్తమ, ఉన్నతమైన ఆలోచనలు కలిగిన పౌరులను తయారు చేసే వ్యవస్థగా ఉండాలి. అందుకే చిన్న సమస్యల పరిష్కారానికి తమవంతు ప్రయత్నంగా దత్తత కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పరిసరాల పరిశుభ్రత, మొక్కల నాటడం వల్ల ఉపయోగాలు, ట్రాఫిక్ నిబంధనలు, మానవతా విలువలు, పోలీసులపై ఉన్న అభద్రతా భావం పోవడానికి ఈ కార్యక్రమం చాలా వరకు ఉపయోగపడుతుందన్నది మా అభిప్రాయం.

-జి.పాలరాజు, ఎస్పీ



స్ఫూర్తిదాయకమైన కార్యక్రమం: ప్రభుత్వ విద్యా సంస్థలను దత్తత తీసుకోవడం శుభపరిణామం. చాలా సమస్యలు పరిష్కారమవుతాయి. ఒక్క మాటలో చెప్పాలంటే బాల్య వివాహాలు తగ్గుముఖం పడతాయి. అభద్రతా భావంతో ఉండే విద్యార్థుల్లో ఒక ధైర్యాన్ని నింపేందుకు పోలీసు శాఖ తమ వంతు బాధ్యతగా ముందుకు వెళ్తున్నందుకు స్వాగతించాలి

-కేసలి అప్పారావు, సీడబ్ల్యూసీ చైర్మన్



ధైర్యం, నమ్మకం వస్తుంది: పోలీస్ శాఖ విద్యా సంస్థలు దత్తత తీసుకోవడం వల్ల కొన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుందని ఆశిస్తున్నాం. చదువు నేర్పిన విద్యాలయాలకు సేవ చేసేందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. విద్యాలయాల్లో ఉన్న సమస్య ఏమిటో వారికి తెలుస్తాయి. ఇంతవరకు గురువులు, తల్లిదండ్రులు, విద్యార్థులతో ముందుకు వెళ్లడం జరిగేది. ఇప్పుడు పోలీసుల జత కలిశారు. అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

-బి.శివప్రసాద్, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ సంఘం మీడియా కన్వీనరు

ప్రాధాన్యత ఇవ్వాల్సిన అంశాలు : విద్యా సంస్థలను దత్తత తీసుకోవడమంటే లాఠీ పట్టుకొని వాటిపై పెత్తనం చేయడం కాదు. వాటికి సేవ చేయాలి. అందులో ఉన్న ప్రతి ఒక్కరిని సేవామార్గంలో నడిపించాలన్న ప్రధానమైన ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వ వసతి గృహాలు, విద్యా సంస్థలను ఆయా స్టేషన్ల పరిధిలో ఉన్న ఎస్సైలు, సీఐలు తీసుకోవాలి. ఉపాధ్యాయులతో, తల్లిదండ్రులతో, విద్యార్థులతో సమావేశమవ్వాలి. అక్కడ ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకోవాలి. వారి పరిధిలో ఉన్న వాటికి పరిష్కారం అక్కడ చేయవచ్చు. లేదా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపొచ్చు. అందులో భాగంగా విద్యాబోధన ఎలా సాగుతుంది..?, భోజనం ఎలా ఉంటుంది...? వసతి గృహాల్లో పరిస్థితి ఏమిటి..?, విద్యార్థులకు ఏం కావాలి..? ఏ మౌలిక సదుపాయాలు కల్పించాలి వంటి అంశాలపై దృష్టిసారించనున్నారు. ఓ వైపు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతూనే మరోవైపు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంటుంది.

వెలుగులోకి కొన్ని నిజాలు : పోలీసు వస్తున్నాడంటే తప్పు చేసిన వారికి వణుకు..తప్పు చేయని వారికి ఏదో తెలియని ఆందోళన సహజం. మరి అదే పోలీస్ నేరుగా వచ్చి మీ సమస్యలు ఏమిటి.? నేను పరిష్కరిస్తానంటే ఇంకేముంది. అభద్రతా భావంతో బతికే జీవులకు కాసింత ధైర్యం వచ్చినట్లే. ఒక శక్తి తమ దగ్గర ఉంటే.. ఏ నీడా పడదులే అన్న దీమా, భరోసా కనిపిస్తుంది. దత్తత కార్యక్రమంలో విద్యా సంస్థల్లోకి పోలీసులు అడుగు పెట్టేసరికి కొన్ని అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. భవిష్యత్తులో మరికొన్ని విషయాలు సభ్య సమాజానికి తెలిసేలా బయటకు వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు.

- విజయనగరం పట్టణ సీఐ చంద్రశేఖర్ తహశీల్దారు కార్యాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ బధిర పాఠశాలను దత్తత తీసుకున్నారు. విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులతో మమేకమయ్యారు. విద్యాబోధన ఎలా జరుగుతుందో పరిశీలించి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఏ సమయంలో ఏ కష్టమొచ్చినా తన దృష్టికి తీసుకు రావచ్చునని వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు.
- ఎస్.కోటలో ఎస్సైలు అబ్దుల్ మారూఫ్, నరేష్ ఎస్‌కోటలో గల ప్రభుత్వ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. వసతి గృహం విద్యార్థుల కాళ్లకు పాదరక్షలు లేక ఇబ్బందులు పడుతున్నట్లుగా వారి దృష్టికి రాగా వెంటనే అందరికీ పాదరక్షలు సమకూర్చారు.
- కొత్తవలస సీఐ బి.లలిత వియ్యంపేట ఏపీ రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఇటీవల ఇక్కడ విద్యార్థులు ఈ కళాశాల నుంచి పరారైనందున విద్యార్థినులతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. సమస్యలేమిటో అడిగి తెలుసుకున్నారు. జీవితంలో పైకి వచ్చేందుకు కొన్ని జాగ్రత్తలు, సూచనలు చేశారు.
- పాచిపెంట ఎస్సై ఎ.సన్యాసినాయుడు వేటగానివలస గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను దత్తత తీసుకున్నారు. సమస్యల పరిష్కారంలో భాగంగా విద్యార్థులకు ఫ్యాన్లు ఇవ్వనున్నారు. విద్యుదీకరణలో భాగంగా విద్యుత్తు దీపాలు ఇవ్వనున్నారు. తాగునీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఇప్పటికే విద్యార్థులకు క్రీడా కిట్లు పంపిణీ చేశారు.
- కురుపాం ఎస్సై బాలాజీరావు కురుపాం జడ్పీ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకున్నారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో మమేకమై విద్యార్థులు ఎలా క్రమశిక్షణతో మెలగాలో, ఉన్నత స్థాయికి చేరుకునేందుకు అవసరమైన ప్రణాళికలు గురించి వివరించారు. అక్కడితో ఆగకుండా అందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తానని, ఎప్పుడైనా తన చరవాణి నంబరుకు ఫోన్ చేసి విషయం చెబితే రంగంలోకి దిగుతానని భరోసా ఇచ్చారు.
- సాలూరు మండలం బొడ్డవలస గ్రామంలోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల, కళాశాలను సాలూరు సీఐ సంజీవిరావు దత్తత తీసుకున్నారు. వసతి గృహాల డార్మిటరీలకు రంగులు వేయించారు. పాఠశాల ప్రాంగణంలో తుప్పలు తీయించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. దాదాపు 300 మందికి పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.
- జిల్లా కేంద్రంలో రెండో పట్టణ సీఐ ఇ.నర్సింహమూర్తి ఫూల్‌బాగ్ ఆదర్శ పాఠశాలను దత్తత తీసుకున్నారు. విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలు ఏమిటని..? అడిగి తెలుసుకున్నారు. శివారు ప్రాంతంలో ఉండటం వల్ల భద్రతాపరంగా కొంచెం ఇబ్బందిగా ఉందని కొంతమంది విద్యార్థినులు ఆయన దృష్టికి రాగా, ఆ పాఠశాల పరిసర ప్రాంతాల్లో నిఘాను పెంచారు.
- రామభద్రపురం ఎస్సై డీడీ నాయుడు మండలంలోని రొంపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను దత్తత తీసుకున్నారు. పాఠశాలలో తీవ్రమైన నీటి కొరత ఉన్నట్లు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎస్సై దృష్టికి తీసుకు రాగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈతో మాట్లాడి కొత్తగా బోరును తవ్వించేందుకు అవసరమైన అంచనా వ్యయం వేయించి వెంటనే ఇవ్వాలని సూచించారు.



- ప్రో కబడ్డీకి జిల్లా నుంచి ఎంపికైన జ్యోతి వర ప్రసాద్

మనకీ ఉందో

కబడ్డీ తేజం...

జాతీయస్థాయిలో క్రికెట్ తర్వాత అంతటి ప్రాధాన్యం సంతరించుకున్న ఆట ప్రో కబడ్డీ... కొంతకాలంగా దేశంలో ఈ ఆటకు అభిమానులు అధిక సంఖ్యలో ఉంటునానరు. అటువంటి ఆటలో మనోళ్లు ఉంటే బాగుండుననే తెలుగు ప్రజల ఆకాంక్ష ఇప్పటికీ నెరవేరింది... కబడ్డీ అనగానే గుర్తుకొచ్చే ప్రాంతాల్లో విజయనగరం ఒకటి. ఇటువంటి గడ్డ నుంచి ఓ యువకుడు ప్రో కబడ్డీలోకి అడుగు పెట్టాడు. తెలుగు టైటాన్స్ జట్టులో ప్రవేశించి ప్రతిభ చూపుతున్నాడు. అతనెవరో... ఎలా అర్హత పొందాడో చదివేయండి...

న్యూస్‌టుడే, విజయనగరం క్రీడలు

నెల్లిమర్ల థామస్‌పేట గ్రామానికి చెందిన పాండ్రంకి కోటేశ్వరరావు, లలిత కుమారుడు జ్యోతి వరప్రసాద్. తల్లిదండ్రులు చేపల వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తండ్రి కోటేశ్వరరావు ఒకప్పుడు కబడ్డీ క్రీడాకారుడు కావడంతో కుమారుడిని ఆ దిశగా ప్రోత్సహించారు. ప్రసాద్ వ్యాయామ ఉపాధ్యాయ శిక్షణ తీసుకొని తనలోని ఆటకు మరింత పదును పెట్టాడు. పదో తరగతి వరకు ప్రసాద్ ఫుట్‌బాల్‌లో రాష్ట్రస్థాయిలోను రాణించాడు. ఇంటర్‌లోకి ప్రవేశించిన తర్వాత కబడ్డీపై ఆసక్తిని పెంచుకొని అందులోకి దిగాడు. రాష్ట్రస్థాయిలో రెండు సార్లు, జాతీయస్థాయిలో ఒకసారి, విశ్వవిద్యాలయ స్థాయిలో ఒకసారి ఆడి అత్యుత్తమ ఆటగాడిగా చిన్న వయసులోనే మన్ననలు పొందాడు.

అభినందనల వర్షం...: ప్రసాద్ ఎంపికపై హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేసింది. కబడ్డీ సంఘ ఛైర్మన్ అప్పసారి రంగారావు దొర మాట్లాడుతూ కబడ్డీ అంటే ముందుగా స్మరించుకోవాల్సింది కబడ్డీ పితామహుడు వై.భగవాన్ దాస్ అని, అలాంటి మహానీయుడు వద్ద శిష్యరికం చేసి దేశంలో కబడ్డీలో మొట్టమొదటి ద్రోణాచార్య అవార్డు సాధించి.. ప్రస్తుతం ప్రో కబడ్డీ లీగ్ పోటీలు ఆర్గనైజింగ్ కమిటీలో ముఖ్య భూమిక పోషిస్తున్న జిల్లా వాసి ఇజ్జపురెడ్డి ప్రసాద్‌కి జిల్లా వాసులంతా అభినందనలు తెలియజేయాల్సిన అవసరముందన్నారు. ఈ రోజు జిల్లా నుంచి వరప్రసాద్ తెలుగు టైటాన్స్ జట్టుకు ఎంపిక ఆనందంగా ఉందన్నారు.



ఎంపిక ఇలా...: 20 ఏళ్ల లోపు వర్ధమాన ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవకాశమివ్వాలనే ఉద్దేశంతో దేశంలో ముఖ్య పట్టణాల్లో ఎంపికలు నిర్వహించి ప్రతిభ, శారీరక సామర్థ్యం కలిగి ఉన్న క్రీడాకారులను ఎంపిక చేయాలని ప్రో కబడ్డీ కమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖ పోర్టు స్టేడియంలో ఎంపికలు నిర్వహించి అందులో 12 మందిని ఎంపిక చేసి గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లో పది రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో దేశం మొత్తం మీద వందల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు 120 మందిని ఎంపిక చేసి నెల రోజులు ముంబైలో మళ్లీ శిక్షణ ఇచ్చారు. మన రాష్ట్రం తరపున నలుగురు అర్హత సాధించగా, విజయనగరం నుంచి పాండ్రంకి జ్యోతి వర ప్రసాద్ ఒకరు. ● 2017 జులై 28వ తేదీ నుంచి అక్టోబరు 28వ తేదీ వరకు దేశంలో పట్టణాల్లో 'స్టార్ స్పోర్ట్స్, అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రో కబడ్డీ సీజన్-5లో తెలుగు టైటాన్స్ జట్టు తరపున క్రీడాకారుడు పాండ్రంకి జ్యోతి వరప్రసాద్ ఎంపికయ్యాడు. అతని వ్యక్తిగత శిక్షకులు, నెల్లిమర్ల సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల వ్యాయామ అధ్యాపకులు బొమ్మన రామారావు.

నాడు



నేడు



విజయనగరం పట్టణంలో పురపాలిక కార్యాలయం ముందు అధ్వానంగా ఉండటంతో నిత్యం ఇటుగా వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీనిపై కథనం ప్రచురించడంతో అధికారులు స్పందించారు. నేడు రహదారిపై సమస్య లేకుండా చేశారు. ఇప్పుడు అటువైపు ఆనందంగా ప్రయాణం సాగించొచ్చు.

నాడు



నేడు



పట్టణంలో రైల్వే స్టేషన్ నుంచి అడ్డదారి గుండా ప్రయాణికులు ప్రయాణం చేసి ప్రమాదాలు గురయ్యేవారు. దీనిపై కథనం ప్రచురితం కావడంతో అడ్డుగా గోడ నిర్మించారు. దీంతో ప్రమాదాలు నివారించగలిగారు అధికారులు.

ఇప్పుడు హాయిగా....

విజయనగరం పట్టణంలో ప్రజల సమస్యలపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించారు. పట్టణంలో అధిక జనాభా ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలపై చిత్రాలను ప్రచురితమయ్యాయి. ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూపించడం జరిగింది. అధికారులు వెంటనే మేల్కొని సమస్య పరిష్కారానికి దారిచూపించారు.

– న్యూస్‌టుడే, గంటస్తంభం

'సిరి' దక్కిన వేళ...!

ఉత్తరాంధ్ర ప్రజల కల్పవల్లి పైడితల్లి అమ్మవారి పండగలో భాగంగా సిరిమాను అధిరోహించటం పూర్వజన్మ సుకృతం. అటువంటి సిరిమానును అధిరోహించే పూజారిని భక్తులు పైడితల్లిగా భావిస్తారు. ఉత్సవాల్లో ప్రధానమైనదీ ఘట్టం. అటువంటి సిరిమాను అధిరోహించే అవకాశం ఈ ఏడాది బైరాగినాయుడు కుమారుడు బంటుపల్లి వెంకటరావుకు దక్కింది. చరిత్ర ప్రకారం తొలిసారిగా పతివాడ అప్పలనాయుడు సిరిమాను అధిరోహించారు. ఆయన అనంతరం తన కుమారుడు లక్ష్మునాయుడు, లక్ష్మునాయుడు కుమారుడు జోగినాయుడికి అవకాశం వచ్చింది. తర్వాత బంటుపల్లి వంశానికి వరించింది. వరుసగా బంటుపల్లి సూర్యనారాయణ, వెంకటయ్యానాయుడు అనంతరం బైరాగినాయుడు సిరిమాను అధిరోహించారు. బైరాగినాయుడు 1980 నుంచి 2004 వరకు ఏకధాటిగా 24 ఏళ్లు సిరిమాను అధిరోహించారు. ఇతనికి ముందు తేనేటి నారాయణరావు సిరిమాను ఎక్కగా తిరిగి 2005లో బైరాగినాయుడు అల్లుడు తేనేటి శ్రీనివాసరావుకు వచ్చింది. అనంతరం 2006 నుంచి 2008 వరకు తిరిగి బైరాగినాయుడు మూడేళ్ల పాటు సిరిమాను ఎక్కే అవకాశం కలిగింది. బైరాగినాయుడు తరువాత 2009 నుంచి 2016 వరకు నాయుడు మేనల్లుడు తాళ్లపూడి భాస్కరరావు సిరిమాను అధిరోహించగా ఈయన పదవీ కాలం ఈ ఏడాదితో పూర్తి కావడంతో మళ్లీ బంటుపల్లి వంశానికి అవకాశం వచ్చింది.

–న్యూస్‌టుడే, కంటోన్మెంట్



బంటుపల్లి వెంకటరావు



TENTH English

ప్రతిభ

It goes without saying that language is the dress of thought. As such, we express our feelings and thoughts through words. The words we use in a sentence need to be precise, accurate and forceful. So to say, prepositions are such forceful, nay powerful words which govern the entire sentence. Therefore, a thorough practice of using correct prepositions is needed for the learner.

Nithin is fond *of* eating..

PREPOSITIONS

A Preposition is a word such as in, on, at or beside that is used before a noun or a noun phrase or a pronoun to show a link with another word or phrase.

★ Study the prepositions under lined in the following sentences:

1. Vaccination protects us <u>from</u> many diseases.
2. A man is known <u>by</u> the company the keeps.
3. Foundation of a house lies <u>below</u> the ground level.
4. Srinidhi has no appetite <u>for</u> sweets.

The words from, by, below and for are prepositions.

Kinds Of Prepositions

Prepositions have different functions: to indicate time, place, movement, direction, means, manner, purpose, source, concession, etc.

Examples: 1. The train arrived <u>on</u> time. (Time)
2. I met Sahithi <u>at</u> the theatre. (Place)
3. Shirisha went to the market <u>for</u> fruits. (Purpose)
4. Rishita drove <u>along</u> the main road in a hurry. (Direction)

A. Simple Prepositions: in ★ on ★ at ★ to ★ for ★ from ★ of ★ off out ★ by ★ till ★ with ★ through, etc.

Study the following sentences and observe the prepositions used in each sentence and note the function of the prepositions given in the brackets.

1. Vaishnavi waited for the doctor <u>till</u> he returned. (Time)
2. Naveen left Boath <u>for</u> Dubai. (Place)
3. <u>Inspite of</u> the hurdles, Kavya succeeded in her efforts. (Concession)

B. Compound Prepositions

about ★ above ★ across ★ along ★ amidst ★ among ★ around ★ before ★ behind ★ below ★ beneath ★ beside ★ between ★ beyond ★ inside ★ out side ★ within ★ with out

Examples: 1. A narrow path ran in <u>between</u> the two houses.
2. The moon moves <u>around</u> the Earth.
3. <u>Inside</u> the box was a diamond studded watch.
4. I cannot allow the work to continue <u>beyond</u> the end of December.

Exercise - 1

✪ *Fill in the blanks with suitable Simple Prepositions.*

1. Nithin is fond .... eating sweets.
2. English is quite different .... Telugu.
3. Malavika fell ... her bicycle and broke her leg.
4. Ashwini drove her car .... the side gate.
5. I'll return your book .... a week.

Exercise - 2

✪ *Fill in the blanks with suitable Compound prepositions.*

1. Apple and banana are .... the most popular fruits.
2. Moiz usually sits .... Saikumar in the class.
3. There is something special .... our Headmaster.
4. A new bridge is being built .... the river.
5. She looks nice .... make-up.

C. Compound Prepositional Phrases

Compound Prepositional Phrases consist of two or more words, such as due to, because of, together with, etc,

Examples:

1. The rowdy was arrested <u>according to</u> IPC 420.
2. I cannot see the film because a tall man is sitting <u>infront of</u> me.
3. Vijayendra Prasad goes to school <u>along with</u> Vamsi Krishna daily.
4. Ring the alarm bell <u>in case of</u> emergency.

✪ *Study the following compound Prepositional Phrases and note the meanings given to each of them*

Comp.Prep.Phrases	Meanings
along with	together with
on account of	because of
by means of	through the agency of
apart from	separate from
ahead of	earlier than something/ somebody
in front of	located before
in place of	as a substitute for
inspite of	disregarding the difficulty
in case of	in the event of
by way of	via
due to	on account of
for the sake of	for the good of
in addition to	added to
in accordance with	in agreement with

Examples: The thief entered the house <u>by means of</u> a broken window.
2. Shruthi attends special classes on Sundays <u>in addition to</u> regular practice.
3. We postponed our trip to Ramoji Film City <u>due to</u> bad weather.
4. <u>Inspite of</u> being rich, my neighbour is not happy.

Exercise - 3

✪ *Fill in each blank with the correct Compound Prepositional Phrases from those given under each sentence.*

1. .... his injury, Umesh will play in Sunday's match.
a) Due to b) For the sake of c) In spite of
2. He sent me some flowers .... an apology.
a) by way of b) in case of c) apart from
3. Is there parking space .... the hotel?
a) ahead of b) in front of c) along with
4. She lost her way when she went into the jungle .... firewood.
a) for the sake of b) in addition to
c) in search of

Answers

Ex-1: 1) of 2) from 3) off 4) through 5) in
Ex-2: 1) among 2) beside 3) about 4) across 5) without
Ex-3: 1-c 2-a 3-b 4-c.



రచయిత
డి.నారాయణ,
విషయ నిపుణులు

జనరల్ స్టడీస్

ఫిజిక్స్

గాలిలో ధ్వని వేగం దేనిపై ఆధారపడదు?

1. ఒక వాహనం తన ప్రయాణ దూరంలోని మూడు సమ దూరాలను వరుసగా 80, 60, 30 కి.మీ. / గంట వేగంతో ప్రయాణిస్తే దాని సగటు వేగం ఎంత? (కి.మీ./గంటల్లో)
1) 60 2) 50 3) 48 4) 24

2. ఖగోళశాస్త్రంలో 'పార్‌సెక్' దేనికి ప్రమాణం?
1) దూరం 2) కాలం 3) వేగం 4) పౌనఃపున్యం

3. ట్రాన్స్‌ఫార్మర్ మార్చలేని AC విద్యుత్‌కి సంబంధించిన అంశం?
1) వోల్టేజీ 2) కరెంట్ 3) పౌనఃపున్యం 4) పైవన్నీ

4. భూస్థావర (జియోస్టేషనరీ) ఉపగ్రహం భూమి కేంద్రం నుంచి సుమారు ఎంత ఎత్తులో ఉంటుంది?
1) 36000 కి.మీ. 2) 6,400 కి.మీ.
3) 21,000 కి.మీ. 4) 42,400 కి.మీ.

5. రేడియో రిసీవర్లలో ఉపయోగించే వలయం ఏది?
1) శుద్ధ నిరోధ వలయం 2) LC - ట్యాంక్ వలయం
3) శుద్ధ ప్రేరక వలయం
4) శుద్ధ కెపాసిటర్ వలయం

6. టెఫ్లాన్ పూత పూసిన లోహ పరికరాలను ఉపయోగించి అధిక వోల్టేజీ విద్యుత్ ప్రసారాలను నిలిపివేయకుండానే వాటిని తీసుకుని వెళ్లే తీగలను ముట్టుకుంటారు. ఎందుకంటే టెఫ్లాన్ ఒక...
1) విద్యుత్ బంధకం 2) అర్ధ వాహకం
3) విద్యుత్ వాహకం 4) అతివాహకం

7. గాలిలో ధ్వని వేగం దేనిపై ఆధారపడదు?
1) పీడనం 2) ఆర్ద్రత
3) గాలి (పవన) వేగం 4) ఉష్ణోగ్రత

8. **ప్రతిపాదన (A):** పాలీవినైల్ క్లోరైడ్‌తో తయారైన రెయిన్ కోట్లను వర్షం నీరు తడపదు.
కారణం (R): పాలీవినైల్ క్లోరైడ్, నీటి మధ్య స్పర్శ కోణం 90° కంటే ఎక్కువ.
1) A, R రెండూ సరైనవి. A కి R సరైన వివరణ.
2) A, R రెండూ సరైనవి. A కి R సరైన వివరణ కాదు.
3) A, R రెండూ సరైనవి కావు.
4) A సరైంది. కానీ, R సరైంది కాదు.

9. శక్తి నిత్యత్వ నియమానికి ప్రతిరూపం -
1) లెంజ్ నియమం
2) ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం
3) కిర్కాఫ్ రెండో నియమం 4) పైవన్నీ

10. శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
1) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను చేరిన వాయువు ఘన పరిమాణం శూన్యం అవుతుంది.
2) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను చేరిన వాయువు పీడనం శూన్యం అవుతుంది.
3) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను పొందడం అసాధ్యం.
4) పైవన్నీ సరైనవే

11. కేంద్రక బలాలు....
1) ఆకర్షణ బలాలు 2) స్వల్ప అవధి బలాలు
3) అత్యంత బలమైన బలాలు 4) పైవన్నీ

12. రాకెట్ ఏ సూత్రం ఆధారంగా పని చేస్తుంది?
1) ద్రవ్యరాశి నిత్యత్వ నియమం
2) శక్తి నిత్యత్వ నియమం
3) ద్రవ్యవేగ నిత్యత్వ నియమం 4) పైవన్నీ

13. ఉష్ణశక్తిని విద్యుత్‌శక్తిగా మార్చేది ఏది?
1) థర్మోకపుల్ 2) ఎలక్ట్రిక్ హీటర్
3) ఎలక్ట్రిక్ బల్బు 4) ఫొటో సెల్

14. స్వేచ్ఛగా కిందపడే వస్తువు...
1) మొత్తం యాంత్రిక శక్తి స్థిరం
2) స్థితిజ శక్తి క్రమంగా పెరుగుతుంది
3) గతిజ శక్తి క్రమంగా పెరుగుతుంది
4) 1, 3



రచయిత
డి. అనంత రామకృష్ణ
విషయ నిపుణులు

15. ఎత్తయిన ప్రదేశం (విమానం) నుంచి చూస్తే ఇంద్రధనస్సు ఏ ఆకారంలో కనిపిస్తుంది?
1) అర్ధ వృత్తం 2) వృత్తం
3) పరావలయం 4) ఏదీకాదు

16. 40°C వద్ద ఉన్న 500 మి.లీ. నీటిని అంతే పరిమాణంలో, 70°C వద్ద ఉన్న నీటికి కలిపితే ఫలిత ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) 110° C 2) 55°C 3) 40°C 4) 65°C

17. ఒక వ్యక్తికి సరైన దృష్టి కోసం డాక్టర్ +2D కటకం వాడమని సలహా ఇచ్చారు. అది ఏ రకమైన కటకం? దాని నాభ్యాంతరం ఎంత?
1) కుంభాకార, 100 సెం.మీ.
2) పుటాకార, 10 సెం.మీ.
3) కుంభాకార, 50 సెం.మీ.
4) పుటాకార, 50 సెం.మీ.

18. కాంతి విరళ యానకం నుంచి సాంద్రతర యానకంలోకి ప్రసరిస్తే, దాని తరంగదైర్ఘ్యం (λ), పౌనఃపున్యం (υ) విలువలు ఏ విధంగా ఉంటాయి?
1) λ, υ రెండూ పెరుగుతాయి
2) λ పెరుగుతుంది, υ స్థిరం
3) λ తగ్గుతుంది, υ స్థిరం
4) λ, υ రెండూ తగ్గుతాయి

19. వస్తువు గతిజ శక్తి వేటిపై ఆధారపడుతుంది?
1) ద్రవ్యరాశి, ఎత్తు 2) వేగం, కాలం
3) ఎత్తు, త్వరణం 4) ద్రవ్యరాశి, వేగం

20. సమ వేగంతో వెళ్లే వస్తువు ....
1) చలన దిశ స్థిరం, వడి అస్థిరం
2) వడి స్థిరం, చలన దిశ అస్థిరం
3) వడి, చలన దిశ రెండూ అస్థిరం
4) వడి, చలన దిశ రెండూ స్థిరం

21. మానవుడి గుండె సగటున నిమిషానికి 75 సార్లు కొట్టుకుంటుంది. అయితే దాని స్పందన పౌనఃపున్యం ఎంత? (హెర్ట్జ్‌లలో)
1) 1.25 2) 3.25 3) 4.25 4) 2.25

22. R నిరోధం ఉన్న n నిరోధాలను సమాంతరంగా కలిపితే, ఫలిత నిరోధం...
1) nR 2) n^2 R 3) $\frac{R}{n^2}$ 4) $\frac{R}{n}$

23. వర్షాకాలంలో రోడ్లపై నూనె పొరలు రంగుల్లో కనిపించడానికి కారణం?
1) ధ్రువణం 2) వ్యతికరణం
3) పరిక్షేపణం 4) విక్షేపణం

24. పౌనఃపున్య మాడ్యులేషన్‌లో (FM) వాహక తరంగం పౌనఃపున్యం దేనికి అనుగుణంగా మారుతుంది?
1) సంకేత తరంగ తక్షణ పౌనఃపున్యం
2) సంకేత తరంగ తక్షణ దశ
3) సంకేత తరంగ తక్షణ కంపన పరిమితి
4) సంకేత తరంగ తక్షణ వేగం

25. నక్షత్రం నుంచి వెలువడే కాంతి క్రమంగా ఎరుపు రంగుకి మారితే, అది దేన్ని సూచిస్తుంది?
1) నక్షత్రం భూమి వైపు రావడాన్ని
2) నక్షత్రం విరామ స్థితిలో ఉండటాన్ని
3) నక్షత్రం భూమికి దూరంగా వెళ్లడాన్ని
4) నక్షత్రం ఉష్ణోగ్రత క్రమంగా తగ్గడాన్ని

జవాబులు

1-3	5-2	9-4	13-1	17-3	21-1	25-3
2-1	6-1	10-4	14-4	18-3	22-4	
3-3	7-1	11-4	15-2	19-4	23-2	
4-4	8-1	12-3	16-2	20-4	24-1	

కరెంట్ అఫైర్స్

ప్రతిభ



క్రీడలు టెస్ట్ సిరీస్ నెగ్గిన భారత్ ఆగస్టు 14

శ్రీలంకలో శ్రీలంకతో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా 3-0 తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా శిఖర్ ధావన్ నిలిచాడు.

జీవించదగిన అత్యుత్తమ నగరం ఏది..?

జాతీయం

ఆగస్టు 13: కీలక బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బాధ్యతలు చేపట్టిన మూడు వారాల్లో ఆరు కీలక బిల్లులపై సంతకాలు చేశారు. ఆయన ఆమోదం లభించడంతో ఇకపై అవి చట్టాలుగా రూపుదాల్చనున్నాయి.

★ బ్రిటిష్ కాలంనాటి రెండు చట్టాల స్థానంలో రూపొందించిన ది అడ్మిరాలిటీ (పరిధి, మారిటైమ్ క్లెయిమ్‌ల చెల్లింపు) బిల్లు; బాలల ఉచిత, నిర్బంధ విద్యాహక్కు (సవరణ) బిల్లు; జమ్మూ-కశ్మీర్‌కు వర్తించే గణాంకాల సేకరణ (సవరణ) బిల్లు; ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం) బిల్లు; నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (సవరణ) బిల్లు; ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ బిల్లులపై రామ్‌నాథ్ సంతకాలు చేశారు.

ఆగస్టు 14: భారతీయ భాషల్లో గూగుల్ వాయిస్ సెర్చ్

టెక్నాలజీ దిగ్గజ సంస్థ గూగుల్ తన వాయిస్ సెర్చ్ ఫీచర్‌కు కొత్తగా 8 భారతీయ భాషలను జోడించింది. ఇప్పటి వరకు హిందీ, ఇంగ్లిష్ భాషల్లోనే గూగుల్ వాయిస్ సెర్చ్ సౌలభ్యం అందుబాటులో ఉంది. ఇప్పుడు తెలుగు, బెంగాలీ, మలయాళం, తమిళం, గుజరాతీ, కన్నడ, మరాఠీ, ఉర్దూ భాషల్లోనూ దీన్ని అందించనున్నామని సంస్థ తెలిపింది.

★ గూగుల్ యాప్‌లో వాయిస్ సెట్టింగ్స్‌లో కావాల్సిన భాషను ఎంచుకోవాలని సూచించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 149 భాషలకు ఈ వెసులుబాటు ఉంది.

ఆగస్టు 15: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేశవ్యాప్తంగా 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ఆధార్ నుంచి అంతరిక్షం దాకా అన్ని అంశాలను స్పృశించారు.

★ 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే 2022 నాటికి ప్రతి పేద వ్యక్తికి పక్కా ఇల్లు నిర్మించేలా పని చేయాలని పిలుపునిచ్చారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీ అమలు, నల్లధనంపై కొరడా సహా తన ప్రభుత్వం చేపట్టిన అనేక సంస్కరణలు, పథకాలను ప్రస్తావించారు. స్వాతంత్ర్య సాధన కోసం 'భారత్ చోడో' అని నినదించినట్లు ఇప్పుడు 'భారత్ జోడో' నినాదంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

★ సమష్టి సంకల్ప శక్తి ద్వారా 2022 నాటికి స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేసే దిశగా నవభారతాన్ని ఆవిష్కరించాలని మోదీ పేర్కొన్నారు.

★ ప్రధాని హోదాలో మోదీ చేసిన నాలుగు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల్లో ఇదే అత్యంత చిన్న ప్రసంగం (సుమారు 56 నిమిషాలు) కావడం విశేషం.

ఆగస్టు 16: రికార్డు స్థాయిలో ఆహారధాన్యాల ఉత్పత్తి

గత జూన్‌తో ముగిసిన 2016-17 పంట సంవత్సరంలో దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 27.56 కోట్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అంచనా వేసిన దానికంటే 20.30 లక్షల టన్నులు అధిక దిగుబడి వచ్చినట్లు పేర్కొంది.

★ 2015-16 (జులై - జూన్)లో 25.17 కోట్ల టన్నుల దిగుబడి వచ్చింది. 2013-14 లో వచ్చిన 26.50 కోట్ల టన్నుల దిగుబడే ఇంతవరకు రికార్డు.

★ వరి దిగుబడులు 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు, గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, తృణధాన్యాలు 3.85 కోట్ల టన్నుల నుంచి 4.41 కోట్ల టన్నులకు, పప్పుధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగాయి.

★ కంది, మినపప్పుల దిగుబడులు చాలా బాగుండటం గమనార్హం. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది.



ఆగస్టు 17: అమెరికా నుంచి అపాచీ హెలికాప్టర్లు

సైన్యం కోసం అమెరికా నుంచి ఆరు అధునాతన అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు రక్షణ మంత్రి అరుణ్ జైట్లీ అధ్యక్షతన దిల్లీలో సమావేశమైన రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) ఆమోదం తెలిపింది. రూ. 4,168 కోట్ల విలువైన ఈ ప్రతిపాదన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంది. దీనికి తోడు అధునాతన గ్రిగోరివిచ్ శ్రేణి స్టెల్త్ యుద్ధనౌకలకు రూ. 490 కోట్లతో రెండు జోర్యా గ్యాస్ టర్బైన్ ఇంజిన్లు కొనుగోలు చేయడానికి కూడా డీఏసీ ఆమోదం తెలిపింది

అంతర్జాతీయం

ఆగస్టు 12: కెన్యా అధ్యక్షుడిగా మళ్లీ ఉహురు కెన్యట్టా



ఆఫ్రికా దేశమైన కెన్యా అధ్యక్షుడిగా ఉహురు కెన్యట్టా రెండోసారి ఎన్నికయ్యారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో 54.27 శాతం ఓట్లు దక్కించుకున్న కెన్యట్టా విజయం సాధించినట్లు కెన్యా ఎన్నికల సంఘం ప్రకటించింది.

★ ప్రతిపక్ష నేత రైలా ఓడింగా 44.74 శాతం ఓట్లు పొందారు. అయితే ఎన్నికలు సక్రమంగా జరగలేదని, రిగ్గింగ్, ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందని ఓడింగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీ మద్దతుదారులు నిర్వహించిన ఆందోళనలు హింసాత్మకంగా మారి, 11 మంది మరణించారు.

ఆగస్టు 14: కలరా బారిన యెమన్

యెమన్‌లో కలరా విజృంభిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) వెల్లడించింది. 2017 ఏప్రిల్ నుంచి 5 లక్షలకుపైగా ప్రజలు దీని బారినపడగా 1975 మంది మృతి చెందినట్లు పేర్కొంది.

వార్తల్లో ప్రదేశాలు

ఆగస్టు 14:

హైదరాబాద్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల సదస్సు

ప్రపంచ పారిశ్రామికవేత్తల (వ్యవస్థాపకుల) వార్షిక శిఖరాగ్ర సదస్సును 2017 నవంబరు 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ హాజరుకానున్నారు. అగ్ర రాజ్యమైన అమెరికా ఈ సదస్సును నిర్వహిస్తుండటం విశేషం.


ఆగస్టు 16: అత్యుత్తమ నగరంగా మెల్‌బోర్న్

ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ రూపొందించిన గ్లోబల్ లివబిలిటీ నివేదిక ప్రకారం ప్రపంచంలో జీవించదగిన అత్యుత్తమ నగరంగా ఆస్ట్రేలియా రాజధాని మెల్‌బోర్న్ ప్రథమస్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో వియన్నా (ఆస్ట్రియా), వాంకోవర్ (కెనడా) ఉన్నాయి.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్, తెలంగాణ

ఆగస్టు 17:

స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు



తెలుగు రాష్ట్రాల్లోని 35 ప్రభుత్వ పాఠశాలలు జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలకు ఎంపికయ్యాయి. దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాల నుంచి 172 పాఠశాలలు ఈ పురస్కారాలకు ఎంపికకగా వీటిలో 35 పాఠశాలలు తెలుగు రాష్ట్రాలకు చెందినవి కావడం విశేషం (ఏపీ నుంచి 21, తెలంగాణ నుంచి 14 ప్రభుత్వ పాఠశాలలు).

★ స్వచ్ఛ భారత్‌లో భాగంగా కేంద్రం ఈ పురస్కారాలను అందిస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునేందుకు ఉన్న సౌకర్యం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కేంద్రం వీటిని ప్రకటించింది.

★ తమిళనాడు నుంచి అత్యధికంగా 25 పాఠశాలలు ఈ పురస్కారాలకు ఎంపికయ్యాయి. అత్యుత్తమ ఆరోగ్య-పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్న ఒక్కో పాఠశాలకు రూ. 50 వేల చొప్పున నగదు బహుమతి అందిస్తారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తెలంగాణ ప్రభుత్వం 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఏడాది కొత్తగా 84,876 ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నట్లు కేసీఆర్ చెప్పారు.

★ 1936 లో నిజాం కాలంలో భూసర్వే జరిగిందని, ఆ తర్వాత మళ్లీ తమ ప్రభుత్వమే సమగ్ర భూ సర్వేను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. బడ్జెట్‌లో సింహభాగాన్ని సంక్షేమానికే వెచ్చిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను పరిపూర్ణం చేసేందుకు నడుం బిగించినట్లు చెప్పారు.

★ 2016-17 ఆర్థిక సంవత్సరంలో 21.7 శాతం ఆదాయ వృద్ధి రేటుతో తెలంగాణ దేశంలోనే అగ్రభాగాన నిలిచిందని పేర్కొన్నారు.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

ఆగస్టు 15: తిరుపతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తిరుపతిలోని తారకరామ మైదానంలో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టుల కోసం రూ. 43 వేల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల పింఛనును రూ. 7 వేల నుంచి రూ. 15 వేలకు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. 2019 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ప్రకటించారు.

పురుషోత్త పట్నం ఎత్తిపోతల ప్రారంభం

✪ గోదావరి నదిని ఏలేరుతో అనుసంధానించే పురుషోత్త పట్నం ఎత్తిపోతల పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

ఆగస్టు 16: ఐయూఐహెచ్ శంకుస్థాపన

రాజధాని అమరావతిలో ప్రతిష్టాత్మక ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఐయూఐహెచ్), అమరావతి మెడిసిటీ ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుపై ఐయూఐహెచ్ రూ. 1600 కోట్లు వెచ్చించనుంది.

సిద్ధిపేటకు ఐఎస్ఓ 9001-2015 ధ్రువపత్రం

✪ అభివృద్ధి, సంస్కరణలతో దూసుకెళ్తున్న సిద్ధిపేట పురపాలిక మరో ఘనత సాధించింది. ఐఎస్ఓ 9001-2015 ధ్రువపత్రానికి ఎంపికై, రాష్ట్రంలో ఈ ఘనత సాధించిన తొలి పురపాలికగా నిలిచింది.

ఆగస్టు 16: తెలంగాణ పదాలతో నిఘంటువు

పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలంగాణ ప్రజల భాష, యాస చిరకాలం ఉండేలా లక్ష పదాలతో నిఘంటువు తయారీకి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అరుదైన పదాలన్నింటినీ సేకరించి అక్షరబద్ధం చేయాలనేది ప్రణాళిక. పదాల అన్వేషణకు అమరేశం రాజేశ్వర్ శర్మ, కట్టా శేఖర్ రెడ్డి, రవ్వా శ్రీహరి, ఘంటా చక్రపాణి, డాక్టర్ నలిమెల భాస్కర్‌లతో కమిటీ ఏర్పాటు చేశారు.

'ఓడీఎఫ్'గా హైదరాబాద్

✪ హైదరాబాద్ మహా నగరాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా (ఓడీఎఫ్) ప్రకటిస్తూ జీహెచ్ఎంసీ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 11:

సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్ ప్రసూన్ జోషి



సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్‌గా కవి, పద్మశ్రీ ప్రసూన్ జోషి నియమితులయ్యారు. వచ్చే మూడేళ్ల కాలానికి ప్రసూన్ ఈ పదవిలో కొనసాగుతారు. పహ్లాజ్ నిహ్లాని స్థానంలో ప్రసూన్ నియమితులయ్యారు. సెన్సార్ బోర్డు సభ్యులుగా విద్యాబాలన్, గౌతమి, జీవిత తదితరులు నియమితులయ్యారు.

✪ నాటి తరం పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) సౌహార్ద్ర రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి డబ్ల్యూహెచ్‌ఓ ఆయన్ను ఎంపిక చేసింది.

ఆగస్టు 14:

ఎంతోమంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందించి, డాక్టర్ 'దీదీ'గా ప్రఖ్యాతిగాంచిన భక్తియాదవ్ (91) ఇండోర్‌లో మరణించారు. మధ్యప్రదేశ్ తొలి మహిళా వైద్యురాలిగా గుర్తింపు పొందిన భక్తియాదవ్ గైనకాలజిస్టుగా అందించిన సేవలకు కేంద్రం పద్మశ్రీతో సత్కరించింది.

అవార్డులు

ఆగస్టు 14:

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

కేంద్ర ప్రభుత్వం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రాష్ట్రాల్లో ప్రతిభావంతమైన సేవలు అందించిన 990 మందికి అత్యున్నత పోలీసు పతకాలు ప్రకటించింది. వామపక్ష తీవ్రవాదులతో జరిగిన పోరులో ప్రాణాలర్పించిన చత్తీస్‌గఢ్ పోలీసు జవాను కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని ప్రకటించారు. కీర్తిచక్ర పురస్కారాన్ని అయిదుగురికి ప్రకటించారు. హవల్దార్ గిరిస్ గురుంగ్, మేజర్ డేవిడ్ మన్లుం, కమాండెంట్ ప్రమోద్ కుమార్ మరణానంతరం కీర్తిచక్రకు ఎంపికయ్యారు. మిగిలిన ఇద్దరిలో మేజర్ ప్రీతం సింగ్ కున్వార్, చేతన్ కుమార్ చీతా ఉన్నారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

విద్యా పరిరక్షణకు ఉద్యమించాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ విద్యా పరిరక్షణకు విద్యార్థులు ఉద్యమించాలని రాష్ట్రభాషోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్యామ్ పిలుపునిచ్చారు. సెప్టెంబరు నెలలో జరగనున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాల నేపథ్యంలో ఆహ్వానసంఘం ఏర్పాటుకు ఆదివారం యువజన వసతిగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్పొరేట్ విద్యను బలోపేతం చేసే దిశగా తీసుకొచ్చిన చట్టాన్ని తిప్పికొట్టాలన్నారు. మాతృభాషను రద్దుచేసి ఆంగ్లమాధ్యమాన్ని బలవంతంగా అమలుచేసే జీవో నెం. 14ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము మాట్లాడుతూ మహాసభల్లో వసతిగృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్, జిల్లా నాయకులు పి.రాజశేఖర్, కాకి సురేష్, పాఠశాల సహాయకుల సంఘం నాయకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్టీయూ నాయకులు శ్యామ్

22న వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ పోటీలు, ఎంపికలపై ఈనెల 22న విజయనగరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్కూల్‌గేమ్స్ అధ్యక్షులు, విద్యాశాఖ అధికారిణి అరుణకుమారి అధ్యక్షతన సమావేశం జరగనుందని కార్యదర్శి కోరాడ ప్రభావతి తెలిపారు. అన్ని యాజమాన్యాల కింద పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులందరూ ఆ రోజు ఉదయం 9.30గంటలకు సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం కోసం పోలాల అమావాస్యరోజు ఏం చేయాలి? ఇంట్లో పూజించే విగ్రహాల ఎత్తు ఎంత ఉండాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆమె (శ్రీకాంత్, ఊహ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'పుదీనా వాంగీబాత్', మీచేతివంట 'మునగాకు జీడిపప్పువేపుడు', 'పాలకూరపచ్చడి', జస్ట్ ఎమినిట్ 'ఉప్మాబోండా' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ.3:30, సా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.03:00, సా. 4:00, రా. 9:00)
★ ఆయుష్ (ఉ.9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ.12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ - (మ.1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ.2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ.2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: బందీ (కృష్ణంరాజు విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: గృహప్రవేశం (ఎల్.వి.ప్రసాద్, భానుమతి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: సందడే సందడి (జగపతిబాబు, శ్రీకాంత్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఇందు (ప్రభుదేవా, రోజా), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దక్కయ్య (హరనాథ్, కృష్ణకుమారి), 10-00: సెకండ్‌షో: అసెంబ్లీ గూండా (దేవరాజ్, అరుంధతినాగ్).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ సాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ & చీజ్ స్టఫ్డ్ క్రిప్స్ & తెలగపిండి రవ్వ పులిహోర, ఉ.9:30: వావ్ ఏమి రుచి – అఖిడీ టుకో అష్యక్ & బోహేమనియన్ డ్రెస్సింగ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – జీలు & చిలకడదుంప గులాబ్ జామ్, ఉ.11.00: గోరు ముద్దలు – ఆఫ్రికాట్ చికెన్ బ్రౌన్ రైస్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – ఫ్రూటీ ఓట్స్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసరట్టు ఉప్మా & అల్లం పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - సార్సో బాత్ ఇర్షాన్ మచ్ (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఓట్స్ మసాల పూరీ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఫీ ఆనియన్ ఎగ్ ఫ్రైడ్ రైస్, మ.12.45, సా.6.15: సూప్స్ & స్టార్టర్స్ - డ్రమ్ స్టిక్ లీఫ్ & హార్స్ గ్రామ్ సూప్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి – గ్రిల్డ్ ప్రాన్స్ విత్ యుజు సాస్ (జపాన్ క్యూసైన్), మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఆ కాకరకాయ పుల్ల బెల్లం పెట్టిన కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: షెఫ్స్ స్పెషల్ – బీన్స్ ఉసిలి, మ.2.30, సా.6.00: చోటా షెఫ్ – సాబూదాన చుడ్వా, మ.2.45, రా.10.45: జిల్ – నట్టీ క్యారెట్ స్మూతీ & సిట్రస్ మింట్ ఫిజ్, మ.3.00: ఛాయ్ బిస్కెట్ – కార్న్ జోన్స్ & చాక్లెట్ ఆల్మండ్ కాఫీ, మ.3.15: సూప్స్ & స్టార్టర్స్ - ఎగ్ డ్రాప్ సూప్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ భోగేశ్వర స్వామి ఆలయం, పామిడి, అనంతపురం జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, కందూరు మహబూబ్‌నగర్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 21-08-2017

SVBC (TTD): **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచభూత లింగాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: కృష్ణ, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: రాక్షసుడు.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: బన్ని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: రాజాబాబు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: రైడ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: కితకితలు.

HBO: **ఉదయం:** 06-00 ఆల్మోస్ట్ హీరోస్, 07-21 10,000 బీసీ, 09-20 ద గాడ్‌ఫాదర్, **మధ్యాహ్నం:** 12-29 ద హ్యాంగోవర్ పార్ట్-2, 2-15 ట్యాక్సీ 4, **సాయంత్రం:** 04-15 ద డార్క్ నైట్ రైజెస్, **రాత్రి:** 07-16 ఫైనల్ డెస్టినేషన్ 5, 9-00 టీనేజ్ మ్యూటెంట్ నింజ టర్టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-03 పారానార్మల్ ఆక్టివిటి 4.

కొబ్బరి తోటల పెంపకంలో మెలకువలు

వర్షపాతం అధికంగా ఉండే ప్రాంతాలు కొబ్బరి సాగుకు అనుకూలం. నీటి సదుపాయం ఉండే గరప, ఎర్రనేలలు అనుకూలమైనవి. విత్తనం ఎంపిక దగ్గర నుంచి మొక్కలు నాటే వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఏడాది, ఏడాదిన్నర వయసున్న మొక్కలను ఎకరాకు 60 చొప్పున నాటుకోవచ్చు. ఎంపిక చేసిన మొక్కను తీసిన గొయ్యి మధ్యలో ఉంచి మట్టితో నింపి గట్టిగా తొక్కి, పలచగా నీరు పెట్టాలని ఉండి కృషి విజ్ఞానకేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ పి.సుమన్‌బాబు తెలిపారు. కొబ్బరిలో మేలైన రకాలు, అంతరపంటల సాగు, ఎరువులు, తెగుళ్లు, పురుగుల యాజమాన్య పద్ధతులను వివరించారు.

రకాలు

✦ ఈస్ట్ కోస్ట్ టాల్, చౌగాట్ ఆరెంజ్, చౌగాట్ ఎల్లో, చౌగాట్ గ్రీన్, గంగా బొండం, ఫిలిప్పైన్స్, మలయాన్ డార్ఫ్, డబుల్ సెంచరీ, గౌతమి గంగా రకాలను నాటుకోవచ్చు.


చెట్టు మొదలును ఆశించిన ఎర్రముక్కు పురుగు

ఎరువుల యాజమాన్యం: 1-4 సంవత్సరాల చెట్టుకి అర కిలో యూరియా, కిలో ఎస్ఎస్‌పీ, కిలో ఎంఓపీ 20 కిలోల పశువుల ఎరువు,

5 సంవత్సరాలు ఆపై చెట్టుకి కిలో యూరియా, 2 కిలోల ఎస్ఎస్‌పీ, రెండున్నర కిలోల ఎంఓపీ, 25 కిలోల పశువుల ఎరువు, 2 కిలోల వేప పిండి చెట్టు చుట్టూ పళ్లెం తయారుచేసి రెండు దఫాలుగా వేయాలి. మొక్కలకు ఉప్పు వేయడం, వేర్లను నరికేయడం వంటి పనులు చేయకూడదు. ఇలా చేస్తే చెట్లకు హాని కలుగుతుంది.

అంతర పంటలు: ఐదు సంవత్సరాల్లోపు కొబ్బరి తోటల్లో గాలి, వెలుతురు బాగా ఉంటాయి. ఇటువంటి చోట్ల పసుపు, అల్లం, వంటి వాణిజ్య పంటలు, చేమ, కంద, తీగజాతి కూరగాయలు, మిరప, వంగ, బెండ, కాబేజీ, కాలిఫ్లవర్ మొదలగు కూరగాయ పంటలు, అపరాలు, వేరుశెనగ పండించుకోవచ్చు. 20 సంవత్సరాలు మించిన తోటల్లో అరటి, కోకో, బొప్పాయి వంటి పంటలు వేసుకోవచ్చు. అంతరపంటలకు అదనంగా ఎరువులు వేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే కొబ్బరిలో దిగుబడి తగ్గే అవకాశాలున్నాయి.

పురుగుల నియంత్రణ

నల్లమట్టి పురుగు: ఇది ఆశిస్తే లీటరు నీటికి డైక్లోరోవాస్ 1 మి.లీ. చొప్పున కలిపి చెట్టుపై పిచికారి చేయాలి.

కొమ్ము పురుగు: పడిపోయిన కొబ్బరి చెట్టును తొలగించి నాశనం చేయాలి. పశువుల గెత్తం కుప్పలను తోటల్లో ఉంచకూడదు. మూడు నెలలకు ఒకసారి కొబ్బరిచెట్ల మొవ్వుల్లో, వేపపిండి, వేపగింజల పొడిని 100-150 గ్రాముల ఇసుకలో కలిపి వేయాలి.

ఎర్రముక్కు పురుగు: ఇది ఆశించిన మొవ్వుల నుంచి పురుగును తీసివేసి వేప పిండి 100 గ్రాములు + 150 గ్రాముల ఇసుక మిశ్రమాన్ని రంధ్రంలో వేయాలి. కొబ్బరి మొదళ్లకు ఏ విధమైన గాయాలు చేయకూడదు, వేర్లు నరకరాదు, పచ్చి ఆకులను లాగకూడదు. 10 మి.లీ. నీటిలో మోనోక్రోటోఫాస్ 10 మి.లీ. కలిపి పాలిథీన్ సంచిలో పోసి వేరుకు కట్టాలి.

మొవ్వుకుళ్లు తెగులు: మొక్క వయసును బట్టి సంవత్సరం లోపు మొక్కకు 5 గ్రాములు, సంవత్సరం పైబడిన మొక్కకు 10 గ్రాముల సూడోమోనస్ ఫ్లోరిసెన్సు పొడిని మొక్క మొవ్వులో వెయ్యాలి.

–న్యూస్‌టుడే, ఉండి (ప.గో.జిల్లా)

పంటమార్పిడి-అంతరపంటలు

ఒకే పంటను ఒకే పొలంలో వరుసగా పండించడం వల్ల చీడపీడల ఉధృతికి అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయని, తద్వారా దిగుబడులపై ప్రభావం పడుతుందని కనుక పంటల మార్పిడి పాటించాలని వ్యవసాయాధికారులు సూచించారు. పురుగు జీవితచక్రం ముగించుకొని హాని కల్గించే స్థితికి చేరుకుంటుంది. ఒక పంటపై ఆశించే పురుగులు మరో పంటను ఆశించడం తక్కువ. పంట మార్పిడి చేస్తే పురుగు జీవిత చక్రం ఛేదింపపడుతుంది. అవి వృద్ధి చెందడానికి ప్రతికూల పరిస్థితులు ఏర్పడుతాయి.

సాధారణంగా పాటించే పంటల సరళి అంతరపంటలు

✦ పప్పుధాన్యపు పంట ఆహారపంట-పప్పుధాన్యపు పైరు, చిరుధాన్యాలు ఆహారపంట-చిక్కుడు జాతి పచ్చిరొట్ట పైరు, వరి-పప్పుధాన్యపు పంట/వేరుశనగ/మొక్కజొన్న, పత్తి-జొన్న/మొక్కజొన్న, పొగాకు-మిరప/కూరగాయలు, చెరకు వరి/వేరుశనగ/కంది/ఆముదం/సజ్జ/జొన్న/

పంట మార్పిడి క్రమం: ఆహార వాణిజ్యపంటలు ఒకసారి, పప్పుజాతి పంటలు మరోసారి మార్పిడి చేయాలి. అవసరమైతే గడ్డిజాతి పైర్లు వేసుకోవాలి. భూసారాన్ని పెంచడానికి పచ్చిరొట్ట పైర్లు వేయాలి. పప్పుజాతి పంటల వేర్ల బుడిపెల్లో రైజోబియం సూక్ష్మజీవులు గాలిలోని నత్రజనిని స్థిరీకరించి మొక్కలకు అందిస్తాయి.

పాడి రైతు దేశానికే వెన్నెముక

కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు



ప్రచార ప్రతులను ఆవిష్కరిస్తున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు అశోక్, సుజయ్ తదితరులు

విజయనగరం గంటస్తంభం న్యూస్‌టుడే: పాడి రైతు దేశానికే వెన్నెముక అని, రైతులు ఒక దూడతో కాక, పశు సంపదను పెంచుకోవాలని కేంద్ర పౌరవిమాయాన శాఖ మంత్రి పూసపాటి అశోక్‌గజపతి రాజు పిలుపునిచ్చారు. పశుసంపదలో జిల్లాను రాష్ట్రం స్థాయిలో ఆదర్శంగా నిలపాలన్నారు. రైతు ఆదాయం పెరిగి కుటుంబంతో ఆనందంగా ఉన్నప్పుడే దేశానికి సంతోషమన్నారు. ఆదివారం విజయనగరం మండలం రాకోడు గ్రామంలో నిర్వహించిన 'ఏడాదికో - ఒక దూడ' పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రైతులకు కొత్త పథకం లాభదాయకంగా ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ద్వారపూడిలో చిట్టిగురువులు కార్యక్రమం ప్రారంభించామని, దీనిని పరిశీలించేందుకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, అధికారులు స్వయంగా పరిశీలించారన్నారు. ఆయా రాష్ట్రాల్లో అమలుకు పయత్నం చేస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దీనిని ఒక ఫైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి రాష్ట్రంమంతటా అమలు చేస్తున్నారన్నారు. అలాగే ఏడాదికో- ఒక దూడ కార్యక్రమం ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.

రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు మాట్లాడుతూ పాడి రైతులు ఆర్థికంగా ఎదిగి నెలకు రూ.10 వేలు ఆదాయం సమకూర్చుకోవడానికి కృషి చేయాలన్నారు. విజయనగరం ప్రాంతంలో ఉన్న పాడిపరిశ్రమ అభివృద్ధి మిగతా జిల్లాకు ఆదర్శం కావాలన్నారు. దీనికి అధికారులు, రైతులు కలిసికట్టుగా పని చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ పశు సంవర్ధకశాఖ అధికారులు పశువులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద తీసుకొని, వాటికి సకాలంలో అన్ని రకాలు వేక్సిన్లు వేయలన్నారు. అనంతరం మంత్రులతో పశువులకు గాలికుంటు వ్యాధి, గొర్రెలకు నట్టల నివారణకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన దానామృతం, క్షీర సాగర పథకం, పెరటికోళ్ల పెంపకం, మొదలగు స్టాళ్లను పరిశీలించారు. కలెక్టరు వివేక్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీ అధ్యక్షురాలు శోభా స్వాతిరాణి, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యేలు బొబ్బిలి చిరంజీవులు, కేఏ నాయుడు, విజయనగరం పురపాలక అధ్యక్షుడు ప్రసాదులు రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ సైలాడ త్రినాథ్, పశు సంవర్ధక శాఖ జేడీ వై.సింహాచలం, ఆర్డీవో శ్రీనివాసమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అశోకగజపతి రాజు

వార్తా కథనాల ద్వారా అవినీతి, అక్రమాలను వెలికితీయాలి

ఏపీయూడబ్ల్యూజే మహాసభల్లో కేంద్రమంత్రి అశోక్

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: వార్తా కథనాల ద్వారా అవినీతి, అక్రమాలను ఉతికి ఆరేయాలని, అయితే ధర్మం ఉండాలని, భాష కోసం ఆలోచించాలని, సమాజంలో మంచిని పెంచే అవకాశం పత్రికా విలేకర్లకే ఉందని కేంద్రమంత్రి పి.అశోక్‌గజపతిరాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఏపీయూడబ్ల్యూజే) విజయనగరం జిల్లా శాఖ 24వ మహాసభ ఆదివారం జడ్పీ సమావేశ మందిరంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వి.గణేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రమంత్రి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమం నుంచి పత్రికలు కీలక భూమిక పోషిస్తున్నాయన్నారు. అప్పట్లో అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వాస్తవ పరిస్థితులను పత్రికలు రాసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాయన్నారు. గతంలో తాను చేతికి శస్త్రచికిత్సను ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకున్నానని, దాన్ని పత్రికల్లో చూపించలేదని, ఘోషాసుపత్రిలో పందులు సంచరిస్తున్నాయన్న దాన్ని ప్రముఖంగా ప్రచురించారన్నారు. కేంద్రమంత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్నారంటే అది ప్రజల్లో మంచి సందేశం వెళ్తుందని అలా చేశానన్నారు. పత్రికా విలేకర్లు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానన్నారు. రాష్ట్ర గనుల శాఖా మంత్రి సుజయకృష్ణ రంగారావు మాట్లాడుతూ ఒక యూనియన్ 60 ఏళ్లు పూర్తి చేసుకొని మనుగడ సాగించడం సామాన్యమైన విషయం కాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పత్రికా విలేకర్లకు ఏవైతే హామీలను ఇచ్చారో వాటిని జిల్లాలో అమలు చేయడానికి తన వంతు బాధ్యత నిర్వహిస్తానన్నారు. జడ్పీ అధ్యక్షురాలు శోభాస్వాతిరాణి మాట్లాడుతూ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో పత్రికల పాత్ర ప్రముఖమైనదన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యేలు మీసాల గీత, చిరంజీవులు, విజయనగరం పురపాలక సంఘ అధ్యక్షుడు ప్రసాదుల రామకృష్ణ, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐవీ సుబ్బారావు, ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిమిలి అచ్యుతరావు మాట్లాడారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీఎస్ఎస్‌వీ ప్రసాదరావు, వి.మహాపాత్రో, టి.రాధాకృష్ణ పాల్గొన్నారు.

ముగిసిన కరాటే పోటీలు

వికాస్‌నగర్ (ఆటోనగర్), న్యూస్‌టుడే : వికాస్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న కరాటే పోటీలు ఆదివారం ముగిశాయి. కాటాస్, కుముటి విభాగాల్లో 11 జిల్లాలకు చెందిన 300 మందికి పైగా క్రీడాకారులు పోటీల్లో తలపడ్డారు. ఓవరాల్ పాయింట్లలో విశాఖపట్నం జట్టు మొదటి స్థానంలో, తూర్పు గోదావరి జట్టు రెండో స్థానంలో, విజయనగరం జట్టు మూడో స్థానంలో నిలిశాయి. ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మాజీ మేయరు పులుసు జనార్ధనరావు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందించారు.



చికిత్స పొందుతున్న సునీతతో మాట్లాడుతున్న జిల్లా ఐద్వానాయకులు

భార్యని హింసించిన భర్తను కఠినంగా శిక్షించాలి : ఐద్వా

విజయనగరం గంటస్తంభం న్యూస్‌టుడే: భర్త దాడి చేయడంతో కేంద్రాసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న సునీతను ఆదివారం ఉదయం జిల్లా ఐద్వా సహాయ కార్యదర్శి పి.రమణమ్మ, సంఘ సభ్యులు పరామర్శించించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారి అడిగిన అదనపు కట్నం ఇవ్వలేక పోయినందుకు హింసించి, ఆమె పై అత్యంత దారుణంగా దాడి చేశారని ఆరోపించారు. వారి కుటుంబం పై గృహహింస కేసు నమోదు చేసి, కఠిణంగా శిక్షించాలని ఐద్వా సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. పరామర్శించించిన వారిలో పట్టణ నాయకులు పుష్పవతి తదితరులు ఉన్నారు.

రెండు వర్గాలపై కేసు నమోదు

విజయనగరం నేరవార్తా విభాగం: గర్భవతి అయిన భార్యను కాలితో తన్నిన ఏపీఎస్పీ హెడ్ కానిస్టేబుల్ ఇప్పిలి వెంకటేష్, ఆయన కుటుంబ సభ్యులపైన, అతని భార్య సునీత కుటుంబ సభ్యులపై రెండు కేసులు నమోదు చేసినట్లు గ్రామీణ స్టేషన్ ఎస్సై ఎస్.ఎస్. నాయుడు తెలిపారు. మాట్లాడుకుందామని చెప్పి పిలిచి గర్భవతిపైన, ఆమె కుటుంబ సభ్యులపైన వెంకటేష్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు దాడి చేశారని, దీంతో సునీత కుటుంబ సభ్యులు కూడా ఎదురుదాడికి దిగడంతో ఇరువురికి స్వల్పగాయాలయ్యాయని, ప్రస్తుతం ఇరు వర్గాల వాళ్లు కేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు.

గాండ్ల తెలుకుల సమస్యలను తీర్చండి

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: గాండ్ల తెలుకులను బీసీ-బి నుంచి బీసీ-ఎ లోకి మార్చాలని ఆంధ్రప్రదేశ్ అఖిల గాండ్ల తెలుకుల రాష్ట్ర సమావేశం తీర్మానం చేసింది. గాండ్ల తెలుకుల సమస్యలను పరిష్కరించేందుకు వారి కోసం ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం గవర్నర్‌పేటలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఆంధ్రప్రదేశ్ అఖిల గాండ్ల తెలుకుల యువజన సంఘం ఆవిర్భావ సమావేశం సమావేశం జరిగింది.

నాణ్యతా లోపాలకు ఎవరు బాధ్యులు?

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన పథకంలో అమలుచేస్తున్న గుడ్లులో నాణ్యతా లోపాలకు ఎవరు బాధ్యులని నిర్వాహకుల సంఘం (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా అధ్యక్షులు ఎం.మురళీధరరావు ప్రశ్నించారు. ఆదివారం అమర్ భవనంలో వివిధ సంఘాలతో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడారు. గుడ్లు తగిన పరిమాణంలో లేకపోవడంతో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు నిర్వాహకులు సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకుందన్నారు. సకాలంలో సరఫరా చేయకపోవడంతో నిర్వాహకులు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందన్నారు. లోపాలను సరిచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కృష్ణంరాజు, సీపీఐ నాయకులు కామేశ్వరారరావు, బుగత అశోక్, ఎన్జీఓ నాయకులు రామచంద్రరావు, మాజీ గ్రంథాలయసంస్థ ఛైర్మన్ రొంగలి పోతన్న, వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు బాలాజీ, ఎస్టీయూ నాయకులు శ్యామ్, నిర్వాహకుల సంఘం నాయకులు పెంకి లక్ష్మి, ఉంగరాల జయలక్ష్మి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మురళీధరరావు

మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబరు 1న తలపెట్టిన మిలీనియం మార్చ్‌ను పీఆర్టీయూ ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు గోపాల్‌పట్నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం కస్పా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. సీపీఎస్ అంతానికి పీఆర్టీయూ కృషిచేస్తుందన్నారు. అన్ని జిల్లాలో ఉపాధ్యాయులంతా మిలీనియం మార్చ్‌కు తరలి వచ్చేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించి రాష్ట్రకమిటీకి పంపిస్తామన్నారు. సమావేశంలో పీఆర్టీయూ నాయకులు వి.తవిటినాయుడు, డెక్కా వెంకటరావు, ఎ.చంద్రమౌళి, అమరాపు సూర్యనారాయణ, త్రినాథ్, రాజ్‌గోపాల్, బంకపల్లి శివప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దు డిమాండ్‌తో తలపెట్టిన మిలీనియం మార్చ్ కార్యక్రమాన్ని లక్ష మంది ఉద్యోగులతో నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ ఫించను ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం రెవెన్యూ కల్యాణ మండపంలో నిర్వహించిన 34 మండల కార్యవర్గ సభ్యుల సమావేశంలో మిలీనియం మార్చ్‌పై రూపొందించిన ఉద్యమ గీతాల సీడీలను ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రాల్లో సీపీఎస్ విధానంపై రిక్షాలపై ప్రచారం నిర్వహిస్తామన్నారు. మార్చ్‌కు వచ్చేవారు నలుపు, నీలం డ్రెస్‌కోడ్‌ను పాటించాలన్నారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.భానుమూర్తి, ఆర్థిక కార్యదర్శి సి. హెచ్.సూర్యారావు, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ఉద్యమ గీతాల సీడీలను ఆవిష్కరిస్తున్న సీపీఎస్ నాయకులు



మాట్లాతున్న యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

యూటీఎఫ్ మద్దతు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: యూటీఎఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆదివారం విజయవాడలో జరిగింది. సమావేశంలో జిల్లాకు చెందిన యూటీఎఫ్ నాయకులు కె.శేషగిరి సీపీఎస్ రద్దుకు సెప్టెంబరు ఒకటోతేదీన జరగనున్న మిలీనియం మార్చ్‌కు యూటీఎఫ్ మద్దతును ప్రకటించారు. ఇందుకు సభలో తీర్మానం చేసినట్లు తెలిపారు.

పార్వతీపురం, న్యూస్‌టుడే: కంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ సెప్టెంబరు 1న నిర్వహిస్తున్న మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలని ఐక్య ఉపాధ్యాయసమాఖ్య రాష్ట్ర సహాధ్యక్షురాలు విజయగౌరి పిలుపునిచ్చారు. సీపీఎస్ విధానం విషయంలో కొంతమేర విజయం సాధించినప్పటికీ పూర్తిస్థాయిలో దీన్ని రద్దుచేయడానికి ఒత్తిడి పెంచాల్సి ఉందన్నారు.

హాయ్! బుజ్జీ!!

ఎదుటివారిని చూసి ప్రేమపూర్వకంగా నవ్వగలిగితే అదే మనం వారికిచ్చే అందమైన బహుమతి

– మదర్ థెరెసా

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!


- Produce = ఉత్పత్తిచేయు
- మధుకరం = తుమ్మెద

సరదా పదాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Summer	వే __ __	5. Pay	వే __ __
2. Flute	వే __ __	6. God	వే __ __
3. Speed	వే __ __	7. Function	వే __ __
4. Heat	వే __ __	8. Dawn	వే __ __

- డి దయామతి, హన్మకొండ



దారేది?

చుట్టూ జంతువులు... మధ్యలో మనం!



హాయ్ నేస్తాలూ! బాగున్నారా? నేనీమధ్య ఓ జూ కాని జూకెళ్లొచ్చా. ఊపిరి బిగబట్టుకుని కాలం గడిపొచ్చా. తలుచుకుంటేనే ఈ పర్యటన ఎంతో వింతగా.. గమ్మత్తుగా.. అనిపిస్తోంది. ఆ భలే భలే విశేషాలన్నీ మీతో పంచుకోకుంటే ఎలా? అందుకే ఇలా వచ్చేశా.



చిన్నూ కబుర్లు

చుట్టూ పులులు తిరుగుతుంటే మధ్యలో కూర్చుని భోజనం చేశా. సింహం దగ్గరగా వస్తుంటే కాలు మీద కాలేసుకుని ఐస్‌క్రీంలు తింటూ ఆనందించేశా. జంతువులన్నీ భయంకరంగా అరుస్తుంటే రాత్రివేళ మెత్తని పక్కపై పడుకుని ఓ కునుకేసేశా. 'కోతల రాయుడు కోతలు కోస్తున్నాడు. అన్నీ అబద్ధాలే' అనుకుంటున్నారా? అదేం కాదు. ఇదంతా నిజంగా నిజమే.

* మామూలుగా మనం ఎప్పుడైనా జూకి వెళ్లామనుకోండి. జంతువులన్నీ బోనుల్లో ఉంటాయి. మనం బయట స్వేచ్ఛగా తిరుగుతూ వాటిని చూస్తుంటాం. అంతేకదూ!

* మరి నేనెళ్లిన చోటు మాత్రం దీనికి పూర్తిగా భిన్నం. యూకేలోని కెంట్ దగ్గరుందిది.

* ఓ అద్దాల ఇంట్లో తలుపులేసుకుని నేనుంటే ఆ బయట అంతా పులులు, బోలెడు అడవి జంతువులూ తిరుగుతున్నాయి. లోపల నుంచి దగ్గరగా వాటిని చూస్తూ నేను ఆనందించేసానన్నమాట.

ఒక్కసారైతే నేనున్న అద్దం దగ్గరకి పెద్ద పులి వచ్చేసింది. అప్పుడు చాలా భయమేసి పక్క గదిలో ఉన్న అమ్మ దగ్గరికి పరిగెట్టేశా.

* అసలు ఈ చోటు ఏంటంటే..? ఇదో సఫారీ. మొత్తం 600 ఎకరాల్లో చిక్కగా చెట్లుంటాయి. వాటిలో రకరకాల జంతువులు స్వేచ్ఛగా తిరుగుతుంటాయి.

* మామూలుగా సఫారీల్లో వీటిని చూసేందుకు మనల్ని జీపుల్లాంటివాటిపై ఎక్కించుకుని తిప్పి తీసుకొస్తారంతే. ఇక్కడ అదొక్కటే కాకుండా అద్దాలతో ఉన్న ఓ చక్కని ఇల్లుంది. దాంట్లో రెండు పడకగదులు, వంటిల్లు, హాలూ ఉన్నాయి. ఎవరైనా అద్దెకు తీసుకుని కొన్ని రోజులక్కడ బస చేయొచ్చు. నాలా వింత అనుభవాల్ని ఆస్వాదించొచ్చు. కావాలంటే మీరూ ఓసారి వెళ్లిరండి మరి. బైబై.

నవ్వుల జల్లులు!

టీచర్: రాముా! ఎన్ని సార్లు పిలుస్తున్నా పలకవేంటి?

రాము: మీరే కదా టీచర్ అనవసరమైన విషయాలు పట్టించుకోవద్దన్నారు!

టీచర్: 30 + 30 ఎంత అవుతుంది?

రఘు: ఆరు టీచర్...

టీచర్: కాస్త బుర్ర పెట్టి చెప్పు!

రఘు: నా జవాబు సరైనదే టీచర్. 0కి విలువ లేదని మీరే కదా చెప్పారు!

- బరాటం రామారావు, నిజామాబాద్


చిలిపి ప్రశ్న


నీళ్లు ఎందుకు తాగుతాం?

- జీ రమేష్, పెనుబర్తి

ఏది భిన్నం?


a


b


c

పరివర్తన

కథ

'నాన్నా! రేపు మా తరగతిలోని పిల్లలంతా పరీక్ష ఫీజు చెల్లించాలని హెడ్మాస్టారు చెప్పారు.' ఇంట్లోకి అడుగు పెడుతూనే అన్నాడు రఘు.

అప్పుడే కూలి పని ముగించుకుని ఇంటికి వచ్చిన కేశవులు కొడుకు మాటలు విని 'అలాగా! ఫీజు ఎంతేమిటి?' అని అడిగాడు.

రెండు వందలని మెల్లగా చెప్పాడు రఘు.

'అవునా! రెండు వందలా? ఈ సారి బాగా పెంచేశారే! సర్లే. రేపు బడికి వెళ్లేప్పుడు ఇస్తాలే' అంటూ పెరట్లోకి నడిచాడు కేశవులు.

మరుసటి రోజు ఉదయం రఘు బడికి వెళ్లేందుకు తయారవుతుండగా కేశవులు అతని వద్దకి వచ్చి 'ఇదిగోరా రెండు వందలు. జాగ్రత్త మరి. వెళ్లగానే టీచరుకి ఇవ్వు'. అంటూ జేబులో డబ్బులు పెట్టాడు. 'సరే నాన్నా!' అంటూ బయటకు నడిచాడు రఘు. రఘు కాస్తంత దూరం నడవగానే అతని స్నేహితుడు అమర్ ఎదురయ్యాడు.


'ఏరా మీ నాన్న ఫీజు డబ్బులిచ్చారా?' ఆత్రుతగా అడిగాడు అమర్.

'ఇచ్చార్రా. మరి మీ నాన్నా?' అమర్ కళ్లలోకి సూటిగా చూస్తూ అడిగాడు రఘు.

'నేను ఫీజు రెండు వందల యాభై రూపాయలని చెబితే మారు మాట్లాడకుండా ఇచ్చేశార్రా మానాన్న' గొప్పగా చెప్పాడు అమర్.

ఇంతకీ అసలు విషయం ఏమిటంటే వాళ్లు చెల్లించవలసిన ఫీజు వంద రూపాయలే. తమ తల్లిదండ్రుల నుంచి ఎక్కువ డబ్బు తీసుకుని, వాటితో సినిమాకి వెళ్లాలని పథకం వేసుకున్నారు రఘు, అమర్. ఇద్దరిదీ ఒకే తరగతి. ఒకే బెంచీలో కూర్చుంటారు. కలిసి తిరుగుతుంటారు. తల్లిదండ్రుల్ని నమ్మించి భలేగా డబ్బులు తీసుకున్నామని ఇద్దరూ మురిసిపోయారు. చెరో వంద వారి తరగతి ఉపాధ్యాయుడికి ఫీజు చెల్లించారు.

మరునాడు ఆదివారం కావడంతో ఇద్దరూ ఆడుకోవడానికి వెళుతున్నామని చెప్పి టౌనుకు బయలుదేరారు. సినిమా చూసి, ఆ తర్వాత మిఠాయి దుకాణానికి వెళ్లి తమకు ఇష్టమైన తినుబండారాలెన్నో కొనుక్కుని తిన్నారు. ఆనందంగా గడిపారు. చీకటి పడే వేళకు ఇంటికి చేరుకున్నారు. రఘు ఆట నుంచి ఇంటికి వస్తున్నట్లుగా నమ్మించేందుకు ఒక క్రికెట్ బ్యాటు చేతిలో పట్టుకుని



మెల్లగా ఇంట్లోకి అడుగు పెట్టాడు. అదే సమయంలో పక్క గదిలో తల్లిదండ్రులు మాట్లాడుకుంటున్న మాటలు విని ఆగిపోయాడు. కిటికీలోంచి లోపలికి చూశాడు. మంచం మీద కేశవులు జ్వరంతో వణికిపోతూ ఉన్నాడు. అతని భార్య సపర్యలు చేస్తూ 'వచ్చిన కూలి డబ్బులన్నీ పిల్లాడి ఫీజు కోసం ఇచ్చేశావు. మందులు తెద్దామంటే ఇంట్లో రూపాయి కూడా లేదు' అంది. అందుకు కేశవులు 'సమయానికి ఫీజు కట్టకపోతే రఘును పరీక్షలకు అనుమతించరు. నాకు మామూలు జ్వరమేగా వచ్చింది. రేపటికి తగ్గిపోతుందిలే' అన్నాడు మూలుగుతూ.

'అలా అంటే ఎలా? నేను పక్కింటి వాళ్ల దగ్గరకెళ్లి ఓ యాభై రూపాయలు అడిగి మందులు కొని తెస్తాను' అంటూ లేవబోయిన ప్రమీల చేయి పట్టుకుని ఆపి 'నా మాట విను రేపు చూద్దాంలే. ఇప్పుడు అప్పు చేయడం ఎందుకు?' అన్నాడు కేశవులు.

అదంతా చూస్తున్న రఘుకు బాధగా అనిపించింది. తన విలాసాల కోసం ఖర్చు చేసిన ఆ వంద రూపాయలు ఎంత విలువైనవో తెలిసి వచ్చింది. అదీగాక రోజు వారీ కూలికి వెళ్లి డబ్బు సంపాదించే తన తండ్రి శ్రమ విలువను అర్థం చేసుకోలేకపోయానని బాధపడ్డాడు. తన ఫీజు కోసం ఉన్న డబ్బులన్నీ ఇచ్చిన తండ్రి మంచితనాన్ని తలుచుకోగానే దుఃఖం తన్నుకు వచ్చింది. గదిలోకి పరుగున వెళ్లి తండ్రిని అమాంతం కౌగిలించుకున్నాడు. వెక్కివెక్కి ఏడుస్తూ జరిగిన సంగతంతా చెప్పాడు. తన తప్పును క్షమించమని విలపించాడు. వాస్తవాన్ని చెప్పినందుకు రఘును తల్లిదండ్రులు కోపగించుకోలేదు. పైగా 'చూడు రఘూ! నువ్వే మా సర్వస్వం. నీ కోసం, నీ చదువు కోసం ఏమైనా చేస్తాం. నువ్వు మాలా కూలి బతుకు బతక కూడదన్నదే మా కోరిక. జరిగింది మరిచిపో. చేసిన తప్పు తెలుసుకున్నావు కదా. అదే చాలు. ఇక మీదట నీకేం కావాలన్నా సంకోచం లేకుండా మమ్మల్ని అడుగు. మేం తెచ్చిపెడతాం. మళ్లీ ఇలాంటి పొరపాటు చేయకు' అంటూ అక్కున చేర్చుకున్నారు. ఆ ఘటన రఘులో గొప్ప మార్పు తెచ్చింది. ఎప్పుడూ మంచి ప్రవర్తనతో మెలుగుతూ, తన మిత్రుడిలోనూ అలాంటి పరివర్తన తీసుకొచ్చాడు.

- పెండెం జగదీశ్వర్

జవాబులు: ఏది భిన్నం: a చిలిపిప్రశ్న: తినలేం కాబట్టి! సరదా పదాలు: 1.వేసవి 2.వేణువు 3.వేగము 4.వేడిమి 5.వేతనం 6.వేల్పు 7.వేడుక 8. వేకువ

మృత్యువులోనూ వీడని బంధం

- గోస్తనీ నది ఒడ్డున అక్కాతమ్ముళ్ల అంత్యక్రియలు
- టి.నగరపాలెంలో విషాదఛాయలు
- ఇద్దరు పిల్లలను కోల్పోయి విలపిస్తున్న కుటుంబం
- విజయనగరంలో నిందితుడు సంతోష్ అంతిమసంస్కారాలు

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస దరి టి. నగరపాలెంలో ఆదివారం విషాదఛాయలు నెలకొన్నాయి. ప్రేమోన్మాది పతివాడ హరిసంతోష్ పైశాచికత్వం కారణంగా అక్కాతమ్ముళ్లు పొట్నూరు రుక్మిణీ రూప(19), ఆమె తమ్ముడు ఉపేంద్ర(15) ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. రూప అంత్యక్రియలు శనివారం పొద్దు పోయాక జరగ్గా, తండ్రి సూరిబాబు తలకొరివి పెట్టారు. ఆమె అంత్యక్రియలు ముగించుకుని శ్మశానం నుంచి బయటికి వచ్చేలోపు మరో దుర్వార్త ఆ కుటుంబాన్ని కుంగదీసింది. తీవ్రంగా కాలిపోయి కేజీహెచ్‌లో చేరిన ఉపేంద్ర కూడా తుదిశ్వాస విడిచినట్లు తెలియడంతో ఆ కుటుంబం తల్లడిల్లిపోయింది. టి.నగరపాలెం గోస్తనీ నది ఒడ్డున ఉన్న శ్మశానవాటికలో ఉపేంద్ర అంత్యక్రియలు చిన్నాన్న రవి చేశారు. అల్లారుముద్దుగా పెంచుకున్న పిల్లలు ఘోరంగా సజీవదహనం కావడంతో తాతయ్య, నాన్నమ్మ ఎల్లయ్య, అప్పచ్చమ్మ, అత్తలు రామింజమ్మ, ఎల్లయ్యమ్మలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. రూప, ఉపేంద్రల తల్లి వరలక్ష్మి ఎక్కడికో వెళ్లిపోయింది. ఇప్పటి వరకూ ఆమె ఆచూకీ లేదు. ఆమె ఫొటో కూడా లేదు. ఇలాంటి పరిస్థితుల్లో నాన్న సూరిబాబు వేరే కాపురం పెట్టడంతో నాన్నమ్మే అమ్మగా, తాతయ్యే తండ్రిగా అక్కాతమ్ముళ్లు ఒకరికొకరు ప్రాణంగా జీవిస్తున్నారు. అమ్మాయి పెళ్లీడుకొచ్చింది. అబ్బాయి ఈ ఏడాది పదోతరగతి పూర్తి చేసి కళాశాలకు వెళ్తాడన్న కలలు కల్లలయ్యాయి. చిన్ననాటి నుంచి కలిసిమెలిసి ఉన్న అక్కాతమ్ముళ్లు మరణంలోనూ ఆ బంధాన్ని వీడలేదు.

పాఠశాలకు వెళ్లుంటే.. ఉపేంద్ర ప్రాణాలు దక్కేవి..

● సంతోష్ దాడి నుంచి అక్కను కాపాడాలన్న ఆత్రుతలో ఉపేంద్ర తన ప్రాణాలను సైతం పణంగా పెట్టాడు. తాటితూరు ఉన్నతపాఠశాలలో పదోతరగతి చదువుతున్న ఉపేంద్ర రోజూలా పాఠశాలకు వెళ్లిపోయి ఉంటే ప్రాణాలు పోయేవికాదని గ్రామస్థులు విలపిస్తున్నారు. ఉపేంద్ర చదువు, ఆటపాటల్లో ముందుండేవాడని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇటీవల రక్షాబంధన్ సందర్భంగా అక్కకు రూ.500 కానుకగా ఇచ్చాడని, పెద్దయితే అక్కకు పట్టుచీర కొనిస్తానని అంటుండేవాడని గ్రామస్థులు చెబుతున్నారు. ఒకే శ్మశానవాటికలో అక్కాతమ్ముళ్ల అంతిమసంస్కారాలు పక్కపక్కనే జరగడంతో ఇలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదని గ్రామస్థులంతా తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామంలోని ఆడ, మగ అంతా అంతిమసంస్కారాలకు హాజరై కన్నీరుమున్నీరుగా విలపించారు.

● రూప, ఆమె తమ్ముడు ఉపేంద్రను పెట్రోల్‌పోసి కాల్చిచంపిన సంతోష్ అంత్యక్రియలు విజయనగరం బీసీ కాలనీలో శనివారం జరిగాయి. ఈ కుటుంబానిది ఆనందపురం మండలం వేములవలస కాగా రెండు తరాల క్రితం విజయనగరానికి వలస వెళ్లిపోయారు. సంతోష్ తల్లి గోపమ్మ పుట్టిన ఊరైన విజయనగరం జిల్లా చెల్లూరులో వెంకటరమణ, గోపమ్మ దంపతులు స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. కొద్దికాలం క్రితం తగరపువలస బాలాజీనగర్‌లో ఉంటూ దుప్పట్లు, బొంతలు, పరుపులు కుట్టుకుంటూ వీరు జీవిస్తున్నారు. రూప, ఆమె తమ్ముని సజీవదహనం చేసిన గంట తర్వాత రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంతోష్ ఇంటికి ఇంకా తాళాలు వేసే ఉన్నాయి.



పీడీలేక ఆడేవారు రాక ఖాళీగా ఉన్న క్రీడా మైదానం

ఆ ఐదుగురే

(మొదటిపేజీ తరువాయి) అయిదేళ్ల క్రితం వరకు విద్యార్థుల నుంచి రుసుమలు వసూలు చేసినప్పుడు ప్రత్యేక రుసుములో రూ.50 వసూలు చేసేవారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మినహాయింపు ఇవ్వడంతో ప్రత్యేక వసూలు ఆగిపోయింది. దీంతో క్రీడల పేరుతో వసూలు చేసే రుసుము కూడా ఆగిపోయింది. ఓసీల వద్ద వచ్చే అవకాశం ఉన్నా ఈ వర్గం ప్రభుత్వ కళాశాలలను వదిలి ప్రైవేటు కళాశాలలకు తరలిపోతున్నారు. దీంతో వీరినుంచి కనీస మొత్తం కూడా రావడం లేదు. ప్రస్తుతం ఉన్నత పాఠశాలల్లో విద్యార్థికి రూ.15 చొప్పున క్రీడలకు వసూలు చేస్తున్నారు. కాని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఒక్కపైసా కూడా వసూలు చేయడం లేదు.

పోటీలకు ముందుకు రాని వైనం

గతంలో పైకా, అండర్-19 పాఠశాల క్రీడలు, అంతర్ కళాశాలల క్రీడా పోటీలు చురుగ్గా జరిగేవి. పీడీలు లేకపోవడం, నిర్వహణకు ఎటువంటి మొత్తం లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గిపోతుంది. జిల్లా కార్యదర్శిగా వ్యవహరిస్తున్న నెల్లిమర్ల పీడీ రామారావు అండర్-19 క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో క్రీడాకారులుంటున్నా అండర్-19 విభాగంలో పెద్దగా ఉండడం లేదు. అండర్-14, 17 విభాగాల్లో ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నారు. అండర్-19కి వచ్చేసరికి కరవవుతున్నారు.

ఏటా 25 నుంచి 30 మంది

ఇన్ని సమస్యలున్నా ఏటా జిల్లానుంచి 25 నుంచి 30 మంది వరకు రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి వెళ్తున్నారు. పతకాలు సాధిస్తున్నారు. పోటీలకు రైల్వేశాఖ ఇచ్చే 75 శాతం రాయితీతో వెళ్తున్నారు. భోజనాలు, ఇతర ఖర్చులు క్రీడాకారులే భరిస్తున్నారు. ఒకటి అరా సందర్భాల్లో దాతలు ముందుకు వస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు వెళ్లాలంటే చేతి చమురు వదిలించుకోవాల్సిందే.

1996 నుంచి భర్తీలేదు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1996 నుంచి పీడీ పోస్టులు భర్తీ చేయడం లేదు. ఉన్నత పాఠశాలల్లో పనిచేసే వ్యాయామ ఉపాధ్యాయులకు 1996లో ఉద్యోగోన్నతులు ఇచ్చి జూనియర్ కళాశాలలకు వేశారు. తరువాత నుంచి అది ఆగిపోయింది. డిగ్రీ కళాశాలల పీడీ పోస్టులు భర్తీ చేస్తున్నా జూనియర్ కళాశాలల పోస్టులు మాత్రం ఒక్కటి కూడా భర్తీ చేయలేదు.

"ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల నుంచి ఏడాదికి క్రీడల కింద ఎంతోకొంత మొత్తం వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ సంయుక్త కార్యదర్శిని యూనియన్ తరపున విజ్ఞప్తి చేశాం. కామన్ సీనియారిటీ కింద ఉద్యోగోన్నతులు ఇస్తే ఇబ్బందులు తీరుతాయని అనుకుంటున్నాం" **- రామారావు, పీడీ, నెల్లిమర్ల, వ్యాయామ సంచాలకులు రాష్ట్ర నాయకులు**

"జిల్లాలో పీడీ పోస్టులు ఖాళీగా ఉన్నమాట నిజమే. ఉమ్మడి సర్వీసు నిబంధనల కింద 40 శాతం ఉద్యోగోన్నతులు వస్తాయి. దీంతో జూనియర్ కళాశాలల్లో పీడీ పోస్టులు భర్తీ అవుతాయని భావిస్తున్నాం. అలాగైతే సమస్య తీరుతుంది."

- గోవిందరావు, జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి

భూమంతర్!

(మొదటిపేజీ తరువాయి) బ్యాంకు రుణాలను, పంటరాయితీలను కొల్లగొట్టేస్తున్న ఘటనలు జిల్లాలో ఎప్పటికప్పుడు వెలుగు చూస్తూనే ఉన్నాయి. ఇలాంటి మోసాలకు పాల్పడిన వారిపై గతంలో కేసులు నమోదు చేసి అరెస్టులు చేసినా అక్రమార్కులు మాత్రం తమ పంథా వీడడం లేదు. దర్జాగా నకిలీ పుస్తకాలను పుట్టిస్తూనే ఉన్నారు. తాజాగా చీపురుపల్లి మండలంలో బొప్పాయి పంట రాయితీల్లో వెలుగుచూసిన నకిలీ బాగోతం కలకలం రేకెత్తిస్తోంది. గడిచిన రెండేళ్లలో జిల్లాలోని పలు మండలాల్లో నకిలీల మకిలీలు ఎన్నో బయుటపడ్డాయి. నకిలీ పుస్తకాలు పుట్టించి పెద్దఎత్తున బ్యాంకు రుణాలను తీసుకోవడం, అసలు యజమానులకు తెలియకుండా వారి భూముల పేరిట కొత్త పుస్తకాలను సృష్టించడం అప్పట్లో సంచలనమైంది. రెవెన్యూలో ఇంటి దొంగల పాత్ర ఇందులో ఉన్నట్టు ఆరోపణలు వచ్చాయి. నకిలీల బాధ్యులపై కేసులు నమోదయ్యాయి. దీనిపై లోతుగా దర్యాప్తు లేకుంటా పట్టుబడిన పాసుపుస్తకాలను స్వాధీనం చేసుకోవడం, తీసుకున్న రుణాల రికవరీ చేయడం, ఒకరిద్దరిని సస్పెండ్ చేయడం వరకే చర్యలను పరిమితం చేశారు. నకిలీ మకిలీలను పూర్తిగా కడిగేయక పోవడంతో ఇప్పటికీ ఆ లీలలు అక్కడక్కడా బయుటపడుతూనే ఉన్నాయి.

బొప్పాయి రాయితీలకు నకిలీ మకిలీ..

నకిలీ పాసుపుస్తకాలు, తప్పుడు ధ్రువపత్రాలతో చీపురుపల్లి మండలంలో బొప్పాయి పంట రాయితీలను పలువురు కొల్లగొట్టారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో వాణిజ్య పంటలు సాగు చేస్తున్న రైతులకు ఇచ్చే రాయతీలకు చీపురుపల్లి మండలం నుంచి 223 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో 160 మంది రైతులను ఎంపిక చేసి రాయితీలిచ్చారు. వీరిలో 8మంది నకిలీ పాసుపుస్తకాలతో రూ.1.54 లక్షల వరకు అక్రమాలకు పాల్పడినట్టు రూఢీ అయింది. పీకేపాలవలస, బైరెడ్డిపేట, బీవీవరకట్టు పరిధిలో అక్రమాలు జరిగాయి. చింతల నీలకంఠం అనే వ్యక్తి సర్వే నెంబరు 102-1, 91-12, 103-17, 82-5, 115-21లో భూములున్నట్టు పాసుపుస్తకాలు చూపి రాయితీ పొందినా వాస్తవానికి సదరు వ్యక్తికి ఎలాంటి భూమి లేదని రెవెన్యూ అధికారుల పరిశీలనలో తేలింది. కలిశెట్టి పాపారావు, కలిశెట్టి అప్పలనారాయణలు ఇద్దరికీ భూముల్లేక పోయినా వీరు భూములన్నట్టు పాసుపుస్తకాలను సృష్టించి సుమారు రూ.50 వేలు వరకు రాయితీ పొందారు. సర్వే నెంబర్లు 264-5, 269-9, 27, 274-29, 276-3, 232-9, 234-1, 234-1, 4, 6లో భూములున్నట్టు వీరు చూపిన పాసుపుస్తకాలు, ధ్రువపత్రాలు అన్నీ భోగస్‌గా రెవెన్యూ అధికారులు తేల్చారు. తలచుట్ల జ్యోతి పేరున పలు సర్వే నెంబర్లులో 4.93 ఎకరాలున్నట్లు తప్పుడు పాసుపుస్తకాలు చూపించి రాయితీని కొల్లగొట్టారు. తలచుట్ల రమణకు సర్వే నెంబరు 115-15, 103-4, 98-1, 115-24లలో 3.70 ఎకరాల్లో బొప్పాయి వేసినట్టుగా తప్పుడు పత్రాలు సృష్టించారు.

ఉదాసీనతే ఊతమిస్తోంది..


నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలను సృష్టించడం సమాంతర రెవెన్యూ వ్యవస్థను నడపడమే. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన అధికారులు నకిలీలు బయటపడినప్పుడు సంబంధిత పర్యవేక్షణ అధికారులపై చర్యలు తీసుకుని వదిలేస్తున్నారు. అసలు నకిలీ సృష్టికర్తలను గుర్తించి వారి పనిపట్టడంలో దృష్టిసారించలేక పోతున్నారు. చీపురుపల్లి కేంద్రంగా నకిలీ పాసుపుస్తకాల తయారీకి గతంలో పెద్ద ముఠానే పనిచేసింది. రెవెన్యూలో కొందరు ఇంటి దొంగల సహకారంతో ఈ ముఠా రెచ్చిపోయింది. ఈ ముఠా కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఒక జిరాక్స్ దుకాణంపై అధికారులు దాడులు చేసి ఖాళీ పట్టాదారు పాసుపుస్తకాలు, రెవెన్యూ అధికారుల స్టాంపులు పట్టుకుని దుకాణాదారుడిని అరెస్టు చేశారు. దీని వెనక ఎవరున్నారన్నది పూర్తి స్థాయిలో కూపీలాగకుండానే అక్కడితో ఈ కేసును వదిలేశారు. అప్పట్లో రాజకీయ ఒత్తిళ్లు కారణంగా కేసును నీరుకార్చారన్న ఆరోపణలున్నాయి. అవే నకిలీ జాడలు ఇప్పటికీ అక్కడక్కడా బయుటపడుతున్నాయి. చీపురుపల్లి మండలంలో బొప్పాయి రాయితీలను కొల్లగొట్టిన బాగోతంలో ఉద్యాన శాఖ అధికారిని సస్పెండ్ చేసి సరిపెట్టేస్తున్నారు. 8 మంది వద్ద నకిలీ పాసుపుస్తకాలు దొరికినా వీటిపై రెవెన్యూ శాఖ పరంగా ఎలాంటి చర్యలు ఇంత వరకు తీసుకోలేదు. గరివిడి మండలం కోనూరులో వెలుగులోకి వచ్చిన నకిలీ పుస్తకాల వెనక ఒక రాజకీయనేత, ఇద్దరు దళారుల పాత్ర ఉన్నట్టు ఒక తహసీల్దారు గుర్తించి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధపడగా సదరు అధికారిపై రాజకీయ ఒత్తిళ్లు పెరగడంతో వెనక్కితగ్గిపోయారు. ప్రధానంగా అసైన్డ్ భూములకు సంబంధించి ఎక్కువగా నకిలీ పుస్తకాలు సృష్టిస్తున్నారు. గతంలో పనిచేసి బదిలీలపై వెళ్లిపోయిన రెవెన్యూ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి అక్రమాలకు పాల్పడుతున్నారు. అడ్డదారిలో పంట రుణాలు, రాయితీలు పొందాలనుకునే వారు నకిలీ సృష్టికర్తలను ఆశ్రయిస్తున్నారు. అవగాహన లోపంతో కొంత మంది అమాయర రైతులు కూడా నకిలీ పుస్తకతయారు దారులను ఆశ్రయించి మోసపోతున్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, టైటిల్ డీడ్‌ను పొందడానికి ప్రభుత్వం నిబంధనలను సరళతరం చేసింది. ప్రస్తుతం వీటిని మీసేవ కేంద్రాల ద్వారా పొందే అవకాశం కల్పించింది. అయినా కొందరు రైతులు పాసుపుస్తకం పొందాలంటే వ్యయ ప్రయాసలతో కూడుకున్న పనిగా భావించి మధ్య దళారీలను ఆశ్రయిస్తున్నారు. వారు నకిలీ పుస్తకాలను అండగడుతున్నా అవే అసలు పుస్తకాలని భావిస్తూ రైతులు మోసపోతున్నారు.


● గరివిడి మండలం కోనూరు గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు గతేడాది చీపురుపల్లి ఎస్‌బీఐలో పంట రుణాలను పొందడానికి తమ పేరిట ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలను ఇచ్చారు. పుస్తకాల్లో అధికారుల సంతకాలపై బ్యాంకు అధికారులకు అనుమానం వచ్చి వాటిని గరివిడి రెవెన్యూ అధికారుల పరిశీలనకు పంపగా ఆ నాలుగు నకిలీవేనని నిర్ధారించి స్వాధీనం చేసుకున్నారు. ఇదే గ్రామంలో ప్రభుత్వ భూమిపై డి.పట్టాను చేసుకునే విషయంలో ఇద్దరి మధ్య గొడవ తలెత్తింది. వీరిద్దరూ కొందరు మధ్యవర్తులను ఆశ్రయించగా అదే భూమిపై వారివురికి నకిలీ పాసుపుస్తకాలను అంటగట్టారు. వీటిని కూడా రెవెన్యూ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

నకి'లీల'లెన్నో..

● కొమరాడ మండలంలోని పూడేసు, తాళ్లబద్ర గ్రామాల పరిధిలో కొందరు అక్రమార్కులు నకిలీ పాసుపుస్తకాలతో కూనేరు ఎస్‌బీఐలో రుణాలు పొందిన ఘటనపై విచారణ జరిపిన అధికారులు అవి నకిలీవని గుర్తించి అందుకు బాధ్యులైన ఒక ఉప తహసీల్దారును సస్పెండ్ చేశారు. పార్వతీపురానికి చెందిన కృష్ణారావు అనే వ్యక్తి గతంలో బంగారంపై రుణం పొందడానికి సెంట్రల్ బ్యాంకును ఆశ్రయించగా కోటిపాం రెవెన్యూ పరిధిలో ఆయన పంట రుణం తీసుకున్నట్టు ఉందని బ్యాంకు అధికారులు చెప్పడంతో అవాక్కయ్యారు. తనకు అసలు భూమే లేదని పంట రుణం ఎలా తీసుకుంటానని పిర్యాదు చేయడంతో విచారణ జరిపిన అధికారులు నకిలీ పాసుపుస్తకాలతో ఆయన పేరిట కొందరు రుణం పొందినట్టు నిర్ధారించారు. ఈ ఘటనలో ఒక తహసీల్దారుతో పాటు మరి కొందరిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు.

సాధారణంగా పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడానికి ఒక రైతుకు ఒక పట్టానెంబరు కేటాయిస్తారు. కాని ఒకే పట్టా నెంబరు మీద ఇద్దరికి పాసుపుస్తకాలు ఎలా పుట్టుకొచ్చాయో ఈ రెండు చిత్రాలను నిశితంగా పరిశీలిస్తే అర్థమవుతుంది. పట్టా నెంబరు 77782 ఒకటే..అదే నెంబరుపై ఎత్తుల చినప్పయ్య, ఎత్తుల రాము పేరిట రెండు పట్టాదారు పాసుపుస్తకాలను సృష్టించారు. గరివిడి మండలం కోనూరు గ్రామానికి చెందిన వీరిద్దరూ గతంలో భూవివాదానికి సంబంధించి గరివిడి మండల రెవెన్యూ అధికారులను ఆశ్రయించగా వారి వద్ద ఉన్న పాసుపుస్తకాలను పరిశీలించి ఆ రెండు నకిలీ పుస్తకాలుగా నిర్ధారించి స్వాధీనం చేసుకున్నారు.





ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటాం

రెవెన్యూ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ పాసుపుస్తకాలు, తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో మోసాలకు పాల్పడిన ఘటనలపై ఫిర్యాదుల వస్తే వాటిని వెంటనే పరిశీలిస్తాం. నకిలీవని తేలితే బాధ్యులపై పోలీసు కేసులు పెడతాం. ఎవరినీ ఉపేక్షించేది లేదు. చీపురుపల్లి మండలంలో ఉద్యాన రాయితీలను పొందడానికి నకిలీ పుస్తకాలను సృష్టించిన వ్యవహారంపై సంబంధిత శాఖ అధికారుల నుంచి ఫిర్యాదు వస్తే తప్పకుండా చర్యలుంటాయి. నకిలీ పుస్తకాలతో ఎలాంటి అక్రమాలు జరిగినా తమ దృష్టికి రాగానే చర్యలు తీసుకొంటాం.

- ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్డీవో విజయనగరం

ఆనందమానందమాయె.. ఆదివారం



చిన్నారుల సందడి



కుర్చీలాట ఆడుతున్న పుర అధ్యక్షురాలు విజయకుమారి, కౌన్సిలర్ శోభారాణి



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

చిన్నారుల నృత్యాలు.. యోగా సాధన.. ఆటపాటలు.. చిన్నాపెద్దా తేడా లేదు.. అధికారులు, ప్రజాప్రతినిధులు పనులన్నీ దూరం పెట్టి రోడ్డుపైకి చేరి సందడి చేశారు. సాలూరు పురపాలక సంఘంలో ఆనంద ఆదివారం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. కమిషనర్ ఎం.ఎం. నాయుడు కబడ్డీ ఆడి ఉత్సాహపరిచారు. పుర అధ్యక్షురాలు విజయకుమారి కుర్చీలాటతో సందడి చేశారు. రోడ్డుపైనే యోగా సాధన చేశారు. చిన్నారులు నృత్యాలతో హోరెత్తించారు. మొత్తానికి ఆనంద ఆదివారం అందరిలోనూ కొత్త ఉత్తేజం నింపింది.

– న్యూస్‌టుడే, సాలూరు



యోగాసనాలు వేస్తున్న కమిషనర్ నాయుడు తదితరులు

మా నాన్నతో హరికథలు చూసేందుకు వెళ్లేవాడిని

సినీనటుడు, మిమిక్రీ కళాకారుడు శివారెడ్డి



మాట్లాడుతున్న సినీనటుడు శివారెడ్డి పక్కన శిల్పాచక్రవరి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఆదిభట్ల ఆరాధనోత్సవాలకు హాజరు కావడం ఆనందంగా ఉందని సినీనటుడు, మిమిక్రీ కళాకారుడు శివారెడ్డి పేర్కొన్నారు. విజయనగరం లయన్స్ కమ్యూనిటీహాలులో ఆదివారం ప్రారంభమైన ఆదిభట్ల నారాయదాసు 153వ జయంతి మహోత్సవాలకు హాజరైన ఆయన విలేకర్లతో కాసేపు మాట్లాడారు. హరికథలు, భక్తి పాటలు అన్నా తనకు ఇష్టమని, చిన్నపుడు తన తండ్రితో హరికథలకు వెళ్లేవాడినని గుర్తుచేసుకున్నారు. తొమ్మిది రోజులు పాటు జరిగే హరికథా కాలక్షేపాలకు క్రమం తప్పకుండా వెళ్లి హరికథకులను అనుకరించే వాడినన్నారు. అలా నాటకాలన్నా, హరికథలన్నా మక్కువ పెంచుకున్నానన్నారు. నేటి, రాబోయే తరం ఈ కథలను ఆదరించాలన్నారు. ఈ కథల్లో మనిషికి, సమాజానికి కావాల్సిన నీతి ఉంటుందన్నారు. హరికథా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. విజయనగరంలో ఏటా జరుగుతున్న ఆదిభట్ల ఆరాధనోత్సవాలకు హాజరవటం ఇదే మొదటి సారని, అనుకోకుండా హాజరవటం ఇదో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇప్పటి వరకు వంద సినిమాల వరకు నటించినట్లు తెలిపారు. 3800 స్టేజ్ ప్రోగ్రామ్స్ చేశానని, అభిమానుల్లో మంచి మిమిక్రీ, హాస్య నటుడిగా స్థానం సంపాదించుకున్నట్లు వివరించారు. యాంకర్ శిల్పాచక్రవర్తి మాట్లాడుతూ హరికథ కేవలం గ్రామాలకు, చిన్నచిన్న పట్టణాలకే పరిమితం కాకుండా పెద్ద పట్టణాల్లోనూ ప్రదర్శించిన కళ అభివృద్ధి చెందగలదన్నారు. చూస్తే చూడాలనిపించే హరికథలో ఎంతో నీతి, విలువలతో కూడి భావాలు నిగుఢీకృతమై ఉన్నాయన్నారు.

దేవేంద్రా.. కరుణించవా..

వర్షాభావ పరిస్థితులతో ప్రజలు అల్లాడుతున్నారని వర్షం కురిపించాలని కోరుతూ లక్కవరపుకోట ప్రజలు ఆదివారం దేవేంద్రునికి పూజలు నిర్వహించారు. మైచర్లవీధి నుంచి మంగళ వాయిద్యాలతో కలశాలు, పూజాసామగ్రి పట్టుకుని మోటూరువారి కుటుంబీకుల ఆధ్వర్యంలో అంతా బయలుదేరారు. గ్రామం అంతా తిరిగి కిత్తన్నకట్టు వద్ద ఉన్న దేవేంద్రుని ఏకశిలా విగ్రహం వద్దకు చేరుకున్నారు. పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. వర్షాలు కురవాలంటూ దేవేంద్రుని వేడుకుంటూ పూజలు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు.

– లక్కవరపుకోట, న్యూస్‌టుడే





పొలం వైపు ఏర్పడిన రంధ్రం

‘తోటపల్లి’ కాలువ గట్టు కోరివేత..

తోటపల్లి జలాశయం నుంచి ఉన్న కుడి కాలువ గట్టు అక్కడక్కడ కోతకు గురవుతోంది. సీతానగరం మండలం జోగింపేట రెవెన్యూలో కాలువ ఎడమ వైపు గట్టుపై ఏర్పాటు చేసిన రహదారిపై కంకర కనిపిస్తున్నప్పటికీ బాగా బలహీనపడింది. ఒకే ప్రాంతంలో మూడు చోట్ల రంధ్రాలు ఏర్పడి లోపల కోతకు గురైంది. మూడు రంధ్రాలు కలిసి లోపల సోరంగం మాదిరిగా ఏర్పడింది. ఈ గట్టుపై రహదారి బాగా కనిపిస్తున్నప్పటికీ ఏమాత్రం బరువుతో వాహనం వెళ్లినా ఒక్కసారిగా కుప్పకూలిపోయే పరిస్థితి ఉంది. గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో పొలాల్లో ఉభాలు నిమిత్తం దమ్ము చేసేందుకు ట్రాక్టర్లు, పశువులను ఈ మార్గంలో తీసుకెళుతున్నారు. ఇక్కడ గట్టు కోతకు గురై బలహీన పడ్డంతో ఎప్పుడు కూలి ఎక్కడ ప్రమాదం జరుగుతోందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. –న్యూస్‌టుడే, సీతానగరం

ఆకట్టుకున్న ‘గురజాడ మళ్లీ పుట్టాడు’



నాటికలో ఓ సన్నివేశం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: శ్రీనివాస ఆర్ట్స్ అకాడమి తెలుగు భాషా సేవా సంఘం కార్యాలయంలో ఆదివారం గాజులరేగ నారాయణ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ‘గురజాడ మళ్లీ పుట్టాడు’ నాటికను ప్రదర్శించారు. సంపూర్ణ కన్యాశుల్కం నాటకాన్ని పూసపాటి ఆనందగజపతిరాజు అనుమతి కోసం గిడుగు రామ్మూర్తి పంతులుగారితో నాటక పుస్తకాన్ని అందించటం ఒక సన్నివేశం ప్రదర్శించగా రెండువ సీనులు గిరీషం పంతులకు బుచ్చమ్మకి కందుకూరి వీరేశిలింగం రాజమహేంద్రవరంలో వితంతు వివాహం చేయించటం వంటి ప్రదర్శన చిన్నారులు ప్రదర్శించారు.